


www.voodayam.com
Estd.1999

# వుదయం




గుంటూరు | శుక్రవారం, డిసెంబర్ 5, 2025 | VOODAYAM TELUGU DAILY | సంపుటి : 12 | సంచిక : 285 | వెల : రూ. 3.00 | పేజీలు : 12

Simultaneously Published from Guntu, Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Warangal www.voodayam.com Follow us on Social Media : /voodayam

## హిడ్మాది పూర్తిగా బూటకపు ఎన్‌కౌంటర్

- కలప వ్యాపారుల ద్రోహం వల్లే హిడ్మా, శంకర్ దొరికిపోయారు
- మావోయిస్టుల లేఖ



**వుదయం,**

హిడ్మాది బూటకపు ఎన్‌కౌంటర్ అని మావోయిస్టు పార్టీ ఆరోపించింది. ఈ మేరకు దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ ప్రతినిధి వికల్ప్ పేరుతో ఓ లేఖను విడుదల చేసింది. ''హిడ్మాది పూర్తిగా బూటకపు ఎన్‌కౌంటర్. అనారోగ్యంతో ఉన్న హిడ్మా, శంకర్ చికిత్స కోసం విజయవాడకు వెళ్లారు. ఏపీకి చెందిన కలప వ్యాపారులతో కలిసి వెళితే పట్టుకున్నారు. కొందరు కలప వ్యాపారుల ద్రోహం వల్లే వాళ్లు దొరికిపోయారు. వారం రోజులపాటు చిత్రహింసలకు గురిచేసి పోలీసులు చంపేశారు. ఈ ఎన్‌కౌంటర్‌పై సమగ్ర దర్యాప్తు చేపట్టాలి'' అని ఆ లేఖలో మావోయిస్టు పార్టీ పేర్కొంది.

## వైకాపా ప్రభుత్వం గుత్తేదారులకు బిల్లులు చెల్లించకపోవడంతో రాజధాని నిర్మాణం ఆలస్యం

- 2500 ఎకరాల్లో ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ: మంత్రి నారాయణ

**వుదయం, అమరావతి**



పల్నాడు జిల్లా అమరావతి మండలం యండ్రాయిలో రెండో విడత భూ సమీకరణపై రైతులతో మంత్రి నారాయణ సమావేశమయ్యారు. భూ సమీకరణపై రైతుల అభిప్రాయాలను మంత్రితో పాటు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలుసుకున్నారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. 'గతంలో వైకాపా ప్రభుత్వం గుత్తేదారులకు బిల్లులు చెల్లించకపోవడంతో రాజధాని నిర్మాణం ఆలస్యమైంది. ఆ బిల్లులు చెల్లించి మళ్లీ రాజధాని పనులు ప్రారంభించే సమయానికి వర్షాలు ముంచెత్తాయి. రాజధాని నిర్మాణంలో భాగంగా స్మార్ట్ ఇండస్ట్రీలు, అంతర్జాతీయ విమానాశ్రయం, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. రెండో విడత భూ సమీకరణలో రైతులు ఇచ్చే 7000 పైగా ఎకరాల భూముల్లోని 2500 ఎకరాల్లో అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేస్తున్నాం. గతంలో భూ సమీకరణ సమయంలో రాజధాని రైతుల విషయంలో అనుసరించిన విధానాన్నే ఇక్కడ కూడా అమలు చేస్తాం. ట్రంకు రోడ్లు, ప్రధాన రహదారులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. నాలుగు, ఆరు లైన్ల రహదారి నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించాం'' అని నారాయణ తెలిపారు.

## ఈ దేశానికి వారు సంపద

- ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహం రవీంద్ర భారతిలో పెడితే తప్పేంటి?
- టిపిసిసి చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్

**వుదయం, హైదరాబాద్**



తెలంగాణ సెంటిమెంట్‌తో భారత రాష్ట్ర సమితి లబ్ధి పొందే ప్రయత్నం చేస్తోందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. దేవుళ్ల విషయంలో సీఎం రేవంత్ చెప్పిన సామెతను రాజకీయం చేయడం తగదని చెప్పారు. ''కొణిజేటి రోశయ్య, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఒక ప్రాంతానికి చెందిన వారు కాదు. ఈ దేశానికి వారు సంపద. బాలసుబ్రహ్మణ్యం విగ్రహం రవీంద్ర భారతిలో పెడితే తప్పేంటి? భారత రాష్ట్ర సమితి కోసమే కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పనిచేస్తున్నారు. హిల్ట్ పాలసీ ద్వారా హైదరాబాద్‌లో సామాన్యులకు భూముల ధరలు అందుబాటులోకి వస్తాయి. కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్ మారుతుంది. అవినీతికి అలవాటు పడిన కేసీఆర్ కుటుంబానికి.. మా ప్రభుత్వం ఏం చేసినా అవినీతి అంటూ ఆరోపణలు చేయడం అలవాటుగా మారింది'' అని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు.

## సోనియా ఆందోళన



దేశ రాజధాని దిల్లీలో గాలి నాణ్యత రోజు రోజుకి క్షీణిస్తుంది. దీనిపై తాజాగా కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ ఆందోళన వ్యక్తంచేశారు. వాయు కాలుష్యం అరికట్టేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దిల్లీలో వాయు కాలుష్యంపై గురువారం ప్రతిపక్షాలు పార్లమెంటు ఆవరణలో నిరసనలు తెలిపాయి. మాస్కులు ధరించి ప్రధాని ప్రకటనలు చేయ దంం ఆపి.. చర్యలు చేపట్టడంపై దృష్టిపెట్టాలంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సమస్యపై పార్లమెంటులో చర్చ జరగాలని డిమాండ్ చేస్తూ.. నినాదాలు చేశారు.



# పెట్టుబడులకు గమ్యస్థానం అమరావతి

పెట్టుబడులపై పోర్టల్ ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని నిర్ణయం

## పెట్టుబడులకు ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాలు..

- 6 కంపెనీలకు ఎస్ఐపీబీ ఆమోదం
- మీడియాతో వెల్లడించిన మంత్రులు టీజీ భరత్, కందుల దుర్గేశ్
- సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 13వ ఎస్ఐపీబీ సమావేశం

**వుదయం, అమరావతి**

ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాల కింద ఆరు కంపెనీలకు రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) ఆమోదం తెలిపింది. పెట్టుబడులపై పోర్టల్ ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని నిర్ణయించారు. నిర్ణీత కాలపరిమితిలో ఎంవోయూల అమలుకు వీలుగా చర్యలు చేపట్టాలని తీర్మానించారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 13వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. అనంతరం మంత్రులు టీజీ భరత్, కందుల దుర్గేశ్ మీడియాతో మాట్లాడారు. సీఐఐ సదస్సు, అంతకుముందు ఒప్పందాల్లో 50 శాతం మేర ప్రక్రియ మొదలైనట్లు తెలిపారు.

''విశాఖ పరిధిలో రూ.1.69 లక్షల కోట్ల పెట్టుబడుల ప్రక్రియ మొదలైంది. అమరావతి పరిధిలో రూ.87 వేల కోట్లు, తిరుపతి పరిధిలో రూ.73 వేల కోట్ల పెట్టుబడులకు ప్రక్రియ మొదలైంది. తాజా సమావేశాల్లో రూ.8.29 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. 45 రోజుల్లో క్షేత్రస్థాయిలో అమలయ్యేలా కార్యాచరణ రూపొందిస్తాం. రూ.13.25 లక్షల కోట్లకు సంబంధించి ఎంవోయూలు జరిగాయి. పెట్టుబడుల ద్వారా 16.13 లక్షల మందికి ఉపాధి కలగనుంది.

దావోస్ ఫోరమ్‌కు ముందే వీలైనన్ని శంకుస్థాపనలు జరగాలని ఎస్ఐపీబీ నిర్ణయించింది. రూ. వెయ్యి కోట్లకు పైగా పెట్టుబడులకు డెడికేటెడ్ అధికారిని ప్రభుత్వం నియమిస్తుంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. పర్యాటక రంగంలో రూ.21 వేల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు జరిగాయి. విద్యుత్ రంగంలో రూ.4.54 లక్షల కోట్లు, ఇండస్ట్రీస్, కామర్స్‌లో రూ.2.02లక్షల కోట్లు, ఐటీ రంగంలో రూ.1.22 లక్షల కోట్లు, ఫుడ్ ప్రాసెసింగ్‌లో రూ.8,519 కోట్లు, సీఆర్‌డీఏకు సంబంధించి రూ.45 వేల కోట్లు, మారిటైమ్ బోర్డు కింద రూ.1.6 లక్షల కోట్ల మేర ఎంవోయూలు కుదిరాయి'' అని మంత్రి టీజీ భరత్ తెలిపారు.

## మహిళలతో.. ఆత్మాహుతి దాడులు

జైషేలో పురుష ఉగ్రవాదుల తరహాలోనే వీరికి శిక్షణ

**5000 మంది.. 40 నిమిషాల 'ఆత్మాహుతి' శిక్షణ: విస్తరిస్తున్న జైషే మహిళా బ్రిగేడ్**

*ఎర్రకోట పేలుడు ఘటనతో జైషే మహిళా విభాగం కుట్రలు తెర పైకి వచ్చాయి. ఈ పేలుడు కుట్రలో కీలక భాగస్వామి అయిన డా. షాహీన్ షాహిద్ జైషే మహమ్మద్ మహిళా విభాగం 'జమాత్ ఉల్ మొమినాత్' సభ్యురాలని దర్యాప్తు వర్గాలు వెల్లడించిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ బ్రిగేడ్‌కు సంబంధించి మరిన్ని కీలక విషయాలు బయటికొచ్చాయి. ఇప్పటివరకు ఈ విభాగంలో 5000 మందికి పైగా చేరినట్లు తెలిసింది. దీనిపై జైషే చీఫ్ మసూద్ అజార్ సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసినట్లు తెలుస్తోంది.*



అక్టోబరు 8 నుంచి జైషే ప్రధాన కార్యాలయంలో ఈ బ్రిగేడ్ కోసం నియామకాలు ప్రారంభించినట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. ఇందులోభాగంగా పాకిస్థాన్‌లోని బహవల్‌పూర్, ముల్తాన్, సియాల్‌కోట్, కరాచీ, కొట్లీ, ముజఫరాబాద్ ప్రాంతాల నుంచి మహిళలను నియమించుకున్నట్లు తెలిపాయి. వీరికి ప్రతిరోజూ 40 నిమిషాల పాటు ఆన్‌లైన్‌లో శిక్షణ ఇస్తున్నారట. ఐసిస్, హమాస్, ఎల్‌టీటీఈ తరహాలో మహిళలతో ఆత్మాహుతి దాడులకు సిద్ధమయ్యేలా వీరిని ప్రేరేపిస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. ఇందుకోసం ఒక్కో మహిళ నుంచి రూ.500 చొప్పున విరాళాల కింద సేకరిస్తున్నట్లు సమాచారం. జైషేలో పురుష ఉగ్రవాదుల తరహాలోనే వీరికి కూడా కఠిన శిక్షణ ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇక, ఈ బ్రిగేడ్‌లో చేరేవారికి రూల్స్ కూడా కఠినంగా ఉన్నాయట. భర్త లేదా కుటుంబసభ్యుడు మినహా తెలియని ఏ పురుషుడితోనూ మాట్లాడొద్దని వీరికి ఆంక్షలు పెట్టినట్లు సమాచారం. ఈ మహిళా విభాగానికి మసూద్ సోదరి సాదియా అజార్ నాయకురాలు. ఇక, ఆన్‌లైన్ క్లాసులకు అఫీరా బీబీ నేతృత్వం వహిస్తున్నట్లు సమాచారం. ఈమె పుల్వామా ఉగ్రదాడుల సూత్రధారి ఉమర్ ఫరూఖ్ భార్య. జైషేలో టాప్ కమాండర్ అయిన ఉమర్.. 2019 మార్చిలో కశ్మీర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు. ఆపరేషన్ సిందూర్ సమయంలో బహవల్‌పూర్‌లోని జైషే ప్రధాన కేంద్రంపై భారత్ బాంబులు జారవిడిచిన సంగతి తెలిసిందే. ఆ దాడుల్లో మసూద్ అజార్ కుటుంబానికి చెందిన 10 మంది మృతి చెందారు. మృతుల్లో మసూద్ బావ, సాదియా భర్త యూసఫ్ అజార్ కూడా ఉన్నాడు. ఈ ఊహించని దెబ్బ నుంచి కోలుకునేందుకు ప్రయత్నిస్తోన్న అజార్ ముఠా.. కొత్త పన్నాగాలకు తెరతీసింది. ఈ క్రమంలోనే మహిళా బ్రిగేడ్‌ను ఏర్పాటు చేసింది.

## తెలుగు భాషలోనే ప్రభుత్వ ఉత్తర ప్రత్యుత్తరాలు చేయాలి

- తెలుగు చదువుకుంటేనే ఉద్యోగాలు ఇస్తామనాలి
- మాజీ ఉప రాష్ట్రపతివెంకయ్య నాయుడు



**వుదయం, మచిలీపట్నం**

తెలుగు చదువుకుంటేనే ఏపీ, తెలంగాణలో ఉద్యోగం ఇవ్వాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. మచిలీపట్నంలోని కృష్ణా యూనివర్సిటీలో నిర్వహిస్తున్న 'కృష్ణా తరంగ్ 2025' ఉత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు. ''ఇటీవల రామోజీరావు జయంతి సందర్భంగా తెలుగు భాషలోనే ప్రభుత్వ కార్యక్రమాల్లో ఉత్తర ప్రత్యుత్తరాలు చేయాలని ఈ రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కోరాను. దీనికి వారు చేస్తామని హామీ ఇచ్చారు. ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులో ఉంటే.. అదే రామోజీరావుకు ఘన నివాళి. భారతీయ భాషలను కాపాడాలని ప్రధాని మోదీ ఆలోచన చేస్తున్నారు. ఆంగ్లేయులు వారి భాషను అధికార భాషగా చేసుకుని పాలన చేశారు. మనం తెలుగు వాళ్లం కాబట్టి తెలుగును పరిపాలన భాషగా చేయాలి. మెడికల్, ఇంజినీరింగ్ బోధన మాతృభాషలో జరిగేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. మన వాళ్లు ఇంగ్లీష్ మాట్లాడటం రాకపోయినా పేపర్ మీద రాసుకుని మాట్లాడతారు. ఆంగ్లంలో మాట్లాడితేనే గొప్ప అని భావిస్తున్నారు. ముందు మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వాలి.. తర్వాత సోదర భాషలు నేర్చుకోవాలి'' అని వెంకయ్య నాయుడు అన్నారు.

## ప్రజలకు మెరుగైన సౌకర్యాలే లక్ష్యం

- పంచాయతీరాజ్‌లో 10 వేల మందికి పైగా పదోన్నతులు
- పాలనలో పారదర్శకతకు ప్రత్యేకంగా ఐటీ వింగ్ ఏర్పాటు
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- వర్చువల్‌గా 77 డీడీవో కార్యాలయాలు ప్రారంభం

**వుదయం, అమరావతి**



ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే గ్రామీణాభివృద్ధిశాఖ ప్రధాన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. గురువారం చిత్తూరులో డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఒకే రోజు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో ఏర్పాటు చేసిన మొత్తం 77 డీడీవో కార్యాలయాలను పవన్ కళ్యాణ్ ఇదే కార్యక్రమంలో వర్చువల్‌గా ప్రారంభించారు.
ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... ఈ నూతన డీడీవో కార్యాలయాలు ప్రజలకు సేవలను వేగంగా అందించడానికి, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ఉపయోగపడతాయని తెలిపారు. పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్ఠం చేయడంలో భాగంగా, ఇటీవల 10వేల మందికి పైగా ఉద్యోగులకు పదోన్నతులు కల్పించినట్లు తెలిపారు. వ్యవస్థలో పారదర్శకత, సామర్థ్యం కోసం పంచాయతీ రాజ్ విభాగానికి ప్రత్యేకంగా ఐటీ వింగ్‌ను ఏర్పాటు చేశామని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాల వేగాన్ని పెంచేందుకు తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆయన పునరుద్ఘాటించారు.

## దక్షిణాఫ్రికాలో సత్యసాయి జిల్లా వాసి అదృశ్యం

**వుదయం, తలుపుల**

సత్యసాయి జిల్లా తలుపుల మండలం కొవ్వూరు వాండ్లపల్లికి చెందిన రామచంద్ర దక్షిణాఫ్రికాలో అదృశ్యమయ్యాడు. ఏడాది క్రితం బోర్‌వెల్స్‌లో పని చేసేందుకు అక్కడికి వెళ్లిన రామచంద్ర.. చివరిసారిగా నవంబర్ 22న కుటుంబ సభ్యులతో మాట్లాడాడు. ఆ తర్వాత అందుబాటులోకి రాలేదు. కొందరు దుండగులు అతడిని అపహరించినట్లు అక్కడి సంస్థ యాజమాన్యం నవంబర్ 23న కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చింది. ఆ తర్వాత నుంచి ఎలాంటి వివరాలు తెలియకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తన బిడ్డ ఆచూకీ తెలపాలని తల్లి కన్నీరుమున్నీరవుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ స్పందించి.. తమ బిడ్డను క్షేమంగా ఇంటికి చేర్చాలని బాధిత కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

## ఎడతెరిపిలేని వర్షం

**'దిత్వా' తుపాను ప్రభావంతో పొట్టిశ్రీరాములు నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో పలుచోట్ల వర్షాలు**

*'దిత్వా' ప్రభావంతో వెంకటగిరి నియోజకవర్గం బాలాయపల్లి, శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలాల్లో వర్షం కురుస్తోంది. గూడూరు నియోజకవర్గం చిట్టమూరు, కోట, వాకాడు, చిల్లకూరు, గూడూరు మండలాల్లో వర్షం పడుతోంది. తిరుపతి జిల్లాలో వర్షాల కారణంగా రహదారులు దెబ్బతిన్నాయి. గూడూరు నియోజకవర్గం దైవాలదిబ్బ నుంచి స్థానికులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.*

**వుదయం, అమరావతి**



'దిత్వా' తుపాను ప్రభావంతో శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. నెల్లూరు నగరం, గ్రామీణంలో బుధవారం రాత్రి నుంచి ఎడతెరిపిలేని వర్షం పడుతోంది. దీంతో నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. జిల్లాలోని వాగులు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. పలు ప్రాంతాల్లో చెరువులు నిండి జాతీయ రహదారిపైకి వరద ప్రవాహం చేరింది. దీంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. నెల్లూరులోని పేరారెడ్డిపల్లి, బీసీ కాలనీల్లోని ఇళ్లలోకి వరద చేరింది. సైదాపురం మండలంలో పిన్నేరు వాగు కాజ్‌వేపై వరద ప్రవహిస్తోంది. దీంతో బుధవారం రాత్రి నుంచి సైదాపురం–పొదలకూరు మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. తిరుపతి జిల్లాలో బుధవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేని వర్షం కురుస్తోంది. జిల్లాలోని బాలాయపల్లిలో 10.8 సెం.మీ, డక్కిలిలో 11.2 సెం.మీ వర్షపాతం నమోదైంది. బాలాయపల్లిలో నేరేడు వాగు పొంగి రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. నిడిగల్లు వద్ద చప్టాపై వరద ప్రవహిస్తోంది. దీంతో వెంకటగిరి నుంచి ఊట్లపల్లి మీదుగా రాకపోకలను మళ్లిస్తున్నారు. బాలాయపల్లి మండలంలో కైవల్య నది కాజ్‌వేపై వరద ప్రవహిస్తోంది. దీంతో నిండలి–వెంకటరెడ్డిపల్లి మధ్య పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గూడూరు డివిజన్‌లోని 14 మండలాల పరిధిలో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. తిరుపతి జిల్లాలో స్వర్ణముఖి నది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. ఇక్కడ వరద ప్రవాహం 20 వేల క్యూసెక్కులకు చేరింది.



# వుదయం సంపాదకీయం

## యువతలో అంతర్మథనం ఏదీ?


తెలంగాణ రాష్ట్రంలో నేడు గ్రామాల్లో యువత చాలా బిజీ బిజీగా ఉంది. ఒకరు ఎన్నికల్లో పోటీ చేస్తే, మరొకరు పక్కన ఉండి గ్యాంగులు పెట్టి పోటీని కుదుపు చేస్తున్నారు. ఈసారి ఎన్నికల్లో యువకులంతా ఎక్కడో ఒక్కో క్యాంపులో, ఏదో ఒక గ్రూప్‌లో, ఏదో ఒక పార్టీ లో మునిగిపోయారు. రాష్ట్ర పంచాయతీ ఎన్నికల్లో నూతన ఒరవడిని సృష్టించాల్సిన యువతను మాత్రం రాజకీయ పార్టీలు తమ అనుచరుల ద్వారా కొత్త వైన్స్ టెండర్లు వేసి ఇంటి మధ్యలోనే సెటప్ చేస్తున్నాయి. ఇందు గలదు అందు లేదు అన్న సందేహం లేకుండా పాఠశాలలు, ఆలయాల ముందు ఎక్కడచూసినా వైన్‌షాప్‌లు ఏర్పాటు చేస్తున్నాయి. అయినా ఎందుకీ దౌర్భాగ్యం? అని నిలదీయాల్సిన యువత మాత్రం మత్తులో ఊగుతూ స్వార్థపూరిత రాజకీయ నాయకుల కబంధహస్తాల్లో కీలుబొమ్మలుగా మారుతున్నది. ఇది చాలా బాధాకరం. ఇటీవల మేడ్చల్ జిల్లాలోని ఒక కాలనీ మధ్యలో వైన్స్ ఏర్పాటు చేస్తే అక్కడి రిటైర్డ్ ఉద్యోగులు, తల్లిదండ్రులు మాత్రమే వైన్‌షాప్‌కు వ్యతిరేకంగా పోరాటం చేశారే తప్ప ఒక్క యువకుడు కూడా దీనిపై స్పందించలేదు. అంటే మన భవిష్యత్ ఆశాకిరణాల రూపురేఖలు చాలా దయనీయంగా మన కండ్లముందు మెదులాడు తున్నాయి. కాబట్టి మన యువత ఎటు వైపు వెళుతోందనేది ఒక్కసారి ఆలోచించాల్సిన సందర్భమిది. ఒకప్పటి సాయుధ పోరాట గడ్డ మనది. నిజాంను ఎదిరించి, వేలాదిమంది స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న నేల. ఒకప్పుడు ఇంటికొకరు పిడికిలి బిగించి భూమి కోసం, హక్కుల కోసం పోరాడిన ప్రాంతం. ఆ పోరాటం వల్లే నేడు మనకు భూమి వచ్చింది. కానీ, ఇప్పుడు పేదల భూములు కార్పొరేట్ కంపెనీలకు, ఫార్మా కంపెనీలకు, ఓఆర్ఆర్, త్రిబుల్‌ఆర్ పేరుతో లాక్కుంటున్నా ప్రశ్నిస్తున్నామా? లేదా అనేది యువత ఒకసారి ఆలోచించాలి.యువతరం శిరమెత్తితే సాధించలేనిదంటూ ఏదీ లేదు.మలి దశ ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఉస్మానియా యూనివర్సిటీ నుంచే మొదలైంది.ఈ ఉద్యమం యావత్ దేశాన్ని కదిలించింది. పోరాడి సాధించుకున్న రాష్ట్రం ఏదైనా ఉన్నది అంటే అది మన తెలంగాణ మాత్రమే. ఓయు కేంద్రంగా,ఆర్ట్స్ కాలేజీ మెట్లపై విద్యార్థులు దేశంలో, రాష్ట్రంలో జరిగే అన్యాయాల మీద ప్రశ్నించేవారు, అనేక పోరాటాలు చేసేవారు.కానీ ఈ మధ్యకాలంలో ఆర్ట్స్ కాలేజీ వేదికగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించవద్దని వీసీ సర్క్యులర్ కూడా జారీ చేశారు. అంటే ప్రశ్నించే గొంతులను నొక్కాలనే పాలకుల విధానం మనకు తేటతెల్లమవుతుంది.మన యువతలోనూ ప్రశ్నించేతత్వం రోజురోజుకూ తగ్గిపోతోంది.సాయుధ పోరాట గడ్డ అయిన మన ప్రాంతం ఇలాగే ఉంటే రేపటి మన తరం ఏమవుతుందో యువకులంతా అంతర్మథనం చేసుకోవాలి. ఒకప్పుడు గ్రామాల్లో, కాలేజీల్లో యూత్ గ్రూపులు జాతీయ నాయకుల పేర్లతో సేవా కార్యక్రమాలు చేపట్టేవారు. సమస్యలపై ఉద్యమాలు చేసేవారు.కానీ, నేడు యూత్ నాయకుల ఫొటోల కోసం, పోటీ కోసం, బర్త్‌డే బ్యానర్ల కోసం మాత్రమే పరుగులు తీస్తున్నది. నాయకులు, సినిమా హీరోల పుట్టినరోజు కార్యక్రమాలను పండుగలా చేస్తున్నాయి. కానీ నిజంగా చూస్తే నేడు మన ఇంటి సమస్యలు,విద్య, నిరుద్యోగం పండుగలా కనిపిస్తున్నాయా? కాబట్టి ఈ సమయంలోనే యువత ప్రశ్నించాలి.మన విద్య కోసం,మన వైద్యం కోసం,మన ఉపాధి కోసం ఇప్పుడు యువత పోరాడకపోతే రేపు మన పిల్లల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది.కావున రేపటి తరాల కోసం,మన హక్కుల కోసం యువత మళ్లీ ప్రశ్నించాలి.మళ్లీ పోరాడాలి.మళ్లీ సంఘటితం కావాలి.ఇది మనందరి బాధ్యత.మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది.

# సుస్థిరాభివృద్ధి సిద్ధాంతము - ఆచరణ

సుస్థిరాభివృద్ధి అనేది ఆధునిక ప్రపంచంలో అత్యంత చర్చనీయాంశమైన భావన. ఇది కేవలం పర్యావరణ పరిరక్షణకు సంబంధించినది మాత్రమే కాదు. ఆర్థిక, సామాజిక, పర్యావరణ రంగాలను సమతుల్యంగా కలిపి, ప్రస్తుత తరం అవసరాలను తీర్చుతూ భవిష్యత్ తరాలకు అవకాశాలను కాపాడుకోవడం. బ్రండ్‌లాండ్ కమిషన్ నివేదికలో మొదటిసారి స్పష్టంగా నిర్వచించబడిన ఈ భావన, ఇప్పుడు ఐక్యరాష్ట్ర సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల (ఎస్.డీ.జీ.ఎస్.) రూపంలో ప్రపంచవ్యాప్తంగా అమలవుతోంది. అయితే, ఈ భావన యొక్క లక్షణాలు మరియు వ్యూహాలను విశ్లేషించి, విమర్శనాత్మకంగా పరిశీలిస్తే, ఇది ఒక ఆదర్శవాద దృక్పథం మాత్రమే కాకుండా, వాస్తవిక సవాళ్లతో కూడిన సంక్లిష్ట ప్రక్రియగా తెలుస్తుంది. సుస్థిరాభివృద్ధి యొక్క ముఖ్య లక్షణాలు:మూడు ప్రధాన స్తంభాలపై ఆధారపడి ఉంటాయి. అవి ఆర్థిక, సామాజిక అలాగే పర్యావరణ సంబంధిత అంశాలు. ఆర్థిక స్తంభం సమర్థవంతమైన వనరుల వినియోగం, ఆవిష్కరణలు, స్థిరమైన వృద్ధిని నొక్కి చెబుతుంది. ఉదాహరణకు, ఆర్థిక వృద్ధి, పేదరిక నిర్మూలనను సమన్వయం చేయడం ద్వారా, దేశాలు దీర్ఘకాలిక సమృద్ధిని సాధించవచ్చు. సామాజిక స్తంభం సమానత్వం, విద్య, ఆరోగ్యంతోపాటు... మానవ హక్కులను ప్రోత్సహిస్తుంది. ఇది సమాజంలో అసమానతలను తగ్గించడానికి ఉద్దేశించబడింది. పర్యావరణ స్తంభం జీవవైవిధ్యం, వాతావరణ మార్పులు, వనరుల పునరుద్ధరణపై దృష్టిని సారిస్తుంది. ఈ మూడు స్తంభాలు పరస్పరం అనుసంధానితమై ఉండటం ఈ భావన యొక్క ప్రత్యేకత. అయితే, విశ్లేషణాత్మకంగా చూస్తే, ఈ లక్షణాలు ఆచరణలో సంఘర్షణలు సృష్టిస్తాయి. ఉదాహరణకు, ఆర్థిక వృద్ధి కోసం పారిశ్రామికీకరణ అవసరం అవుతుంది. అయితే పారిశ్రామీకరణ పర్యావరణానికి హాని కలిగిస్తుంది. అలాగే, సామాజిక సమానత్వం కోసం ప్రయత్నాలు ఆర్థిక ఖర్చులను పెంచుతాయి. ఇది సుస్థిరత యొక్క ఆదర్శవాద స్వభావాన్ని ప్రశ్నిస్తుంది –ఈ సుస్థిరాభివృ నిజంగా సాధ్యమా, లేదా కేవలం రాజకీయ రెటారిక్ మాత్రమేనా? ఇక వ్యూహాల విషయానికి వస్తే, సుస్థిరాభివృద్ధిని సాధించడానికి ప్రపంచవ్యాప్తంగా అనేక వ్యూహాలు అమలవుతున్నాయి. ముందుగా, పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగం. సౌర, పవన, జలవిద్యుత్ వంటివి,కార్బన్ ఉద్గారాలను తగ్గించడానికి కీలక పాత్ర పోషిస్తుంది.

యూరోపియన్ యూనియన్ యొక్క గ్రీన్ డీల్ వంటి కార్యక్రమాలు ఈ వ్యూహాన్ని ఉదాహరణగా చూపుతాయి. రెండవది, సర్క్యులర్ ఎకానమీ మోడల్, ఇక్కడ వ్యర్థాలను పునర్వినియోగం చేసి, వనరులను ఆదా చేస్తారు. ఇది సాంప్రదాయ లీనియర్ ఎకానమీ (తయారు–వినియోగం–విస్మరణ) నుండి మార్పును సూచిస్తుంది. మూడవది, సుస్థిర వ్యవసాయం. ఆర్గానిక్ ఫార్మింగ్, నీటిని సమర్థ వంతంగా వినియోగం, జీవవైవిధ్య పరిరక్షణ, ఆహార భద్రతను బలోపేతం చేయటం మొదలైన కార్యక్రమాలు ఉంటాయి.అదనంగా, విద్య,వికాస అవగాహన కార్యక్రమాలు, పాలసీ ఫ్రేమ్‌వర్క్‌లు వంటివి సమాజాన్ని సుస్థిరత వైపు నడిపిస్తాయి. ఐక్యరాష్ట్ర సమితి యొక్క 17 (ఎస్.డీ.జీ.ఎస్) పేదరిక నిర్మూలన నుండి వాతావరణ పరిరక్షణ చర్య వరకు... ఈ వ్యూహాలకు మార్గదర్శకాలుగా ఉంటాయి. విశ్లేషణాత్మకంగా, ఈ వ్యూహాలు సమస్యలను పరిష్కరించడంలో సమర్థవంతమైనవి కావచ్చు. కానీ, అవి దేశాల మధ్య అసమానతలను పరిగణనలోకి తీసుకోవు. అభివృద్ధి చెందుతున్న దేశాలు ఆర్థిక వృద్ధి కోసం పర్యావరణాన్ని త్యాగం చేయవలసి వస్తుంది, ఇది సుస్థిరత యొక్క సార్వత్రికతను ప్రశ్నిస్తుంది. విమర్శనాత్మక దృక్పథంతో చూస్తే, సుస్థిరాభివృద్ధి లక్షణాలు,వాటి వ్యూహాలు అనేక లోపాలతో కూడి ఉన్నాయి. ముందుగా, (ఎస్.డీ.జీ.ఎస్.)లో అంతర్గత అసంగతతలు ఆర్థిక వృద్ధి (ఎస్.డీ.జీ.– 8) మరియు పర్యావరణ పరిరక్షణ (ఎస్.డీ.జీ.–13) మధ్య సంఘర్షణ అమలును కష్టతరం చేస్తున్నాయి. ఒక విశ్లేషణ ప్రకారం, ఈ లక్ష్యాలు సామాజిక, ఆర్థిక, పర్యావరణ స్తంభాల మధ్య సమతుల్యతలు లోపిస్తాయి. ఇది ప్రపంచ దేశాలలో అసమాన ప్రగతిని కలిగిస్తుంది. ఉదాహరణకు, చైనా,ఇండియా వంటి దేశాలు బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ ద్వారా సుస్థిరతను ప్రకటిస్తున్నప్పటికీ, వాస్తవంలో పర్యావరణ హాని,అలాగే రుణ ఉచ్చులు పెరుగుతున్నాయి. రెండవది, గ్రీన్‌వాషింగ్, కంపెనీలు తమ ఉత్పత్తులను సుస్థిరంగా చూపించి, వాస్తవంలో పర్యావరణాన్ని దోపిడీ చేయడం మొదలు పెట్టాయి. ఈ భావనను బలహీనపరుస్తుంది. కార్పొరేట్ లాబీయింగ్.. రాజకీయ ఇచ్ఛా శక్తి లోపం కారణంగా, వ్యూహాలు కేవలం కాగితం పైనే మిగిలిపోతాయి. మూడవది, డేటా సవాళ్లు కూడా సుస్థిరత పనితీరును కొలవడంలో ఖచ్చితత్వం లోపించటం జరుగుతుంది. ప్రత్యేకించి వాతావరణ మార్పులు, అలాగే అసమానతల విషయంలో. ఒక అధ్యయనం ప్రకారం, ఈ డేటా లోపాలు నిజమైన ప్రగతిని మూల్యాంకనం చేయటంలో ఇబ్బందులు కలగజేస్తాయి. అంతేకాకుండా, అభివృద్ధి చెందిన దేశాలు తమ బాధ్యతలను అభివృద్ధి చెందుతున్న దేశాలపై నెట్టడం ఒక రివాజుగా మారింది. సుస్థిరత అనేదో ఒక ఉత్తర–దక్షిణ వివాదంగా మారుతుంది. ఉదాహరణకు, పారిస్ ఒప్పందం ఉద్గారాల తగ్గింపు లక్ష్యాలు అభివృద్ధి చెందిన దేశాలకు సులభమైనవి కావచ్చు. కానీ, భారత్ వంటి అభివృద్ధి చెందే దేశాలకు ఆర్థిక భారం అవుతుంది. ఈ విమర్శలు సుస్థిరాభివృద్ధిని ఒక ఆదర్శవాద భ్రమగా, చేరుకోలేని లక్ష్యాలుగా చూపుతాయి. ఇక్కడ వాస్తవిక రాజకీయ, ఆర్థిక శక్తులు ఆధిపత్యం చేస్తాయి. అయినప్పటికీ, సుస్థిరాభివృద్ధి లక్షణాలు, వ్యూహాలు పూర్తిగా విఫలమైనవిగా భావించలేము. విశ్లేషణాత్మకంగా పరిశీలించి చూస్తే, మల్టీ–మెట్రిక్ ఫ్రేమ్‌వర్క్‌లు, సిస్టమ్ డైనమిక్స్ వంటి పద్ధతులు ఈ సవాళ్లను పరిష్కరించడానికి సహాయపడతాయి. ఉదాహరణకు, ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ మోడల్స్ ద్వారా, దేశాలు తమ వ్యూహాలను స్థానిక అవసరాలకు అనుగుణంగా మార్చవచ్చు. కానీ ఇది రాజకీయ ఇచ్ఛా శక్తి అలాగే అంతర్జాతీయ సహకారంపై ఆధారపడి ఉంటుంది. భవిష్యత్‌లో, సుస్థిరతను మరింత సమగ్రంగా చేయడానికి, డేటా ఆధారిత విశ్లేషణలు మరియు మల్టీ–క్రైటీరియా డెసిషన్ మేకింగ్ (ఎం.సీ.డీ.ఎమ్.) వంటి సాధనాలు అవసరం ఉంటుంది.

ఇది సుస్థిరాభివృద్ధిని కేవలం లక్ష్యాల సమూహం నుండి ఒక డైనమిక్ ప్రక్రియగా మారుస్తుంది. అయితే, ఇప్పటికీ, ఈ భావన యొక్క స్వరూపం, స్వభావాలను విమర్శనాత్మకంగా పరిశీలన చేయటం అవసరం. ఇది నిజమైన మార్పును తీసుకురావాలంటే, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో శక్తి అసమానతలను సవాలు చేయాలి. చివరిగా, సుస్థిరాభివృద్ధి ఒక అవసరమైన దృక్పథం, కానీ దాని లక్షణాలు మరియు వ్యూహాలు వాస్తవిక ఆచరణలో విమర్శలతో మెరుగుపరచాలి. లేకుంటే, ఇది కేవలం ఒక భ్రమ మాత్రమే అవుతుంది.



రామ్ కిశోర్గం రామ్ కిశోర్

# నిత్యసాధకుడు చాట్ల శ్రీరాములు

ఆరున్నర దశాబ్దాల పాటు రంగస్థలమే జీవితంగా బతికిన వ్యక్తి. నాటక రంగంలో కొత్త పక్రియలు ప్రవేశపెట్టిన నిత్య సాధకుడు, శోధకుడు, బోధకుడు, దర్శకుడు. థియేటర్ నటుడిగా ప్రాచుర్యం పొందాడు. 150 రేడియో నాటికల లోనూ నటించారు. థియేటర్ ఆర్ట్స్ రంగానికి అంకితమైన ప్రసిద్ధ సాహిత్య మరియు సాంస్కృతిక సంస్థ రసరంజని స్థాపనలో కీలక పాత్ర పోషించారు.దేశ, విదేశాలలో అనేక నాటకాలను ప్రదర్శించాడు. ఆంధ్రప్రదేశ్ నుండి మానవ వనరుల విభాగం నుండి ఎమెరిటస్ ఫెలోషిప్ అందుకున్న మొదటి కళాకారుడు. ఆయనే చాట్ల శ్రీరాములు. ఆంధ్ర విశ్వ విద్యాలయ రంగస్థల కళల శాఖలో దర్శకుడిగా బాధ్యతలు చేపట్టారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలోనూ బోధించారు. హైదరాబాదు విశ్వ విద్యాలయం, తెలుగు విశ్వ విద్యాలయాల్లో గౌరవ అధ్యాపకులుగా పనిచేశారు. మధు ఫిల్మ్ ఇన్స్టిట్యూట్ లో, అక్కినేని నట శిక్షణాలయంలో అతిథి అధ్యాపకులుగా బోధించారు నాగార్జున, వెంకటేశ్ లు ఆయన శిష్య బృందం లోని వారే కావడం విశేషం. చాట్ల శ్రీరాములు (డిసెంబరు 5, 1931 – డిసెంబర్ 18, 2015) తెలుగు నాటక రంగ నిపుణుడు, ప్రయోక్త, సినిమా నటుడు. శ్రీరాములు గద్దె అచ్చయ్య, అచ్చమ్మ దంపతులకు 1931 డిసెంబరు 5 తేదీన బెజవాడలో జన్మించిన చాట్ల 12 సంవత్సరాల వయసులో విజయవాడలో దేశిరాజు రామారావు దర్శకత్వంలో ప్రదర్శించిన 'మేవాడు పతనం' అనే హిందీ నాటకంలో ఓ బాలుని పాత్ర ద్వారా రంగస్థల ప్రవేశం చేశారు. బి.కాం. చదువుతున్న రోజుల్లో నటుడు కావాలన్న కాంక్ష, నాటకం పట్ల ఉత్సాహాన్ని పెంచుకొన్నారు. చివరి సంవత్సరంలో ఉన్నప్పుడు విశాఖపట్నంలో ఆంధ్ర విశ్వ విద్యాలయం వారు నిర్వహించే అభ్యుదయ నాటక ఉత్సవాల్లో ఎస్.ఆర్.ఆర్. కళాశాల పక్షాన 'మాస్టర్జీ' నాటకాన్ని ప్రదర్శించగా, శ్రీరాములు ఉత్తమ నటుడిగా బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. 1956లో భారతీయ రైల్వే శాఖలో టిక్కెట్ కలెక్టర్‌గా ఉద్యోగ ప్రస్థానం మొదలైంది. పబ్లిక్ ఎడ్రసింగ్ సిస్టమ్‌లో బొంబాయి ఆకాశవాణిలో శిక్షణ పొందారు. లండన్ లోని బ్రిటీష్ డ్రామా లీగ్ లో 1970లో నాటక ప్రయోక్తగా, ఆచార్యునిగా శిక్షణ పొందారు.చాట్ల 1976లో ఆంధ్ర విశ్వ విద్యాలయం నుండి వైస్ ఛాన్సలర్ ఎం.ఆర్. అప్పారావు కోరికపై స్టేజీ డైరెక్టర్ ఉద్యోగంలోకి ప్రవేశించారు. నాటక రంగంలో ఎన్నో ప్రయోగాలకు అదే నాంది అయింది. మధు ఫిల్మ్ ఇనిస్టిట్యూట్‌కు ప్రధానాచార్యుడుగా, వివిధ కళాసంస్థల్లో సభ్యుడు గా వ్యవహరించాడు.ఆయన నాటక రంగ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ నాటకం మరో మొహెంజోదారో. తెలుగు రాష్ట్రాలే కాదు దేశమంతటా సంచలనం సృష్టించిన నాటకం ఇది. రచయిత యస్.ఆర్.నంది. దీనికి చాట్ల దర్శకత్వంతో పాటు శాస్త్రవేత్త పాత్ర పోషించారు. ఇది కమలాదేవి ఛటోపాధ్యాయ పురస్కారానికి ఎంపికైంది. గొల్లపూడి మారుతీరావు వ్రాసిన 'లావాలో ఎర్రగులాబీ' నాటకాన్ని చాట్ల దర్శకత్వం బంగారానికి తావి అబ్బడం లాంటిదని ఎందరో విమర్శకులు ప్రశంసించారు. చాట్ల ఆనాటి ప్రముఖ నటుడు కె. వెంకటేశ్వరరావుతో కలిసి 'కాళరాత్రి' అనే నాటకానికి దర్శకత్వం వహించారు. కొర్రపాటి గంగాధరరావు రచించిన 'విష కుంభాలు', 'డిటెక్టివ్', 'భవబంధాలు', 'తెలుగు కోసం' మొదలైన నాటకాల్లో ప్రధాన పాత్రలు పోషించాడు. ఆంధ్ర నాటక కళాపరిషత్తు నుండి రెండు సార్లు ఉత్తమ నటుడి అవార్డు పొందారు.1954 ప్రాంతంలో రస సమాఖ్య ప్రదర్శించిన 'దొంగవీరుడు', 'మాస్టర్జీ' మొదలైన నాటకాలకు పన్నెండు బహుమతులు అందుకున్నారు. గొల్లపూడి 'లావాలో ఎర్రగులాబీ', ఆత్రేయ 'మనసు వయసు', భమిడి పాటి రాధాకృష్ణ 'దైవశాసనం', 'సత్య కామేష్ఠి' నాటకాలు శ్రీరాములుకు బాగా పేరు తెచ్చాయి. న్యాయం కావాలి, స్వప్న, సుడి గుండాలు,సంగీత, విక్రం, అగ్నిపుత్రుడు, శశిర, అగ్నిప్రవేశం తదితర చిత్రాలలో చాట్ల నటించారు. చాట్లలోని దర్శకుడు నిరంతర అన్వేషిగా, ప్రతీ నాటకం నాటికలో వైవిధ్యం ఉండాలని ఆశించారు. ఆయన ప్రతిభ ఇంటనే కాదు రచ్చలోనూ గెలిచింది. ఇంగ్లాండు, అమెరికా, పోలాండ్ తదితర దేశాల్లో పర్యటించి, అక్కడ వాళ్లకు శిక్షణ ఇచ్చారు.అనేక విశ్వ విద్యాలయాలు తమ రంగస్థల శాఖకు అధిపతిగా నియమించాయి. ఉమ్మడి రాష్ట్రంలోని తెలుగు విశ్వ విద్యాలయం, ఆంధ్రా విశ్వ విద్యాలయం, ఉస్మానియా విశ్వవిద్యాలయం వంటి కళాశాలలో సుమారు 26 సంవత్సరాల పాటు నాటకరంగ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహించారు.ఆధునిక తెలుగు నాటకరంగ చరిత్రలో కృత్తివెంటి నాగేశ్వరరావు, ధర్మవరం రామకృష్ణమాచార్యులు, బళ్ళారి రాఘవ, అబ్బూరి రామకృష్ణారావు, డాక్టర్ గరికపాటి రాజారావు, ఎ.ఆర్. కృష్ణ, కె.వెంకటేశ్వరరావు వంటి హేమాహేమీల జాబితాలో చాట్ల శ్రీరాములు పేరు కూడా కలిసిందంటే ఆయన నటనలో, దర్శకత్వంలో చేసిన అజరామరమైన కృషి, మేదస్సు రంగస్థలానికి నిలువెత్తు దర్పణం. దర్శకత్వంలో ఆయన చాలా ప్రయోగాలు చేశారు.1970 లో లండన్లోని బ్రిటిష్ డ్రామా లీగ్ చేత ఆయనకు 'నిర్మాత మరియు ఉపాధ్యాయుడు' సర్టిఫికేట్ లభించింది. శ్రీరాములుకు 1982 లో కేంద్ర ప్రభుత్వ సంగీత నాటక అకాడమీ అవార్డు, రెండుసార్లు ఉత్తమ నటుడిగా ఆంధ్ర నాటక కళా పరిషత్ అవార్డు లభించింది.

2003లో తంగిరాల కృష్ణప్రసాద్ స్మారక అవార్డు ఎన్టీఆర్ పురస్కారం, నార్త్ అమెరికా తెలుగు సొసైటీ సత్కారం, రాష్ట్ర నాటక అకాడమీ నుంచి ఉత్తమ దర్శకుడి పురస్కారాలు ఆయనకు లభించిన గౌరవాల్లో కొన్ని మాత్రమే. 2009లో తెలుగు విశ్వ విద్యాలయం ఆయనకు గౌరవ డాక్టరేట్ ఇచ్చింది.

శ్రీరాములు సికింద్రాబాద్ రైల్వే ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 2015, డిసెంబర్ 18 శుక్రవారం మృతి చెందారు.

## నేలను పరిరక్షించడం సామాజిక బాధ్యత



ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 5న ప్రపంచ నేల దినోత్సవం జరుపుకుంటారు. ఈ రోజు మట్టిని రక్షించడానికి, దాని ప్రాముఖ్యతను గుర్తు చేసుకోవడానికి మనకు గొప్ప అవకాశం. నేల మానవజాతి జీవనాధారంగా ఉంది. తినే ఆహారం, ధరించే దుస్తులు, నివసించే ఇళ్లు అన్నీ ఈ నేలపైనే ఆధారపడి ఉంటాయి. అందుకే, నేల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయడం అత్యవసరం.ప్రపంచ నేల దినోత్సవానికి సంబంధించిన ఆలోచన ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ సాయిల్ సైన్సెస్ ద్వారా 2002లో మొదలైంది. థాయ్‌లాండ్ మహారాజు రామ IX జయంతి సందర్భంగా ఈ దినోత్సవాన్ని ఏర్పాటు చేశారు. 2013లో ఐక్యరాజ్య సమితి దీన్ని అధికారికంగా గుర్తించింది.ప్రతి ఏడాది ప్రత్యేక థీమ్ ప్రకారం ఈ దినోత్సవం జరుపుకుంటారు. 2024 సంవత్సరానికిగాను థీమ్: "Soils where food begins". ఈ థీమ్ మన ఆహార ఉత్పత్తిలో నేల కీలక పాత్రను తెలియజేస్తుంది.పంచంలోని 95% ఆహారం నేల నుంచే ఉత్పత్తి అవుతుంది. పంటల పెరుగుదల, నాణ్యత అన్నీ మట్టిపై ఆధారపడి ఉంటాయి. మట్టి కార్బన్ ను గ్రహించి గ్లోబల్ వార్మింగ్ తగ్గించడంలో సహాయపడుతుంది.పర్యావరణ సమతుల్యతకు నేల కీలకమైన ఆవాసం. నేల ద్వారా వర్షపు నీరు భూగర్భ జలంగా నిల్వ అవుతుంది. నీటిని శుద్ధి చేయడంలో కూడా నేల పాత్ర ఉంటుంది.

లక్షలాది సూక్ష్మజీవులు, ఇతర జీవులు మట్టిలోనే నివసిస్తాయి. జీవాలు మట్టిని సారవంతంగా ఉంచుతాయి.నేల ఎదురు చూస్తున్న ప్రమాదాలలో ప్రధానంగా...పారిశ్రామిక వ్యర్థాలు, రసాయన ఎరువులు, ప్లాస్టిక్ వాడకం వల్ల మట్టిలో కాలుష్యం పెరుగుతోంది.అడవులను నరికి వేయడం వల్ల నేల ఎర్రబడుతోంది, కోతకు గురవుతోంది.నిరంతరం అదే భూమిలో పంటలు పండించడం వలన నేల సారం కోల్పోతోంది.భూమి క్షీణించి పంటలు పండించలేని స్థితికి చేరడం ఎడారీకరణకు దారి తీస్తుంది.నేలను పరిరక్షించే ర్గాలలో ప్రధానంగా...రసాయన ఎరువులకు బదులుగా సేంద్రీయ ఎరువులను ఉపయోగించడం ద్వారా నేల సారాన్ని పెంచడం, పంటల మిగులు భాగాలను మట్టిలో కలపడం. అడవులను పెంపొందించడం, పచ్చదనం ద్వారా నేల ధ్రువ్యతను నియంత్రించడం. నీటిని ఆవసరానికి అనుగుణంగా మాత్రమే ఉపయోగించడం. వర్షపు నీటిని సేకరించి భూగర్భ జలాలను నింపడం.ప్రపంచ వ్యాప్తంగా... వివిధ దేశాల్లో వివిధ కార్యక్షేత్రాలపై అవగాహన కార్యక్రమాలు, రైతులకు నూతన పద్ధతులపై శిక్షణ ఇవ్వడం. విద్యార్థులకు నేల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం జరుగుతాయి.మన భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించాలంటే, మట్టిని రక్షించడం అత్యంత ముఖ్యం. "నేల కాపాడితేనే జీవితం కాపాడినట్లే" అనే నినాదం ప్రతి ఒక్కరూ గుర్తుంచు కోవాలి. అందుకే, మనందరం కలిసి నేలను పరిరక్షించేందుకు ముందడుగు వేయాలి.



రామ కిష్టయ్యసంగన భట్ల
9440595494

## అంతులేని ఆవేదనలకు పరిష్కారం ఎక్కడ?



చాలీచాలని సంపాదనతో, ఆర్థికంగా సతమతమవుతూ, బతుకుదెరువు బహు కష్టంగా మారిన నేపథ్యంలో మధ్య తరగతి జీవితాలు అల్లకల్లోల సాగరాన్ని తలపిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితులనుండి కాపాడి, ఒడ్డుకు చేర్చే శాశ్వత పరిష్కారాలను అన్వేషించడం అత్యవసరం. సమాజంలో పలు వైరుధ్యాలు తాండవిస్తున్నాయి. అహంకారమే తప్ప ఆలోచనా శక్తిలేని నూతన తరం రూపుదిద్దుకుంటున్నది. తరాల మధ్య అంతరం పెరిగింది. అంతరంగ మథనం లోపించింది. 'తాను మునిగిందే గంగ, తాను వలచిందే రంభ..' చందంగా మూర? భావజాలం, ఆధిక్యతా ధోరణి మానవ మస్తిష్కంలో తిష్ఠ వేసింది. స్వార్థం పరాకాష్ఠకు చేరింది. వంచనతో దర్జాగా బతికే వారు కొందరైతే, వ్యక్తిత్వంతో బతికలేక జీవశ్చవాల్లా జీవితాంతం మనోవేదనతో బతుకీడ్చేవారు మరికొందరు నేటి సమాజంలో అడుగడుగునా తారసపడతారు. తినడానికి తిండిలేక కొంతమంది విగతజీవులవుతుంటే, సకల సౌభాగ్యాలతో జీవిస్తూ, విలాసాల్లో తేలియాడుతూ ఏదో అసంతృప్తితో ఆత్మహత్యలకు పాల్పడేవారు మరికొందరు నేటి సమాజంలో మనకు అగుపిస్తున్నారు. యువశక్తి వ్యసనాలతో నిర్వీర్యమవుతున్నది. కలిమి కలత చెందుతున్నది. లేమి దిగులు చెందుతూ జీవనయానం సాగిస్తున్నది. ఒకవైపు మోదం, ఇంకోవైపు ఖేదం.. ఇదే సామాజిక వైపరీత్యం. అంబరాన్ని తాకే సంబరంతో ఆడంబరాలతో దిగంబరంగా మారుతున్న నూతన విన్యాసం ఒక వైపు... జానెడు పొట్ట నింపుకోలేక, కట్టుకోవడానికి సరైన గుడ్డలేక, ఉండడానికి సరైన గూడులేక అలమటించే అభాగ్యుల దీనగాథలు మరో వైపు మానవ జీవితం లోని అంతరాలను వెక్కిరిస్తున్నాయి. విందు వినోదాల ఉల్లాసాలు వికాసానికా? విలువల విధ్వంసానికా? ఇది ప్రగతికి బాటలు వేస్తున్నదా? బీటలు పెడుతున్నదా? ఒకవైపు మధ్య తరగతి జీవుల బతుకుల్లో హాలాహలం... అందరి గమ్యం ఒకటై వెక్కిరిస్తుంటే చోద్యం చూడడం తప్ప ఏమీ చేయలేక నిస్సహాయంగా విలపిస్తున్నాం. ఒకరిది అర్థవంతమైన ఆవేదన, మరొకరిది అర్థంలేని మనోవేదన. ఇరువురూ విషాద గేయానికి పల్లవులే. నిద్దురలేని రాత్రులలో ప్రపంచం వెక్కిరిస్తుంటే పలకలేని గేయానికి చరణాలే. స్వరం తప్పిన గీతికలే. బతుకు వేదంలో శృతిలేని నాదాలే. ఇద్దరిదీ ఒకటే గమ్యం.. అదే మరణం. విలాసాల మోజుకు బానిసలై కడకు 'మనీ' లేక మినీ జీవితం గడపలేమని బలవుతున్న బడాయి జీవుల బతుకు చిత్రం ఒకరిదైతే, అహరహం స్వేదం చిందించి, దక్కని ఫలితంతో తనువు చాలిస్తున్న దైన్య చరిత మరొకరిది. ఇదే ఇరువురి జీవితాలలో కానరాని సారూప్యం.. అడుగడుగునా వైరుధ్యం. ఆశించినది దక్కక ఒకరు. హృదయం బరువెక్కి బతకలేక తనువు చాలిస్తున్నది మరొకరు.అర్థవంతమైన జీవితాలకు ముగింపు మరణమా? అర్థంలేని వ్యర్థవాదుల మనుగడకు మార్గమా ? విలాసాల విహంగంలా తేలియాడుతూ, కోరికల గుర్రాన్నెక్కి ఊహల్లో భ్రమిస్తూ పరిభ్రమిస్తున్న యువత తన లక్ష్యం మరో వైపు బరువెక్కిన కరెన్సీని విలాసాలకు వెచ్చిస్తూ కాలయాపన చేస్తున్న యువతరం కోలాహలం. ఇది కలానికందని కల్లోలం. సగటు జీవుల బతుకుల్లోని వేదనలు కాలగర్భంలో దాగున్న కనబడని సుడిగుండాల వంటివి. కష్టాల సుడిగుండాలు బలపడి మృత్యు విహంగాలై జీవిత నావను తీరం దాటే తరుణంలో ప్రళయ ప్రభంజనమై ముంచేస్తున్నాయి. జీవన యానానికి ముగింపునిస్తున్న సన్నివేశాలు హృద్యం.. మరికొంత మందికి చోద్యం. కొందరి కంట కన్నీరు! కొందరి ఇంట సిరుల పన్నీరు! సేద్యంలో విలాపం.. స్వేదానికి దగ్గని ఫలితం. కొందరి స్వేదం మరికొందరికి కరెన్సీగా మారి, కొంత మంది ధనిక యువత చేతిలో ఖరీదైన మద్యం సీసాలా పరివర్తన చెంది వెక్కిరిస్తే ఇది సమాజ వికాసమా? విలాపమా? ఒక చెంత 'మందు'తో తనువు చాలిస్తున్న కర్షకుడు! మరోచెంత మందుతో గాండ్రిస్తున్న భోగలాలసుడు! విందు విలాసాలే జీవిత పరమార్థంగా కొందరు బతికేస్తున్నారు. ఆర్థికంగా చితికిపోయి అతి దీనంగా మరికొందరు బతుకీడ్చుతున్నారు. విలాసాల వినువీధుల్లో ఊరేగి, ఆశించింది అందక తనువు చాలిస్తున్నారు ఇంకొందరు! బతకాలని ఉన్నా బతకనీయని బడబాగ్ని జ్వాలలు చుట్టుముడుతుంటే, గరళాన్ని మింగుతున్న సగటు జీవుల వెతలు వర్ణనాతీతం. దేశానికి 'ముద్ద' పెడుతూ, ముద్దలేక గతిస్తున్న కర్షకజన చరిత్ర ఆద్యంతం అత్యంత బాధాకరం. విలాసాల్లో మునిగి ప్రేమ అంచుల దాకా పయనించి పతనమవుతున్న యువతరానికి ఉరితాళ్ళే శరణ్య మవుతుంటే, కష్టాలను భరించలేని కర్షకునికి ఆ ఉరితాళ్ళే ఆలంబన అవుతున్నాయి. మధ్య తరగతి జీవుల ఆర్థిక బాధలకు ఆత్మహత్యలే ఆఖరి అవకాశంగా మారుతున్నాయి. అందరి గమ్యం ఒకటై వెక్కిరిస్తుంటే చోద్యం చూడడం తప్ప ఏమీ చేయలేక నిస్సహాయంగా విలపిస్తున్నాం. ఒకరిది అర్థవంతమైన ఆవేదన, మరొకరిది అర్థంలేని మనోవేదన. ఇరువురూ విషాద గేయానికి పల్లవులే. నిద్దురలేని రాత్రులలో ప్రపంచం వెక్కిరిస్తుంటే పలకలేని గేయానికి చరణాలే. స్వరం తప్పిన గీతికలే. బతుకు వేదంలో శృతిలేని నాదాలే. ఇద్దరిదీ ఒకటే గమ్యం.. అదే మరణం. విలాసాల మోజుకు బానిసలై కడకు 'మనీ' లేక మినీ జీవితం గడపలేమని బలవుతున్న బడాయి జీవుల బతుకు చిత్రం ఒకరిదైతే, అహరహం స్వేదం చిందించి, దక్కని ఫలితంతో తనువు చాలిస్తున్న దైన్య చరిత మరొకరిది. ఇదే ఇరువురి జీవితాలలో కానరాని సారూప్యం.. అడుగడుగునా వైరుధ్యం. ఆశించినది దక్కక ఒకరు. హృదయం బరువెక్కి బతకలేక తనువు చాలిస్తున్నది మరొకరు.అర్థవంతమైన జీవితాలకు ముగింపు మరణమా? అర్థంలేని వ్యర్థవాదుల మనుగడకు మార్గమా ? విలాసాల విహంగంలా తేలియాడుతూ, కోరికల గుర్రాన్నెక్కి ఊహల్లో భ్రమిస్తూ పరిభ్రమిస్తున్న యువత తన లక్ష్యం మరచి, మత్తులో చిత్తవడం హాస్యాస్పదం. జల్సాలకు మరిగి, కోరింది దొరకలేదనే ఆవేశంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారు,

ఒక్క క్షణం ఇతరుల జీవితాల్లో ఎదురవుతున్న సమస్యలను తొంగిచూస్తే వారి సమస్యల ముందు తమ సమస్యలు అర్థంలేని చిందరవందర గీతలుగా అగుపించక మానవు. అర్థవంతమైన జీవితాలకు ముగింపు మరణం కారాదు. జీవన తీరానికి దారులు ఆత్మహత్యలు కావనే సందేశం నిజం కావాలంటే ప్రస్తుత పరిస్థితులు మారాలి.

# ప్రజాసేవలో మేటి రారెవరూ ఆయనకు సాటి


రాజకీయాలలో రాణించడం అంత సులువేమీ కాదు. ప్రజలను నిత్యం అంటిపెట్టుకుని, వారి సమస్యలను పరిష్కరిస్తూ, ప్రజా సేవకు అంకితం అయినా, ప్రజాప్రతినిధులపై అసంతృప్తి ఉండడం అత్యంత సహజం. అందునా ఒక ప్రజాప్రతినిధి తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సెగ్మెంట్ ను కాకుండా, ఇతర నియోజక వర్గం నుండి గెలుపొందడం చాలా అరు దైన విషయమే. అలా మూడు నియోజక వర్గాల నుండి విజయం సాధించి రాష్ట్ర శాసనసభకు వెళ్ళిన అరుదైన నేతగా గుర్తింపు పొందారు

వరంగల్ జిల్లాకు చెందిన హయగ్రీవాచారి. అంతే కాదు. నలుగురు ముఖ్యమంత్రుల వద్ద మంత్రిగా పని చేసిన ఘనతను దక్కించుకున్న గొప్ప ప్రజా ప్రతినిధి ఆయన. వాస్తవంగా హయగ్రీవాచారి వరంగల్ జిల్లా ధర్మసాగర్ వాసి. ఆయన స్టేషన్ ఘన్‌పూర్ నియోజక వర్గం జనరల్‌గా ఉన్నప్పుడు అక్కడ ఒకసారి గెలిచారు. అలాగే ధర్మసాగర్ నుండి రెండు సార్లు, హన్మకొండ నుంచి ఒక సారి గెలిచారు. హయగ్రీవాచారి 1916 నవంబర్ 25 న ధర్మసాగర్ గ్రామంలో జన్మించారు. తిరునగరి శ్రీనివాసా చార్యులు అండాళమ్మ ఆయన తల్లిదండ్రులు. మూడవ తరగతి వరకు ధర్మసాగర్ లోని వీధి బడిలో చదివారు. కాంతంరాజు, రావుల నరసింహరెడ్డి వద్ద పెద్దబాలశిక్ష చదివారు. ఆ తరువాత వారి కుటుంబం హన్మకొండ పట్టణంలో స్థిరపడింది. ఆ రోజుల్లో హైదరాబాద్ సంస్థానంలో ప్రతి జిల్లా కేంద్రంలో ఒక ఉన్నత పాఠశాల ఉండేది. ఉన్నత పాఠశాలల్లో చదివే రోజుల్లోనే హయగ్రీవాచారిపై జాతీయోద్యమ ప్రభావం తీవ్రంగా పడింది. 1932లో నిర్వహించిన కాకతీయ ఉత్సవాలు ఆనాటి యువకులను ఉత్సాహ పరిచాయి. ఎంతో మందిలో ఉత్తేజాన్ని నింపాయి. ఆ ఉత్సవాల నిర్వహణలో పర్సా రంగారావు, ఉదయ రాజుశిషగిరి రావు, ఆవంచ వెంకట్రావు, మాదిరాజు రామ కోటేశ్వర రావు, కాళోజీ రామేశ్వర రావులతో పాటు విద్యార్థి సేవాదళ బాధ్యునిగా హయగ్రీవాచారి పని చేశారు. 1935లో హయగ్రీవారి మెట్రిక్ పరీక్షలో ఉత్తీర్ణులై ఇంటర్‌లో ప్రవేశించారు. హైదరాబాద్ చేరి చదువు మధ్యలోనే ఆపేశారు. ఆ తర్వాత ఆయన పూర్తి జీవితాన్ని ప్రజా సేవకే అంకితం చేశారు. వరంగల్లు అయ్యగారుగా ఆయన సుపరిచితులు. నిజాం వ్యతిరేక పోరాటం లో ప్రముఖ పాత్ర ఆయనది. స్వాతంత్రోద్యమంలో వరంగల్ నుంచి ఎదిగిన తొలితరం కాంగ్రెస్ నాయకుల్లో ఆయనొకరు. రాజకీయ సామాజిక రంగాల్లో ప్రత్యేకించి కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల్లో ఆయన తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న నాయకుడిగా గుర్తింపు పొందారు. నిజాం తాన్ని ప్రజా సేవకే అంకితం చేశారు. వరంగల్లు అయ్యగారుగా ఆయన సుపరిచితులు. నిజాం వ్యతిరేక పోరాటం లో ప్రముఖ పాత్ర ఆయనది. స్వాతంత్రోద్యమంలో వరంగల్ నుంచి ఎదిగిన తొలితరం కాంగ్రెస్ నాయకుల్లో ఆయనొకరు. రాజకీయ సామాజిక రంగాల్లో ప్రత్యేకించి కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల్లో ఆయన తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా స్వామి రామానందతీర్థ నాయకత్వంలో పోరాటం సాగించిన కొద్దిమంది నాయకులలో ఆయన ఒకరు. ఆయనే తిరునగరి హయ గ్రీవాచారి. హైదరాబాద్ హిందీ ప్రచార సభ అధ్యక్షుడిగా, హిందీ ప్రతిష్టాన్ వ్యవస్థాపకులుగా హిందీ భాషకు ఆయన చేసిన సేవ ఎంతో గొప్పది. వరంగల్ పట్టణంలో కాంగ్రెస్ అభ్యర్థులను



గెలిపించ డానికి హయగ్రీవాచా రి ఎంతో శ్రమించారు. ఆయన కృషి ఫలితం గానే వరంగల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ వశమైంది. వయోజన ఓటింగ్ పద్ధతపై ఎన్నికైన వరంగల్ పురపాలక సంఘ తొలి అధ్యక్షుడిగా హయగ్రీవాచారి ఎన్నికయ్యారు. స్వాతంత్ర్యానంతరం ఆయన చేపట్టిన తొలిపదవిగా, వరంగల్ పురపాలక సంఘం తొలి అధ్యకుడిగా పని చేశారు. హయగ్రీవాచారి అవిభాజ్య వరంగల్ జిల్లా నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, నలుగురు సీఎంల మంత్రివర్గంలో సభ్యుడిగా పనిచేశారు. 1972 నుంచి ఆయన మంత్రిగా పనిచేశారు. పీవీ నర్సింహారావు, డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, టంగుటూరు అంజయ్య, భవనం వెంకట్రామిరెడ్డి మంత్రి వర్గాలలో ఆయన పనిచేశారు. ఆయన నిర్వహించిన పదవులను సమర్థవంతంగా చేశారనే పేరును సంపాదించు కున్నారు. పంచాయతీరాజ్, సాంకేతిక విద్య మొదలైన శాఖలను ఆయన నిర్వహించిన కాలంలో ఆయా శాఖలను సమర్థ వంతంగా నిర్వహించారని ఆయన పేరు తెచ్చుకున్నారు. 1962 శాసనసభ ఎన్నికలలో ధర్మసాగర్ నియోజకవర్గం నుండి, 1972 శాసనసభ ఎన్నికలలో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం నుండి, 1978 శాసనసభ ఎన్నికలలో హనమకొండ నియోజకవర్గం నుండి శాసనసభ సభ్యుడిగా కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నికయ్యారు. మర్రి చెన్నారెడ్డి మంత్రివర్గంలో రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖా మంత్రిగా పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడిగా వ్యవహరించారు. ఆంధ్ర ప్రదేశ్ స్వాతంత్ర్య సమరయోధుల సంఘానికి అధ్యక్షుడిగా కూడా ఇతడు కొంతకాలం ఉన్నారు.1950–52లో వరంగల్ జిల్లా పారిశ్రామిక సలహా మండలి సభ్యులుగా జిల్లాలో పరిశ్రమల స్థాపనకు కృషి చేశారు. సహకార ఉద్యమ వ్యాప్తి లోనూ, బలహీన వర్గాల పురోగతి లోనూ అయ్యగారి అసాధారణమైందని చెపుతుంటారు. హయగ్రీవా చారిని "అయ్యగారు" అని ముద్దుగా పిలుచుకునేవారు. ఆయన చేపట్టిన అనేక పదవుల ద్వారా అందివచ్చిన అవకాశాన్ని ఆయన సద్వినియోగం చేసుకున్నారు.వరంగల్ పురపాలక సంఘం ప్రథమ చైర్మన్‌గా, మంత్రిగా పని చేస్తూ విభిన్న వర్గాల అభివృద్ధిని ఆకాంక్షిస్తూ పలు నిర్ణయాలు తీసుకోవడంలో ఆయనను ప్రత్యేక పాత్ర పోషించారని ఆయన అభిమాన కాంగ్రెస్ నాయకులు హయగ్రీవాచారి చేసిన సేవల్ని ఎల్లపుడూ గుర్తుచేసుకుంటారు. వరంగల్ జిల్లాలో వివిధ స్థాయిలో వివిధ అంశాలపై మహాసభలు నిర్వహించడంలో ఆయన పాత్ర కృషి చెప్పుకోదగింది.వరంగల్ పట్టణానికి పోచంపాడు నీళ్లు తీసుకువచ్చి వరంగల్, హన్మకొండ, కాజీపేట పట్టణాలలో మంచినీటి కొరత తీర్చటంలో హయగ్రీవాచారి ఎంతో కృషి చేశారని ఆయనకు పేరుంది. వరంగల్ జిల్లా బోర్డు వైస్ చైర్మనగా హయగ్రీవాచారి జిల్లా సర్వతోముఖాభివృద్ధికి ఎంతో కృషి చేశారని గుర్తు చేసుకుంటారు.

# ఐరోపా కోరుకుంటే యుద్ధానికి మేం సిద్ధం



రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఐరోపా దేశాలకు అతి తీవ్రమైన హెచ్చరిక జారీ చేశారు. యూరప్ కనుక యుద్ధాన్ని ప్రారంభించాలని కోరుకుంటే.. మేం దానికి సిద్ధంగా ఉన్నామని చెప్పుకొచ్చారు. ఉక్రెయిన్ –రష్యా యుద్ధాన్ని ముగించడానికి.. అమెరికా రాయబారి స్టీవ్ విట్కాఫ్, ట్రంప్ అల్లుడు జేర్డ్ కుష్నర్ మాస్కోలో పుతిన్‌తో చర్చలు జరిపిన కీలక సమయంలో పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ కామెంట్లు అంతర్జాతీయంగా కలకలం రేపాయి. రష్యాకు యూరప్‌తో యుద్ధం చేసే ఉద్దేశం లేదని పుతిన్ పునరుద్ఘాటించారు. అయితే తన హెచ్చరిక యుద్ధాన్ని నిరోధించడం కోసం మాత్రమే చేసినట్లు వివరించారు. ఉక్రెయిన్‌తో వివాదంపై ఒక అంగీకారం కుదరకుండా యూరోపియన్ నేతలు అడ్డు తగులుతున్నారని పుతిన్ ఆరోపించారు. వారికి శాంతి ఎజెండా లేదని, వారు యుద్ధానికే మద్దతు ఇస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. యూరోపియన్లు చర్చల ముసాయిదాల్లో ''రష్యాకు పూర్తిగా ఆమోదయోగ్యం కాని డిమాండ్లను'' చొప్పించి, పురోగతిని అడ్డుకుంటున్నారని.. అదే సమయంలో నిందను మాస్కోపై మోపాలని చూస్తున్నారని పుతిన్ ఆరోపించారు. రష్యా డ్రోన్ చొరబాట్లు, గగనతల ఉల్లంఘనలు, విధ్వంసక చర్యల నేపథ్యంలో మాస్కో లక్ష్యాలు ఉక్రెయిన్ దాటి ఉన్నాయని యూరోపియన్ ప్రభుత్వాలు చాలా కాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ట్రంప్ పరిపాలన ప్రతిపాదించిన ఉక్రెయిన్ శాంతి ప్రణాళికలో సవరణలకు సంబంధించిన చర్చల కోసం అమెరికా రాయబారి స్టీవ్ విట్కాఫ్, సలహాదారు జేర్డ్ కుష్నర్ క్రెమ్లిన్‌కు వచ్చారు. ట్రంప్ ప్రారంభంలో ప్రతిపాదించిన 28 పాయింట్ల ప్రణాళిక, రష్యా ప్రయోజనాలను ప్రతిబింబిస్తున్నందుకు కైవ్, యూరోపియన్ రాజధానుల నుంచి విమర్శలు ఎదుర్కొంది. అయితే అమెరికా దీన్ని వేగంకా సవరించింది. ముఖ్యంగా అమెరికా, ఉక్రెయిన్ అధ్యక్షులు ఫ్లోరిడాలో జరిపిన చర్చల తర్వాత ఆ 28 పాయింట్ల ప్రణాళికను 20 పాయింట్లకు తగ్గించారు. ఈ సవరించిన ప్రణాళికపై ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్స్కీ సానుకూలంగా స్పందించారు. మార్పుల అనంతరం ప్రణాళిక మెరుగ్గా ఉందని అన్నారు.

## భారత్ ముక్కలైతేనే మా దేశంలో శాంతి.. బంగ్లాదేశ్ మాజీ జనరల్



గతేడాది జూన్, ఆగస్టులో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా బంగ్లాదేశ్ యువత చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారి చివరకు ఆ దేశ ప్రధాన మంత్రి షేక్ హసీనా పదవి నుంచి తప్పుకుని, భారత్‌కు పారిపోయిన వచ్చారు. అప్పటి నుంచి భారత్, బంగ్లాదేశ్‌ల మధ్య సంబంధాలు క్రమేపీ బలహీనపడుతున్నాయి. ఈ క్రమంలో భారత్‌పై ఆ దేశ నేతలు తమ అక్కసు వెళ్లగక్కుతూ రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్నారు. తాజాగా, బంగ్లాదేశ్ మాజీ జనరల్ అబ్దుల్లాహిల్ అమాన్ ఆజ్మీ భారత్‌పై నోరుపారేసుకున్నారు. బంగ్లా శాంతికి భారత్‌తో ముడిపెట్టారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భారత్ ముక్కలు అవ్వనంత వరకు మా దేశంలో పూర్తిస్థాయి శాంతి నెలకోదని కారుకూతలు కూశారు. బంగ్లా ఆర్మీ మాజీ జనరల్ అమాన్ ఆజ్మీ వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవడంతో భారతీయులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బంగ్లాదేశ్ నాయకులు గతాన్ని మరిచిపోయి.. భారత్‌పై అక్కసు వెళ్లగక్కడంపై మండిపడుతున్నారు. బంగ్లా స్వాతంత్ర్యం కోసం చేసిన సహాయాన్ని మరిచి.. భారత్‌పై విషం చిమ్మం సిగ్గుచేటని తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. మొహమ్మద్ యూనస్ నాయకత్వంలోని మధ్యంతర ప్రభుత్వంతో సంబంధాల పునరుద్దరణకు భారత్ ప్రయత్నిస్తున్న వేళ బంగ్లాదేశ్ మాజీ సైన్యాధిపతి ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. కాగా, బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో హిందువులు, పాక్‌ను వ్యతిరేకులపై నరమేధానికి పాల్పడిన యుద్ధ నేరాల్లో దోషిగా నిర్ధారణ అయిన జమాతే ఇస్లామీ మాజీ అధినేత గులామ్ అజామ్ కుమారుడే ఈ అబ్దుల్లాహిల్ అమాన్ అజ్మీ . అతడి కుటుంబ నేపథ్యం, వేర్పాటువాద రాజకీయాలతో దీర్ఘకాల అనుబంధం కారణంగా బంగ్లాదేశ్ ప్రజా వేదికలో ఆయనను వివాదాస్పద వ్యక్తిగా మార్చాయి. ఆన్‌లైన్ వేదికగా భారత్‌ను విమర్శిస్తూ, ద్వైపాక్షిక సంబంధాలను దెబ్బతీసే రీతిలో ప్రాంతీయ పరిణామాలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తుంటారు.

# అమెరికా ఇమ్మిగ్రేషన్ గేట్లు మూసివేసిన ట్రంప్



అమెరికా ప్రభుత్వం తీసుకున్న ఈ తాజా నిర్ణయం ఇమ్మిగ్రేషన్ విధానాల్లో భారీ మలుపు తిప్పింది. సిటిజన్‌షిప్ దరఖాస్తుల నుంచి గ్రీన్ కార్డ్ ప్రాసెసింగ్ వరకు, అన్ని రకాల ఇమ్మిగ్రేషన్ అప్లికేషన్ల స్వీకరణను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ చర్య దేశవ్యాప్తంగా విస్తృచ్చి, లక్షలాది మంది అభ్యర్థుల భవిష్యత్తును అనిశ్చితంగా మార్చింది. ట్రంప్ పరిపాలనలో ఇది మరోసారి దేశ భద్రతను పైచేయి చేసిన దృష్టాంతంగా నిలిచింది. ఈ నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమై, హ్యూమానిటేరియన్ సంస్థల నుంచి విమర్శలు ఎదుర్కొంది. ట్రంప్ ప్రభుత్వం ఈ ఆంక్షలను 19 నాన్–యూరోప ియన దేశాలపై విధించడం ద్వారా గ్లోబల్ ఇమ్మిగ్రేషన్ డైనమిక్స్‌ను మార్చేసింది. అఫ్ఘానిస్థాన్, సోమాలియా వంటి దేశాలు ఈ జాబితాలో ముందుంజలో ఉన్నాయి, ఇవి ఇంతకుముందు కూడా ట్రావెల్ బ్యాన్‌లకు గురైనవి. ఈ దేశాల నుంచి వచ్చే వీసా అప్లికేషన్లు పూర్తిగా ఆపేసి, భవిష్యత్ ప్రవేశాలను కఠినంగా నియంత్రించారు. ఈ చర్యలు ఆర్థిక, సామాజిక రంగాల్లో ప్రభావం చూపుతూ, అమెరికాలో ఉండే డైవర్స్ కమ్యూనిటీలను కలవరపరిచాయి. అధికారులు ఈ ఆంక్షలను 'ప్రతిపక్ష దేశాలతో సంబంధాల ఆధారంగా' అమలు చేస్తామని స్పష్టం చేశారు. నేషనల్ సెక్యూరిటీ మరియు ప్రజల భద్రతను కాపాడటానికి మాత్రమే ఈ నిర్ణయం తీసుకున్నామని అమెరికా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇటీవలి ఘటనలు, ముఖ్యంగా అఫ్ఘానిస్థాన్ నుంచి వచ్చిన పౌరుడు చేసిన %**% నేషనల్ గార్డ్‌పై దాడి, ఈ చర్యకు ప్రధాన కారణంగా చెప్పబడింది. ఈ దాడి దేశ రక్షణ సిస్టమ్‌లో గ్యాప్‌లను బహిర్గతం చేసి, ప్రభుత్వానికి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని తెలియజేసింది. అధికారులు, ''భద్రతా ప్రమాదాలను నివారించడానికి ముందుగానే చర్యలు తీసుకోవడం మన బాధ్యత'' అని పేర్కొన్నారు. ఈ నిర్ణయం ద్వారా అమెరికా తన సరిహద్దులను మరింత గట్టిగా మూసివేసుకున్నట్టుగా కనిపిస్తోంది. ఈ ఇమ్మిగ్రేషన్ ఫ్రీజ్ ప్రపంచవ్యాప్తంగా తీవ్ర చర్చలకు దారితీసింది, ముఖ్యంగా మానవ హక్కుల సంస్థలు దీన్ని విమర్శిస్తున్నాయి. లక్షలాది మంది రెఫ్యూజీలు, విద్యార్థులు, పనివారు తమ కలలు ఆపివేసుకోవలసి వచ్చింది. ట్రంప్ ప్రభుత్వం ఈ చర్యలు తాత్కాలికమేనని చెప్పినప్పటికీ, దీని దీర్ఘకాలిక ప్రభావాలు ఆర్థిక వ్యవస్థపై ఉండవచ్చు. భవిష్యత్తులో ఈ పాలసీలు మరింత కఠినమవుతాయా అనేది ప్రశ్నార్థకమే, కానీ ఒకటి స్పష్టం – అమెరికా భద్రతను పైచేయి చేసుకుంటోంది.

## అధికారిక ఆహ్వానం అందనిదే తాను ఢిల్లీకి వెళ్లనని సిద్ధరామయ్య స్పష్టీకరణ



బెంగళూరు: కర్ణాటక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీ.కే. శివకుమార్ ఢిల్లీ పర్యటనపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డీ.కే. శివకుమార్ ఢిల్లీ వెళితే వెళ్లనివ్వండి. ఎవరైనా అడ్డు చెప్పారా అని ఆయన అన్నారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై గత కొద్దికాలంగా చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఈ చర్చకు ముగింపు పలకాలని భావించినప్పటికీ, చర్చ మాత్రం ఆగడం లేదు.ఈ నేపథ్యంలో డీ.కే. శివకుమార్ మరోసారి ఢిల్లీకి వెళ్లారు. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందించారు. అధికారిక ఆహ్వానం అందిన తర్వాత తాను దేశ రాజధానికి వెళతానని ఆయన స్పష్టం చేశారు.ఢిల్లీ పర్యటనలో భాగంగా డీ.కే. శివకుమార్ ఓ వివాహానికి హాజరు కావడంతో పాటు పార్టీ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉన్నట్లు సమాచారం. డీ.కే. శివకుమార్ ఢిల్లీకి పయనమవ్వగా, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు మంగళూరుకు చేరుకున్నారు. అదే కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత కే.సీ. వేణుగోపాల్ పాల్గొన్నారు. అనంతరం ఆయన ముఖ్యమంత్రితో కలిసి భోజనం చేశారు. అయితే, ఈ సందర్భంగా తాము రాజకీయాలపై చర్చించలేదని సిద్ధరామయ్య మీడియాకు తెలిపారు.డీ.కే. శివకుమార్ ఢిల్లీ పర్యటనపై మీడియా ప్రశ్నించగా, ఆయన వెళితే వెళ్లనీయండని, తనను పిలిచినప్పుడు వెళతానని సిద్ధరామయ్య వ్యాఖ్యానించారు. తనను ఆహ్వానించలేదు కాబట్టి వెళ్లలేదని ఆయన అన్నారు. ఢిల్లీలో జరిగే సమావేశానికి సంబంధించి పార్టీ హైకమాండ్ నుంచి ఏమైనా ఆదేశాలు ఉంటే కే.సీ. వేణుగోపాల్ ద్వారా తెలియజేసేవారని ఆయన పేర్కొన్నారు.

## ఏడాదిలో సరికొత్త టోల్ వ్యవస్థ..కేంద్రమంత్రి గడ్కరీ ప్రకటన

న్యూఢిల్లీ: కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక ప్రకటన చేశారు. ప్రస్తుత టోల్ వసూలు వ్యవస్థ ఏడాదిలోపే కనుమరుగవుతుందని అన్నారు. ఇప్పటికే పది చోట్ల ప్రవేశపెట్టిన కొత్త టోల్ వ్యవస్థను త్వరలో దేశవ్యాప్తంగా విస్తరించనున్నామని లోక్ సభలో ప్రకటించారు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నేషనల్ ఎలక్ట్రానిక్ టోల్ కనెక్షన్ ప్రోగ్రామ్ ను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఇది దేశవ్యాప్తంగా ఎలక్ట్రానిక్ టోల్ చెల్లింపులకు ఒకే వేదికగా పనిచేస్తుందన్నారు. ప్రస్తుతం రూ.10లక్షల కోట్ల రూపాయల విలువైన 4,500 హైవే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నట్టు నితిన్ గడ్కరీ వెల్లడించారు. ఇదిలా ఉంటే కొత్త టోల్ వ్యవస్థ విధానంలో శాటిలైట్స్ సాయంతో టోల్ విధించనున్నారు. దీంతో టోల్ చెల్లించడానికి అసలు టోల్ గేట్ వద్ద ఆగే అవసరం ఉండదు. ఆటో మెటిక్ గా టోల్ రుసుము చెల్లిస్తూ వాహనాలు వెళ్లిపోవచ్చు. ఈ విధానం అమలులోకి వస్తే టోల్ బూత్‌లు కూడా ఎత్తేస్తారు.

## రెండు దేశాల మధ్య గొడవలు సృష్టిస్తున్న బెలూన్లు..

రష్యా మిత్రదేశమైన బెలారస్ నుంచి వస్తున్న వందలాది వాతావరణ బెలూన్ల కారణంగా నాటో సభ్య దేశమైన లిథువేనియా తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఈ బెలూన్లు లిథువేనియా విమానాశ్రయాన్ని లక్ష్యంగా చేసుకుని రన్‌వేల పైకి వచ్చేలా ప్రయోగిస్తున్నారని.. ఇది తమ దేశంపై జరుగుతున్న ''నీచమైన హైబ్రిడ్ దాడి'' అని లిథువేనియా విదేశాంగ శాఖ ఉప మంత్రి తౌరిమస్ వాలీస్ తీవ్రంగా ఖండించారు. అత్యంత తీవ్రమైన సంఘటనగా భావిస్తున్న ఇటీవలి ఘటనలో.. శనివారం రాత్రి విల్నియస్ విమానాశ్రయంలో కార్యకలాపాలు 11 గంటలపాటు నిలిచిపోయాయి. బెలారస్‌లోని అడవుల నుంచి కనీసం 60 బెలూన్లు ప్రయోగించబడ్డాయని.. వాటిలో 40 బెలూన్లు వైమానిక భద్రతకు అత్యంత కీలకమైన ప్రాంతాలకు చేరుకున్నాయని లిథువేనియా అధికారులు తెలిపారు. ఈ బెలూన్లు నిర్దిష్ట సమయ వ్యవధిలో.. రన్‌వేలను లక్ష్యంగా చేసుకుని ప్రయోగించబడుతున్నాయని విమానయాన అధికారులు పేర్కొన్నారు. మరోవైపు బెలారస్ ప్రభుత్వం లిథువేనియాపై ఎదురుదాడికి దిగింది. లిథువేనియా తమ గగనతలంలోకి డ్రోన్‌ను పంపి గూఢచర్యానికి, ఉగ్రవాద సామగ్రిని పంపడానికి ప్రయత్నించిందని ఆరోపించింది. ఈ ఆరోపణలపై బెలారస్ విదేశాంగ మంత్రిత్వ శాఖ లిథువేనియా ఛార్జ్ డి అఫైర్స్ ఎరికస్ విల్కానెకాస్ కు సమన్లు జారీ చేసింది. తమ సార్వభౌమాధికారం, భద్రతను కాపాడుకోవడానికి అన్ని చర్యలు తీసుకునే హక్కు తమకు ఉందని బెలారస్ హెచ్చరించింది. అలాగే ఈ బెలూన్ల వ్యవహారంలో తమ ప్రమేయం నిరూపించబడితే క్షమాపణ చెప్పడానికి సిద్ధమని అధ్యక్షుడు లుకషెంకో గతంలో అన్నారు.

## ప్రతిభలకు అడ్డంకి.. పాశ్చాత్య దేశాలు తమకు తావే!



న్యూఢిల్లీ: భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఇటీవల వలస నిబంధనలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా, యూరప్ వంటి పాశ్చాత్య దేశాలు తమ ఆర్థిక, సాంకేతిక ప్రయోజనాల కోసం ప్రతిభావంతులను ఆకర్షిస్తున్నాయి. కానీ, ఈ నిబంధనలను మరింత కఠినతరం చేస్తే, వాటి సొంత అభివృద్ధికి గణనీయమైన దెబ్బ తగులుతుందని ఆయన హెచ్చరించారు. గ్లోబల్ టాలెంట్ ప్రవాహం ఆగిపోతే, ఆవిష్కరణలు, ఆర్థిక వృద్ధి అంతా ప్రభావితమవుతాయి. జైశంకర్ మాటలు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమై, వలస విధానాల పునర్విచారణకు దారితీస్తున్నాయి. వలస నిబంధనలు కట్టుదిట్టంగా ఉంటే, పాశ్చాత్య దేశాలు తమ సొంత ప్రయోజనాలను దెబ్బ తీసుకునే ప్రమాదంలో పడతాయని జైశంకర్ స్పష్టం చేశారు. ఉదాహరణకు, సిలికాన్ వ్యాలీలో భారతీయ, చైనీయ ఇంజనీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ ప్రతిభలు లేకపోతే, టెక్నాలజీ రంగంలో మందగించి, పోటీశక్తి తగ్గుతుంది. యూరప్ లో కూడా, హెల్త్‌కేర్, రీన్యూవబుల్ ఎనర్జీ వంటి రంగాలు వలసదారులపై ఆధారపడి ఉన్నాయి. ఈ నిబంధనలు మరింత గట్టిగా మారితే, ఆర్థిక నష్టాలు భారీగా పెరిగి, దీర్ఘకాలిక వృద్ధి మార్గాలు మూసిపోతాయి. ప్రతిభను ఉపయోగించుకోవడం పరస్పర ప్రయోజనానికి దోహదపడుతుందని జైశంకర్ ఒక్కసారిగా చెప్పారు. టాలెంట్ కలిగిన వారిని దేశాలు ఆకర్షిస్తే, ఆవిర్భావాలు, ఉద్యోగాలు సృష్టించబడతాయి. కానీ, వారిని రానివ్వకపోతే, నికరంగా నష్టపోయేది ఆ దేశాలే అని ఆయన హెచ్చరించారు. భారత్ వంటి దేశాల నుంచి వచ్చే ప్రొఫెషనల్స్, స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తారు. ఈ పరస్పరత్వాన్ని అర్థం చేసుకోవడమే సవాలు, లేకపోతే గ్లోబల్ అసమతుల్యత పెరుగుతుంది.

### దద్దరిల్లిన ఛత్తీస్‌గఢ్ అడవులు

## 12 మంది మావోయిస్టుల మృతి

ఛత్తీస్‌గఢ్: ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ డివిజన్‌లో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య భీకరమైన ఎదురుకాల్పులు జరిగాయి. బీజాపూర్–దంతేవాడ అంతర్ జిల్లా సరిహద్దుల్లో జరిగిన ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఈ ఆపరేషన్‌లో ముగ్గురు డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ సిబ్బంది కూడా ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు.పశ్చిమ బస్తర్ డివిజన్ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలపై సమాచారం అందడంతో భద్రతా బలగాలు కూంబింగ్ ప్రారంభించాయి. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు హతమయ్యారు. ముగ్గురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. మృతదేహాలను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మరణించిన జవాన్లను హెడ్ కానిస్టేబుల్ మోను వాడారి, కానిస్టేబుల్ దుకారు గొండే, జవాన్ రమేష్ సోడిగా గుర్తించారు. గాయపడిన మరో ఇద్దరు సిబ్బందిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు.ఘటనా స్థలం నుంచి ఎస్ఎల్ఆర్, ఇన్సాస్, 303 రైఫిళ్లు వంటి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

# మునీర్ తీవ్రవాది.. భారత్‌తో యుద్ధాన్ని కోరుకుంటున్నాడు



పాకిస్థాన్ మాజీ ప్రధాన మంత్రి ఇమ్రాన్ ఖాన్ ముగ్గురు సోదరిల్లో ఒకరైన అలీమా ఖాన్.. ఆ దేశ ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్‌తో యుద్ధానికి ఆసీం మునీర్ ఆత్రుతగా ఎదురుచూస్తుంటే. తన సోదరుడు ఇమ్రాన్ మాత్రం పొరుగు దేశంతో స్నేహపూర్వక సంబంధాలు పెంచుకోవాలని ప్రయత్నించాడని అన్నారు. మునీర్ ఓ ఇస్లామిక్ తీవ్రవాది అని, ముస్లిం సంప్రదాయవాది అని అలీమా దుయ్యబట్టారు. స్కై న్యూస్‌లో 'ది వరల్డ్ విత్ యల్దా హకీమ్' కార్యక్రమంలో ఇమ్రాన్ ఖాన్ సోదరి ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది మే నెలలో భారత్– పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలకు కారణం ఏంటి అన్న ప్రశ్నకు.. మునీర్ అని ఆమె సమాధానం ఇచ్చారు. ఉపాక్ ఆర్మీ చీఫ్ జనరల్ అసీమ్ మునీర్ మత తీవ్రవాదానికి ప్రభావితమైన ఓ ఇస్లామిస్ట్.. ఇస్లామిక్ పరంపరవాది. ఇదే కారణం వల్ల పొరుగు దేశంతో యుద్ధం చేయాలన్న ఆత్రుత ఉంటుంది. అతడి ఇస్లామిక్ తీవ్రవాద భావాలు, సంప్రదాయవాదం ఇస్లాంను నమ్మని వారితో పోరాడాలని ప్రేరేపిస్తాయి'' అని అలీమా ఖాన్ ధ్వజమెత్తారు. ఇక తన సోదరుడు ఇమ్రాన్‌ను స్వచ్ఛమైన స్వేచ్ఛావాదిగా ఆమె అభివర్ణించారు. ఉ ఇమ్రాన్ ఖాన్ అధికారంలోకి వచ్చినప్పుడు చూస్తే భారత్, అలాగే బీజేపీతోనూ స్నేహంగా ఉండేందుకు ప్రయత్నించాడు.. కానీ, ఈ ఇస్లామిక్ తీవ్రవాది ఆసీం మునీర్ పదవిలో ఉంటే భారత్‌తో యుద్ధం తప్పదు... భారత్ మాత్రమే కాదు, దాని మిత్రదేశాలు కూడా దాని ప్రభావాలను అనుభవించాల్సి వస్తుంది'' అని ఆమె ఆరోపించారు. తన సోదరుడు ఇమ్రాన్ గొప్ప ఆస్తి అని, అతడ్ని జైలు నుంచి విడిపించడానికి పశ్చిమ దేశాలు మరింత ప్రయత్నించాలని అలీమా విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది ఏప్రిల్ 22న జమ్మూ కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గామ్ వద్ద పర్యాటకులపై పాకిస్థాన్ ఉగ్రవాదులు దాడి తెగబడి 26 మంది అమాయకుల ప్రాణాలను తీశారు. దీనికి ప్రతీకారంగా భారత సైన్యం మే 7న ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోకి చొచ్చుకెళ్లి జైషే మహమ్మద్, లష్కరే తొయిబా, హిజ్బుల్ ముజాయిద్దీన్ ఉగ్రవాద సంస్థలకు చెందిన 9 స్థావరాలపై విరుచుకుపడింది. దీంతో భారత్, పాకిస్థాన్ మధ్య సైనిక ఘర్షణలు చోటుచేసుకున్నాయి. నాలుగు రోజుల పాటు కొనసాగిన ఈ ఉద్రిక్తతలు ఇరు దేశాల మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంతో తగ్గుముఖం పట్టాయి.

## ద్వైపాక్షిక సంబంధాలు ముఖ్యం.. పుతిన్ భారత పర్యటనపై శశి థరూర్ వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: ఈ రోజు సాయంత్రం రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత పర్యటనకు వస్తున్న విషయం తెలిసిందే. ఈ పర్యటన పై కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ స్పందిస్తూ.. ద్వైపాక్షిక సంబంధాలు ముఖ్యమని చెప్పుకొచ్చారు. పార్లమెంట్ ఆవరణలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..''భారతదేశానికి రష్యా, చైనా, అమెరికా వంటి దేశాలతో ముఖ్యమైన ద్వైపాక్షిక సంబంధాలను కొనసాగించాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ నొక్కిచెప్పారు. ఒక సంబంధం యొక్క స్వభావాన్ని మరొక సంబంధం నిర్ణయించాల్సిన అవసరం లేదని చెప్పే ప్రతిపాదనను తాము అంగీకరించబోమని ఆయన స్పష్టం చేశారు. ప్రతి దేశంతో మంచి సంబంధం కలిగి ఉండాలని, నిబంధనలను వాస్తవానికి నిర్ణయించుకోవడానికి మనకు సార్వభౌమ స్వయంప్రతిపత్తి ఉండాలని ఆయన అన్నారు. ఈ స్ఫూర్తితోనే భారత్ రష్యా, అమెరికా, చైనాతో మంచి సంబంధాలను కొనసాగిస్తున్నామని తాను నమ్ముతున్నానని థరూర్ తెలిపారు. వివిధ సమయాల్లో వేర్వేరు ప్రాధాన్యతలు ఉంటాయని, అయితే అధ్యక్షుడు పుతిన్ ఇక్కడ ఉన్నప్పుడు సంతకాలు చేయగల కొన్ని సాధ్యమైన ఒప్పందాలను రూపొందించడానికి నిపుణుల స్థాయిలో ఇప్పటికే చాలా చర్చలు జరిపినట్లు తాను భావిస్తున్నానని చెప్పారు. ఆ ఒప్పందాలు భారతదేశానికి చాలా విలువైనవి గా ఉంటాయని ఈ సందర్భంగా శశి థరూర్ మీడియాతో చెప్పుకొచ్చారు.

## ప్రతిపక్ష నాయకుడితో విదేశీ ప్రముఖుల భేటీని అడ్డుకుంటున్నారు



న్యూఢిల్లీ: ప్రతిపక్ష నాయకుడితో విదేశీ ప్రముఖుల భేటీని అడ్డుకుంటున్నారని రాహుల్ గాంధీ విమర్శించారు. ఈ రోజు ఉదయం పార్లమెంట్ ఆవరణలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. విదేశాల నుండి భారతదేశాన్ని సందర్శించే ప్రముఖులు ప్రతిపక్ష నాయకుడిని కలవడం అనేది ఒక సంప్రదాయంగా ఉండేది. కానీ ప్రస్తుతం ఆ సంప్రదాయాన్ని పాటించడం లేదని లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల హయాంలో ఈ సంప్రదాయం కొనసాగిందని ఆయన పేర్కొన్నారు. ''కానీ ఈ రోజుల్లో, విదేశీ ప్రముఖులు వచ్చినప్పుడు, నేను విదేశాలకు వెళ్లినప్పుడు, ప్రతిపక్ష నాయకుడిని కలవవద్దని ప్రభుత్వం వారికి సూచిస్తోంది. ఇది వారి విధానం, వారు ఎల్లప్పుడూ ఇలానే చేస్తున్నారు'' అని రాహుల్ గాంధీ విమర్శించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పర్యటనపై రాహుల్ గాంధీ స్పందిస్తూ, ''మాకు అందరితోనూ సంబంధాలు ఉన్నాయి. ప్రతిపక్ష నాయకుడు భిన్నమైన దృక్పథాన్ని అందిస్తారు. మేము కూడా భారత దేశానికి ప్రాతినిధ్యం వహిస్తాము. ఇది కేవలం ప్రభుత్వం మాత్రమే చేసే పని కాదు. బయట నుంచి వచ్చే వ్యక్తులను ప్రతిపక్షం కలవడానికి ప్రభుత్వం ఇష్టపడదు.'' అని రాహుల్ గాంధీ అన్నారు. ''మోడీ, విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ నియమాన్ని పాటించడం లేదు. ఇది వారి అభద్రతా భావం'' అని రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు.



# ఊర్కొండపేట సర్పంచ్ బరిలో త్రిముఖ పోరు



**ఊర్కొండ న్యూస్ 4వుదయం ప్రతినిధి**నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఉరుకొండ పేట గ్రామ పంచాయితీలో సర్పంచ్ బరిలో ముగ్గురు అభ్యర్థులు నిలిచారు. స్థానిక ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ముగియడంతో ముగ్గురు సర్పంచ్ అభ్యర్థులు బరిలోముగ్గురు ఉన్నారు ఎండి రషీద్. మట్ట నికిత గౌడ్. ఎండి సాలేహ బేగం.

పలువురు అభ్యర్థులు వార్డ్ స్థానాలలో పోటీపడుతున్నారు. దీంతో సర్పంచ్ బరిలో త్రిముక పోరు జరిగే అవకాశం ఏర్పడింది. కాక ఊర్కొండ పేట పీఠం పై కూర్చునేది ఎవరు 11వ తేదీ వరకు వేచి చూడవలసిందే

## ఏకగ్రీవం గాఎన్నుకున్న బిజ్వారం గ్రామ ప్రజలు వై.శైలజా రెడ్డి

**గద్వాల, డిసెంబర్ 4 (వు దయం ప్రతినిధి):**మల్దకల్ మండలం బిజ్వారం గ్రామంలో స్థానిక సంస్థ ఎన్నికలలో గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా సీనియర్ నాయకులు వై.శ్రీనివాస్ రెడ్డి సతీమణి వై.శైలజారెడ్డి ని సర్పంచ్ గా బిజ్వారం గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకొని రికార్డ్ సృష్టించారు. ఇప్పటి వరకు సర్పంచ్ అభ్యర్థి వై.శైలజా రెడ్డి నుండి ఎలాంటి వేలంపాట లేకుండా, డబ్బుని, మందుని పంచనివ్వకుండా ఐక్యమత్యంతో వై.శైలజా రెడ్డిని సర్పంచ్ గా ఎన్నుకొని ఆదర్శంగా బిజ్వారం గ్రామ ప్రజలు నిలిచారు. గ్రామ ప్రజల ఐకమత్యానికి మరెన్నో గ్రామాలకు ఆదర్శంగా ఉందన్నారు. ప్రజలు ఫిదా అవుతూ శభాష్ అనిపించుకుంటున్నారు. ఇదంతా కూడా సీనియర్ నాయకులు వై.శ్రీనివాస్ రెడ్డి సతీమణి శైలజా రెడ్డి మంచితనానికి మానవత హృదయాన్ని గుర్తించి సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని గ్రామ ప్రజలు తెలుపుతున్నారు. అదేవిధంగా బిజ్వారం



గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడుపుతారనే నమ్మకం ఉన్నదని అన్నారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ వై.శైలజా రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి వేలం పాట లేకుండా సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్న బిజ్వారం గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలిపారు. బిజ్వారం గ్రామ ప్రజలు మాపై పెంచుకున్న నమ్మకానికి వమ్ము చేయకుండా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు అహర్నిశలుగా కృషి చేస్తామని తెలిపారు.

# విద్యతో పాటు క్రీడలు అవసరం



**సంగారెడ్డి జిల్లా, పటాన్చేరు టౌన్ డిసెంబర్ 4 (వు దయం ప్రతినిధి):** ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు ఎంతో అవసరమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో పటాన్చెరు ప్రైవేట్ రికగ్నైజ్డ్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి ప్రైవేట్ పాఠశాలల క్రీడా పోటీలను ఎమ్మెల్యే జీఎంఆర్ లాంచనంగారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందిస్తే మానసిక వికాసం, శారీరక ధారుడ్యం లభిస్తుందని తెలిపారు. ర్యాంకుల మాయలో పడి క్రీడలను నిర్లక్ష్యం చేయవద్దని పాఠశాల యాజమాన్యాలకు, విద్యార్థుల తల్లి దండ్రులకు సూచించారు. పటాన్చెరు నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందించడంతో పాటు.. ఆధునిక వసతులతో స్టేడియాలు అందుబాటులోకి తీసుకొని వస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, TRSMA రాష్ట్ర కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షులు సాయి తేజ, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, ఎస్సై మహేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దత్త జయంతిలో పాల్గొన ఎమ్మెల్యే జిఎంఆర



**సంగారెడ్డి జిల్లా, పటాన్చేరు టౌన్ డిసెంబర్ 4 (వు దయం ప్రతినిధి):**దత్త జయంతిని పురస్కరించుకొని తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి గ్రామంలో గల శ్రీ గురు దత్తాత్రేయ స్వామి దేవాలయం లో నిర్వహించిన జాతర మహోత్సవంలో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉపేందర్, సీనియర్ నాయకులు శ్రీనివాస్, ప్రభాకర్ గుప్తా, శ్రీనివాస్ రెడ్డి, మేరాజ్ ఖాన్, రామకృష్ణ, పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ డిసిపి రాజేష్ కు బిజెపి నేతల వినతి

**ఇబ్రహీంపట్నం,డిసెంబర్ 4 (వు దయం ప్రతినిధి):** గ్రామపంచాయతీ ఎన్నికల్లో నామినేషన్ వేసిన భారతీయ జనతా పార్టీ కార్యకర్తపై జరిగిన దాడి, బెదిరింపుల కారణంగా అతను మరణించిన ఘటనపై ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం షాద్ నగర్ బీజేపీ నాయకులు డీసీపీ రాజేష్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ ఘటనపై వెంటనే స్పందించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# పీఎండిడికేవై అమలుకు కార్యాచరణ రూపొందించాలి

**గద్వాల డిసెంబర్ 4 (వు దయం ప్రతినిధి)** దేశవ్యాప్తంగా పిఎండిడికేవై (ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన)ను ఎంపిక చేసిన 100 జిల్లాల్లో అమలు చేసేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించాలని నీతి అయోగ్ సీఈఓ బివిఆర్ సుబ్రహ్మణ్యం ఆయా రాష్ట్రాల ఉన్నతాధికారులను ఆదేశించారు. కేంద్ర రైతు సంక్షేమ, వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన అమలు చేసేందుకు చేపట్టాల్సిన కార్యాచరణ పై గురువారం ఢిల్లీ నుంచి నీతి అయోగ్ సీఈవో సుబ్రహ్మణ్యం పథకానికి ఎంపికైన ఆయా రాష్ట్రాల ఉన్నతాధికారులు, సంబంధిత జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ పథకం అమలుకు ఆయా జిల్లాల వారీగా సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ అధికారులు తమ శాఖల పూర్తి వివరాలను, యాక్షన్ ప్లాన్ ను పిఎండిడీకేవై వెబ్సైట్లో ఈనెల 6లోగా అప్లోడ్ చేయాలన్నారు. ఇప్పటికే అమలు చేస్తున్న ప్రధానమంత్రి కృషి సమ్మాన్ నిధి, ఫసల్ బీమా యోజన, మత్స్య సంపద యోజన, మత్స్య కిసాన్ సమృద్ధి సహ యోజన పిఎండిడికేవై కు సమన్వయం చేసుకొని రైతులు, వ్యవసాయ సంబంధ శాఖలకు చెందిన ఇతర లబ్ధిదారులు ప్రయోజనం పొందేలా చూడాలన్నారు.జోగులాంబ గద్వాల జిల్లా నోడల్ అధికారి పౌసుమి బసు మాట్లాడుతూ పీఎండిడికేవై అమలుకు ఇప్పటికే గద్వాలలో పర్యటించి





సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. ఆయా శాఖల పూర్తి సమాచారంతోపాటు యాక్షన్ ప్లాన్ ప్రకారం పథకాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు. గద్వాల ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత శాఖల అధికారులతో వీసీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ మాట్లాడుతూ పీఎండిడికేవై ద్వారా ఈ జిల్లాలోని రైతులు ప్రయోజనం పొందేలా అవసరమైన కార్యాచరణ రూపొందిస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయ శాఖతోపాటు అనుబంధ రంగాల లబ్ధిదారులందరూ పథకాన్ని సద్వినియోగం చేసుకునేందుకు సంబంధిత అధికారులు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే పలుమార్లు అన్ని లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సమావేశం నిర్వహించి కార్యాచరణ ప్రణాళిక గురించి తగు సూచనలు చేశామన్నారు. ఆయా శాఖల సమగ్ర వివరాలను సంబంధిత వెబ్సైట్లో లాగిన్ తీసుకొని డిసెంబర్ ఆరవ తేదీలోగా అప్లోడ్ చేయాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, ఉద్యానవన శాఖ అధికారి అక్బర్, పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు, పశుసంవర్ధక శాఖ అధికారి శివానంద స్వామి, కోపరేటివ్ అధికారి శ్రీనివాసులు, డిఆర్డిఏ ఏపీడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రూపకల్పన, పరంజాలపై అవగాహన





**సంగారెడ్డి జిల్లా, పటాన్చేరు టౌన్ డిసెంబర్ 4 (వు దయం ప్రతినిధి):** నిర్మాణంలో కాంక్రీటుకు కావలసిన ఆకారాన్ని ఇవ్వడానికి ఉపయోగించే ఫార్మ్ వర్క్ (రూపకల్పన), నిర్మాణ పనులలో ఎత్తులో ఉన్న ప్రదేశాలకు చేరడానికి, పనిముట్లు కార్మికులకు ఇవ్వడానికి ఉపయోగించే పరంజా (Scaffolding)ల గురించి గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులు క్షేత్ర సందర్శనలో స్వీయ అనుభవాన్ని గడించారు. వాస్తవ సమయంలో ఫార్మ్ వర్క్, స్కాఫోల్డింగ్ లపై లోతైన అవగాహనను పొందారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు అమిత్ భట్టాచార్య, తపతి తపస్విత భంజా మార్గదర్శనంలో గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఐదో సెమిస్టర్ విద్యార్థులకు ఈ క్షేత్ర స్థాయి సందర్శనను ఇటీవల నిర్వహించారఫార్మ్ వర్క్ పద్ధతులను స్వయంగా చూడటానికి, ఇందులో ఉన్న భాగాలను అధ్యయనం చేయడంతో పాటు వాస్తవ నిర్మాణ ప్రాజెక్టులలో ఉపయోగించే పద్ధతులను అన్వేషించడానికి ఈ క్షేత్ర సందర్శన విద్యార్థులకు ఒక ప్రత్యేక అవకాశాన్ని కల్పించింది. కలప, ప్లైవుడ్, లోహంతో సహా వివిధ రకాల ఫార్మ్ వర్కులను విద్యార్థులు పరిశీలించి, నిర్దిష్ట నిర్మాణ అవసరాల ఆధారంగా వాటిని ఎలా ఎంచుకుంటారో తెలుసుకున్నారు.నిర్మాణంలో ఉన్న భవనాన్ని సందర్శించడం ద్వారా విద్యార్థులు సిద్ధాంతం, అభ్యాసం మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించగలిగారు. లోడ్ బదిలీ విధానాలు, మద్దతు వ్యవస్థలు, నిర్మాణ క్రమం వంటి కీలకమైన అంశాలపై వారి అవగాహనను మెరుగుపరచుకున్నారు.ఈ ఆచరణాత్మక అనుభవం తరగతి గది అభ్యాసాన్ని బలోపేతం చేయడమే కాకుండా, భవన నిర్మాణ పరిశ్రమకు అవసరమైన ఖచ్చితత్వం,

ప్రణాళిక, సాంకేతిక నైపుణ్యం పట్ల వారి అవగాహనను మరింత పెంచింది.Photo: గీతం రెసిడెన్షియల్ భవనాలలో గీతం B.Arch ఐదో సెమెస్టర్ విద్యార్థుల సందర్శనం

## 1లక్ష రూ చెక్కు అందజేత

**ప్రజల భద్రతకు ప్రథమ ప్రాధాన్యంకుక్కల దాడిలో గాయపడిన బాలుడికి1లక్ష రూ చెక్కు అందజేత**



**ధర్మపురి డిసెంబర్ 04 (వుదయం విలేకరి)**:హయత్‌నగర్‌లో వీధికుక్కల దాడిలో తీవ్రగాయాలపాలైన బాలుడిని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం ఆసుపత్రిలో ప్రత్యక్షం గా విచారించారు. బాలుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యుల నుంచి అడిగి తెలుసుకున్న మంత్రి, వెంటనే అవసరమైన చికిత్సకు ఎలాంటి ఇబ్బం దులు ఎదురుకాకుండా చర్యలు తీసుకో వాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని, ప్రభుత్వం తరఫున అత్యవసర సహాయంగా రూ.1 లక్షల చెక్కును మంత్రి అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామని చెప్పిన ఆయన, శాశ్వత నివాసంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనున్న ట్లు ప్రకటించారు.బాలుడి పునరావాసం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. గాయాల తీవ్రతను పరిగణలోకి తీసుకొని,బాలుడికి హ్యాండీ క్యాప్ పెన్షన్, అలాగే చదువు కొనసాగిం చేందుకు బధిరుల పాఠశాల లో ప్రవేశం కల్పించనున్నట్లు చెప్పారు. బాలుడు త్వరగా కోలుకోవాలని ఆకాం క్షించిన మంత్రి అడ్లూరి, తల్లిదండ్రులను ధైర్యం చెబుతూ, మీ కుటుంబానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. అవసరమైన అన్ని రకాల సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నాం అని భరోసా ఇచ్చారు.ఇక ఈ ఘటన పునరా వృతం కాకుండా హయత్‌నగర్ పరిసర ప్రాంతాల్లో వీధికుక్కల నియంత్ర ణపై తక్షణ చర్యలు తీసుకోవాలని మున్సి పల్ అధికారులకు మంత్రి ఆదేశించారు.

ప్రజల భద్రత మొదట ప్రాధాన్యత అని మంత్రి స్పష్టంగా పేర్కొన్నారు.

## ప్రజల్లోకి చేరువైన రాజ వంశీయ నేత డాక్టర్ సుహాసిని రెడ్డి



**గద్వాల ,డిసెంబర్ 4 (వు దయంప్రతినిధి)**: డాక్టర్ సుహాసిని రెడ్డి మరణ వార్త అత్యంత విచారకరం. గద్వాల ప్రజల మధ్య తనదైన ప్రస్థానం సాధించిన ఆమె 03 డిసెంబర్ 2025 స్వర్గస్థులయ్యారు. రాజ వంశీయురాలిగా గద్వాల ప్రజల్లో కలసి మెలసి ఉండటానికి సుహాసిని రెడ్డి కృషి చేశారు. ఒక సమయంలో తెలుగు దేశం పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా విశేషమైన గుర్తింపు పొందారు. రెండు సార్లు పార్టీ పరిశీలనలో ముందువరసలో నిలిచినప్పటికీ, అదృష్టం మాత్రమే అనుకూలించలేదు.మృదుభాషి, సౌమ్యురాలిగా పేరుగాంచిన ఆమె సమకాలిక రాజకీయాలలోని జిమ్మిక్కులను, ఎత్తుకు పై ఎత్తులను పసిగట్టడంలో కాస్తా వెనుక బడిపోయారు. ఫలితం తానెంతో ఆశించిన రాజకీయ జీవితాన్ని అందుకోలేక పోయారు.వైద్యురాలిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నత పదవిలో సేవలందించి, పదవీవిరమణ పొందిన అనంతరం, ఆమె తెలుగు దేశం పార్టీలో చేరి ఆ పార్టీ మానవ వనరుల విభాగంలో అత్యంత కీలక బాధ్యతలను నిర్వర్తించారు. స్థానిక ప్రజల మధ్య "కిష్టా రెడ్డి బంగ్లా" అంటేనే తన పేరు గుర్తుకు వచ్చేలా చేసుకున్న సుహాసిని రెడ్డి చివరి క్రియలు రేపు 05 డిసెంబర్ 2025 మధ్యాహ్నం 2 గంటలకు మహాప్రస్థానం, జూబ్లీ హిల్స్‌లో నిర్వహించబడతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఎంసిహెచ్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలి



**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాత శిశు ఆసుపత్రి ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, డిసెంబర్-04(వుదయం ప్రతినిధి):** ఎంసిహెచ్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం పెద్దపల్లి పట్టణంలో ఉన్న మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గైనకాలజిస్ట్ ఔట్ పేషెంట్ వద్ద సీటింగ్ సామర్థ్యం పెంచాలని, గర్భిణీ మహిళలు నిలబడాల్సిన అవసరం రాకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఫార్మసీ స్టోర్ లో అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎం.సి. హెచ్ నందు గర్భిణీ మహిళలకు , పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఏవైనా పరికరాలు అవసరమైతే ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్ఎంఓ డాక్టర్ విజయ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోండి. గవర్నర్ కు డబ్ల్యూజేఐ వినతి

**హైదరాబాద్, డిసెంబర్,04(వుదయం ప్రతినిధి)** రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను బిఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర శాఖ గురువారం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ దృష్టికి దృష్టికి తీసుకెళ్ళింది.యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నందనం కృపాకర్, అధ్యక్షుడు రాణా ప్రతాప్ (రజ్జు భయ్య), ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, కార్యదర్శి శివనాధుని ప్రమోద్ కుమార్, కప్పర ప్రసాద్ తదితరులతో కూడిన ప్రతినిధి బృందం గురువారం లోకభవన్ లోగవర్నర్ ను కలసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించింది. రాష్ట్రంలోని జర్నలిస్టులకు సంబంధించి అక్రిడికేషన్ల జారి ప్రక్రియలో రెండేళ్లుగా జరుగుతున్న జాప్యాన్ని యూనియన్ ప్రతినిధి బృందం గవర్నర్ దృష్టికి తీసుకువచ్చింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం 219 కార్మిక చట్టాల స్థానంలో తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ లలో ఎలక్ట్రానిక్, డిజిటల్, వెబ్ మీడియాకు అవకాశం కల్పించడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపింది. తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ పాలసీలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు డిజిటల్,వెబ్ జర్నలిస్టులకుఅవకాశం కల్పించాలని కోరింది.ఆరోగ్య బీమా అమలులో అంతులేని



నిర్లక్ష్యం గ్రామీణ జర్నలిస్టులకు శాపంగా పరిణమించిందని యూనియన్ నేతలు గవర్నర్ దృష్టికి తెచ్చారు. రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం హెల్త్ కార్డులు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో జర్నలిస్టుల నివేశన స్థలాలసమస్యలు ఏళ్ళ తరబడి కొలిక్కి రాకపోవడం వల్ల జర్నలిస్టుల సొంతింటి కల నెరవేరడం లేదన్నారు. ఈ విషయంలో సత్వర నిర్ణయం తీసుకునే విధంగా ప్రభుత్వానికి సూచన చేయాలని కోరారు.హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు మెట్రోలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు.అదే విధంగా జాతీయ రహదారులపై టోల్ ప్లాజాల వద్ద జర్నలిస్టులకు రాయితీ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వెలువడుతున్న స్థానిక దినపత్రికల మనుగడ కోసం సమాచార శాఖ కార్యాలయంలో ఎన్ ప్యానల్ మెంట్ వేగవంతం చేయాలని, అర్హత గల పత్రికల ఎన్ ప్యానల్ మెంట్ పూర్తి చేస్తూ,పెరిగిన ధరలకు అనుగుణంగా వాటి రేట్ కార్డు పెంచాలని కోరారు.

# కోర్టు స్థల వివాదం చుట్టూ రాజకీయ కుట్ర

**వర్గ పోరుకు కోర్టు స్థల వివాదమే కారణం**
**అధ్యక్షుడి సస్పెన్షన్ చట్ట విరుద్ధం**
**బార్ అసోసియేషన్ కు నేనే అధ్యక్షుడిని లకిడి భాస్కర్**





**పెద్దపల్లి,డిసెంబర్ 04:(వుదయం ప్రతినిధి )** :పెద్దపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లకిడి భాస్కర్‌ను తొలగిస్తూ కొందరు కార్యవర్గ సభ్యులు,ప్రధాన కార్యదర్శి కలిసి చేపట్టిన అవిశ్వాస తీర్మానం మరియు సస్పెన్షన్ ప్రక్రియపై తీవ్ర దుమారం చెలరేగింది.ఇది పూర్తిగా అక్రమం అని,అసోసియేషన్ బైలాకు విరుద్ధమని అధ్యక్షుడు లకిడి భాస్కర్ స్పష్టం చేశారు. జిల్లా కోర్టు స్థల కేటాయింపు వివాదాన్ని అడ్డుపెట్టుకుని కొందరు సీనియర్ సభ్యులు తనపై రాజకీయ కుట్ర పన్నుతున్నారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు.ఈ మేరకు గురువారం జిల్లా కోర్టు వద్ద సీనియర్ సభ్యులు దొంతి కిష్టయ్య,కోశాధికారి గౌరిశెట్టి సత్యనారాయణ,లైబ్రరీ సెక్రెటరీ పుట్ట రవితో కలిసి మీడియాతో మాట్లాడుతూ జిల్లా కోర్టు భవనం కోసం కన్నాల వద్ద స్థలం కేటాయింపును గతంలో వ్యతిరేకించామని, పెద్దపల్లిలో స్థలం దొరకకపోవడంతోనే ప్రభుత్వం రాఘవపూర్ వద్ద 10 ఎకరాలు కేటాయించిందని,ఇది 114 మంది సభ్యుల సంతకాలతో 2023 లోనే ఆమోదించబడిందని వివరించారు.ఈ వివాదం కారణంగా కోర్టు భవనం కోసం మంజూరైన రూ.81 కోట్ల నిధులు వెనక్కిపోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.తన వరుస విజయాలను జీర్ణించుకోలేని కొందరు,తాను బలహీన వర్గాల నుంచి వచ్చాననే ఏకైక కారణంతో అణగదొక్కాలని చూస్తున్నారని, తనపై అవిశ్వాసం బైలాలో లేదని,తాను మార్చి 31 వరకు అధ్యక్షుడినే అని తేల్చిచెప్పారు.ఈ అక్రమ చర్యకు పాల్పడిన వారిపై హైకోర్టులో లీగల్ చర్యలు తీసుకుంటానని,ఇప్పటికే బార్ కౌన్సిల్‌కు,జిల్లా ప్రధాన న్యాయమూర్తికి ఫిర్యాదు చేశానని ప్రకటించారు.అనంతరం సీనియర్ సభ్యులు దొంతి కిష్టయ్య,గౌరిశెట్టి సత్యనారాయణ,పుట్ట రవి మాట్లాడుతూ కార్యవర్గ సభ్యులు తీసుకున్న సస్పెన్షన్ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించారు.ఇది పూర్తిగా చట్ట విరుద్ధమని,అడ్వకేట్ యాక్ట్‌కు వ్యతిరేకమని,అధ్యక్షుడిని సస్పెండ్ చేసే లేదా సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం కార్యవర్గానికి లేదని స్పష్టం చేశారు.కొత్త కోర్టు కాంప్లెక్స్ కోసం రాఘవపూర్‌ను ఎంచుకున్న నిర్ణయం హైకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా తీసుకున్న మంచి నిర్ణయమని,ఈ తీర్మానంపై ప్రస్తుతానికి వ్యతిరేకిస్తున్న సభ్యులు కూడా గతంలో సంతకాలు చేశారని తెలిపారు.ఈ చర్యలన్నీ అధ్యక్షుడిని లక్ష్యంగా చేసుకుని చేస్తున్నారని,పెద్దపల్లి బార్ అసోసియేషన్ చరిత్రలో అధ్యక్షుడిని ఈ విధంగా తొలగించడం ఇదే తొలిసారి అని ఆవేదన వ్యక్తం చేశారు.రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన లకిడి భాస్కర్ అతని కాల పరిమితి వరకు కొనసాగుతారని,అప్పటివరకు తొలగించే హక్కు లేదని తేల్చి చెప్పారు.భవిష్యత్తులో ఇటువంటి చట్ట విరుద్ధ చర్యలు చేపడితే తాము చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో కొండ బత్తుల ఆంజనేయులు, ప్రసాద్ రావు,సొల్లురి మల్లేశం,డి విఎస్ మూర్తి,అమీర్ శెట్టి కృష్ణ,రాజు కార్తీక్,రాజేందర్,బండారి రమేష్,కుంభం సంతోష్, ప్రవీణ్ రావు,రఘువీర్,గడ్డి సదానందం, రాచూరి శ్రీకాంత్,వంశీకృష్ణ తదితరులు పాల్గొని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లకిడి

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పట్ల పోలీస్, రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం


## డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



సిద్దిపేట, డిసెంబర్ 4 (వుదయం ప్రతినిధి) సిద్దిపేట జిల్లాలో జరుగుతున్న ఎస్సీ,ఎస్టీలపై దాడులను అరికట్టడం లో పోలీస్, రెవెన్యూ అధికారులు విఫలం చెందుతున్నారని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ ఆరోపించారు.దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో గురువారం నాడు గజ్వేల్ అంబేద్కర్ భవన్ లోఎస్సీ,ఎస్టీ అత్యాచార బాధితుల ,సాక్షుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ,ఎస్టీలపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయని అన్నారు ముఖ్యంగా మహిళలపై అత్యాచారాలు పెరుగుతున్న పోలీసులు పట్టించుకోవడం లేదన్నారు .అత్యాచారాల కు గురైన బాధితులు పోలీస్ స్టేషన్లను ఆశ్రయిస్తే ఎస్ హెచ్ ఓ లు సరైన కేసులు పెట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. పోలీస్ కమిషనర్ జోక్యం చేసుకుంటే తప్ప నిందితులను అరెస్ట్ చేయడం లేదని అన్నారు. జిల్లాలో ప్రభుత్వ లెక్కల ప్రకారం 81 మంది అత్యాచార బాధితులకు కోటి 50 లక్షల పెండింగ్ నష్ట పరిహారం చెల్లించాల్సి ఉందని వివరించారు బాధితు లకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు .అదేవిధంగా బాధితులకు చట్ట ప్రకారం పున రావసం కింద ఉద్యోగము పెన్షన్ ,పక్కా ఇల్లు ,భూ పంపిణీ చేయాలని కోరారు ఎస్సీ ఎస్టీల హక్కుల ఉల్లంఘన లపై ఎస్సీ ఎస్టీలు ఐక్యంగా ఉద్యమించాలని భారత రాజ్యాంగం ఆకాంక్షించిన స్వేచ్ఛ ,సమాన త్వాన్ని సాధించాలన్నారు ఈ సమావేశంలో భారత రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ముద్దాపూర్ మాదారం వద్దేపల్లి అంబర్పేట పోచంపల్లి సింగాటం తదితర గ్రామాలు చెందిన అత్యాచార బాధితులతో పాటు డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జాతీయ ప్రజా ఉద్యమాల వేదిక రాష్ట్ర నాయకులు జాన్ మైఖేల్, సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు అపర్ణ,హేమలత దళిత ఉద్యోగుల సంఘం నాయకులు ఎల్లయ్యడిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు, ముస్లిం హక్కుల సంఘం నాయకులు కాశీం,న్యాయవాది బత్తుల రాజు తదిరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం పంచాయతీ ఎన్నికల నిర్వహణ...

## రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని



పెద్దపల్లి, డిసెంబర్ 04(వుదయం ప్రతినిధి) జిల్లాలలో పంచాయతీ ఎన్నికలను నిబంధన ప్రకారం నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పాల్గొన్నారు.పం చాయతీ ఎన్నికల ఫలితాల ప్రకటన నియమాలు, ఏకగ్రీవ స్థానాలలో ఉపసర్పంచ్ ఎన్నిక, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు, నామినేషన్ల పై వచ్చే ఫిర్యాదులు, తదితర అంశాల పట్ల ఎన్నికల కమిషనర్ రివ్యూ నిర్వ హించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామాలలో ఉప సర్పంచ్ నియామకం నిబంధనల ప్రకారం జరిగే లో చూడాలని అన్నారు. ఏకగ్రీవంగా ఎంపికైన గ్రామ సర్పంచ్ పోస్టులకు ఫారం 10 ప్రకారం ఫలితాల ప్రకటన చేపట్టాలని అన్నారు. నామినేషన్ల ప్రక్రియ ముగిసిన తర్వాత సంబంధిత గ్రామాలలో స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారుల నియామకం పూర్తి చేయాలని అన్నారు. నామినేషన్ల ప్రక్రియ చివరి దశకు చేరుకున్నందున సంబంధిత రిపోర్టులు టి-పోల్ నందు పెండింగ్ లేకుండా నమోదు చేయాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించి వచ్చిన నామినేషన్ లలో వాలీడ్ నామినేషన్ వివరాలు అప్ డేట్ చేయాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ కోసం వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీ లించి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని, ప్రతి మండలంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని అన్నారు. బ్యాలెట్ పేపర్ నిబంధనల ప్రకారం ముద్రించాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ఎటువంటి ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లం ఘనలు జరుగకుండా పక్కా నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు. పంచాయతీ ఎన్నికల చాలా తీవ్రంగా జరుగుతాయని, ఒక్క ఓటు కూడా చాలా ముఖ్యంగా మారుతుందని, అధికారులు అప్రమ త్తంగా ఉంటూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. లా అండ్ ఆర్డర్ అదనపు డిజిపి మహేష్ భగవత్ మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికల సందర్భంగా నిర్వహించే తనిఖీలలో అక్రమంగా నగదు, మద్యం, ఆభరణాలను ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు తరలించే పక్షంలో నిబంధనల ప్రకారం సీజ్ చేయాలని అన్నారు. పోలింగ్ నాడు సరిహద్దు ప్రాంతాల్లో అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు సీజన్ నడుస్తున్నందున రైతుల వద్ద నుంచి ఆధారాలు పరిశీలించాలని , పంట డబ్బులకు ఆధారాలు ఉంటే సీజ్ చేయవద్దని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భీమవరంలో బిఆర్ఎస్ మద్దతుగా కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి నామినేషన్ దాఖలు



వేంసూర్ డిసెంబర్ 4 (వుదయం ప్రతినిధి ) వేంసూరు మండల పరిధిలోని భీమవరం బిఆర్ఎస్ పార్టీ మద్దతుగా కాంగ్రెస్ రెబల్ సర్పంచ్ అభ్యర్థి వంట్లా రమేష్ గురువారం వేంసూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో పదిమంది వార్డు మెంబర్లతో సహా కలిసి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా 1 సెల్లు సత్యనారాయణ 2 గుదే వెంకటేశ్వరరావు 3 గరిగంటి హరికృష్ణ 4 వడ్లపూడి మమత 5 కౌశెట్టి భారతి 6 కొండపల్లి రాంబాబు 7 తోట కనకదుర్గ 8 వంట్లా రాంబాబు 9 సుదిమల్ల రవి 10 నడ్డి వాణి లు వార్డ్ మెంబర్లు గామాజీ సర్పంచ్ గరిగంటి మౌనిక రాంబాబు , వెనిగళ్ళ సత్యనారాయణ వంట్లా సుబ్బారావు కౌశెట్టి వేణు చేపూరి శ్రీనివాసరావు తిరుమల శెట్టి రామకృష్ణ సూది మల్ల సర్వేశ్ గరింగంటి సత్యనారాయణ రమణ వెంకటేశ్వరరావు తదితరులు ఆధ్వర్యంలో నామినేషన్ వేసినట్లు తెలిపారు.

## వాహనాలను సందర్శించిన కలెక్టర్



సిద్దిపేట, 04 డిసెంబర్ (వుదయం ప్రతినిధి)సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం నేషనల్ హైవే రోడ్ వెంబడి ముస్యాల గ్రామం వద్ద గల ఎస్ ఎస్ టి శిబిరాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి వాహనాల పరిశీలన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రిజిస్టర్ వెరిఫై చేసి రిజిస్టర్ వెహికిల్ వచ్చిన టైమ్ ను తప్పనిసరిగా రాయాలని విధులు పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. వెహికల్ చెకింగ్ వీడియోస్ ను వీడియో కెమెరా లో చెక్ చేశారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మార్గద ర్శకాల ప్రకారం ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు 24/7 ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలన మొత్తం వీడియో గ్రఫీ తప్పనిసరిగా చెయ్యాలని సిబ్బందిని ఆదేశించారు.

# మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శం.. జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, డిసెంబర్ -04(వుదయం ప్రతినిధి) మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నిర్వహించిన కొణిజెటి రోశయ్య వర్ధంతి కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వనజా తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కొణిజెటి రోశయ్య చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక శాఖ మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మర్రి చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కర్ రెడ్డి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి వైయస్సార్ హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారని, ఆర్థిక శాఖ తో పాటు రోడ్లు భవనాల రవాణా శాఖ మంత్రిగా హౌసింగ్ శాఖ మంత్రిగా ,విద్యుత్ శాఖ మంత్రిగా హోమ్ మినిస్టర్, వైద్య ఆరోగ్యం, విద్యాశాఖ మంత్రిగా కూడా కొంతకాలం తన సేవలు అందించారని, వైయస్సార్ హఠాన్మరణం తర్వాత ముఖ్యమంత్రి గా కొంత కాలం సేవలు అందించారని , అనంతరం తమిళనాడు గవర్నర్ గా పని చేసారని తెలిపారు. మహనీయులను ఒక కులానికో, ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో , జిల్లా యువజన క్రీడ శాఖ అధికారి సురేష్ , ఇతర జిల్లా అధికారులు, కలెక్టరెట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి మండలం సిద్దారం గ్రామం లో బి ఆర్ ఎస్ పార్టీ నామినేషన్



సత్తుపల్లి డిసెంబర్ 4 (వుదయ ప్రతినిధి) సత్తుపల్లి మండల పరిధిలోని సిద్దారం గ్రామం లో టిడిపి, సిపిఎం, పార్టీ ల మద్దతు తో బి ఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థి తోటకూర మధు మరియు వార్డ్ సభ్యులు బి ఆర్ ఎస్ నాయకులు మోరంపూడి ప్రసాద్ ప్రభాకర్ సాధు ఉదయ్ లక్ష్మి జానికిరాం ఆధ్వర్యంలో సిద్దారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ వేశారు .ఈ కార్యక్రమం లో మోరంపూడి రవి కంచెర్ల రమేష్, ములకలపాటి సత్యనారాయణరాంబాబు సాధు అశోక్ గోపి బాబీకిషోర్ అశోక్ మారేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను సందర్శించిన ఏ,సి,ఎంఓ, కే,రమేష్



దమ్మపేట డిసెంబర్ 4 (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం చీపురుగూడెం పాఠశాలలో గురువారం నాడు ఐటీడీ పాఠశాలలో ఏ ఫార్మసీ నుండి విచ్చేసిన ఏ సి ఎం ఓ కే .రమేష్ దమ్మ పేట మండల పరిధి లోగల చీపురుగూడెం పాఠశాల ను ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. పాఠశాల నందు గల ఎస్ఎస్సి(10th) తరగతుల విద్యార్థుల తో ఇంటరాక్ట్ అవ్వటం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతియొక్క విద్యార్థి 10th క్లాస్ పూర్తి చేసిన తర్వాత ఉన్నత చదువులు చదివి,ప్రతి యొక్క విద్యార్థి ఉన్నత స్థాయి కి చేరుకొని మీ యొక్క తల్లిదండ్రులకు,మీ ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకు రావాలని విద్యార్థులను కోరటం జరిగింది.పాఠశాల లో అమలు జరుగుతున్న ఉద్దీపకం కార్యక్రమం ను సమర్థవంతం గా అమలు జరిపి ఐటీడీఏ పిఓ భద్రాచలం గారి ఆకాంక్షలను నిర్వర్తించవల సిందిగా ఉపాధ్యాయులను కోరటం జరిగింది.తరువాత పాఠశాల ఆవరణ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయటం జరిగింది.ఉపాధ్యాయులు అందరూ సమన్వయం తో పని చేసి పాఠశాల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలని పాఠశాల సమీక్ష సమావేశం నందు ఉపాధ్యాయులను ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ పెంటయ్య , హాస్టల్ వార్డెన్ వీరస్వామి ,సీనియర్ ఉపాధ్యాయులు ఎస్. వెంకటేశ్వర్లు , ప్రభాకర్ , చీపురు గూడెం స్కూల్ కాంప్లెక్స్ పాఠశాల ల పర్యవేక్షణ అధికారి(స్క్రిప్) . నాగ రాజు పాల్గొనటం జరిగింది.Endప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలి ఎస్సై సాయి కిషోర్ రెడ్డి దమ్మపేట డిసెంబర్ 4 (వుదయం ప్రతినిధి ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల పరిధిలో గల పట్వారి గూడెం బాలరాజు గూడెం గ్రామపంచాయతీలో నందు స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నియమావళి మరియు ఓటింగ్ సమయంలో పోలింగ్ సెంటర్ వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా , ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలియజేశారు . ఇట్టి కార్యక్రమంలో అశ్వరావుపేట సీఐ నాగరాజు మరియు దమ్మపేట ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా పోరాట విజయంతో పెద్ద ధన్వాడలో సంబరాలు



అలంపూర్ డిసెంబర్ 4(వు దయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలంలోని ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ రైతులు, మహిళలు, యువకులు 12 గ్రామాల రైతులు సాధించిన తొలి విజయాన్ని మహనీయులు అంబేద్కర్, జ్యోతిరావు పూలేకు పూల మాలలు వేసి, టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కంపెనీ ప్రతినిధులు పెద్ద ధన్వాడ నుండి వేరే రాష్ట్రంలో స్థాపించడం కోసం అప్లికేషన్ పెట్టుకున్న విషయం తెలుసుకున్న రైతులు అందరూ ప్రజా విజయం అని అంబేద్కర్, పూలే విగ్రహాలకు పూలమాలతో నివాళులర్పించి ప్రజల ఐక్య పోరాటాన్ని గుర్తుచేసుకున్నారు.మహనీయుల స్ఫూర్తితో కంపెనీ రద్దు అయ్యేదాక ఐక్యమత్యంతో ముందుకు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలి ఎస్సై సాయి కిషోర్ రెడ్డి



దమ్మపేట డిసెంబర్ 4 (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల పరిధిలో గల పట్వారి గూడెం బాలరాజు గూడెం గ్రామపంచాయతీలో నందు స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నియమావళి మరియు ఓటింగ్ సమయంలో పోలింగ్ సెంటర్ వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో అశ్వరావుపేట సీఐ నాగ రాజు మరియు దమ్మపేట ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదర్శ గాయకుడు ఘంటసాలబాల కేంద్రంలో ఘనంగా జయంతి వేడుకలు



నారాయణపేట డిసెంబర్ 04( వుదయం ప్రతినిధి)నేటి గాయకులకు ఆదర్శ నీయం ఘంటసాల అని తన గాన అమృత వాఖ్యలతో సామాన్య ప్రజలకు సైతం అర్థమయ్యే విదంగా ఆలపించిన మహోన్నత గంధర్వ గాయకులని గాయకులు సంగ నర్సింహులు, బాలాజీ గౌడ్ కొనియాడారు.గురువారం బాల కేంద్రంలో ఘంటసాల 103వ జయంతిని ఘనంగా నిర్వహించారు అంతకు ముందు అయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఎస్పి బాలు అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి ఘంటసాలను స్మరిస్తూ గీతాలు ఆలపించి చిన్నారులకు పండ్లు మిఠాయిలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వసంత్ కుమార్ జ్ఞానామృత పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం



దమ్మపేట డిసెంబర్ 4 (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాదమ్మపేట మండలం లోని పలు స్కూళ్ళు మరియు ఇంటర్ కాలేజీ లలో బాల్య వివాహాలు నిర్మూలించాలని పిల్లల చదువులు,సంరక్షణ మరియు వారి భవిష్యత్తు బాగుండాలని ,బాలల చట్టాలు ,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన మరియు బాలల అక్రమ రవాణా వంటి విషయాలపై యాక్షన్ ఫర్ఇంటిగ్రేటెడ్ డేవాలప్మెంట్ సంస్థ పిల్లలకు అవగాహన కల్పిస్తూ విస్తృత ప్రచారం చేసి వారితో ప్రతిజ్ఞ చేయించారు, ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రిన్సిపాల్ లు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సూర్యతండ గ్రామ సర్పంచ్ గా భానిష నాయక్



యపర్తి డిసెంబర్ 4 (వుదయం ప్రతినిధి): మండలంలోని సూర్యతండ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మునావత్ బానిస నాయక్,నీ గ్రామస్తులంతా కలిసి గ్రామ సర్పంచ్ గా మునావత్ భానిష ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామములో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తూ గ్రామములో మంచి పేరు సంపాదించుకున్న మునావత్ నాయక్ గా సేవ కార్యక్రమాలు చేపడుతుండగా గ్రామస్తులంతా ఏకమై ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బానిస నాయక్ మాట్లాడుతూ తండాలో మంచినీటి సౌకర్యం రోడ్లు పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తూ మండలంలో ఆదర్శ తండాగా నిర్మాణం చేపడతానని ప్రజలకు హామీ ఇచ్చారు. నాకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఓటర్ కి ప్రజలకి నాయకులకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

# పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలి-

## ఢిల్లీ నుంచి ఎంపిక చేసిన జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్




నారాయణపేట టౌన్ డిసెంబర్ 04( వుదయం ప్రతినిధి) పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం కింద ఎంపిక చేయబడిన జిల్లాల నుంచి వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించడం, పంట వైవిధ్యీకరణ, పంటల తీవ్రత పెరుగుదల, స్థిరమైన వ్యవసాయ పద్ధతులు,పంటకోత తర్వాత నిల్వ, విలువ జోడింపును పెంచడం, నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడం, దీర్ఘకాలిక, స్వల్పకాలిక క్రెడిట్‌ను సులభతరం చేసే అంశాలకు సంబంధించి ఆయా జిల్లాల సమగ్ర అభివృద్ధి ప్రణాళికను వీలైనంత త్వరగా సమర్పించాలని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ కార్యదర్శి దేవేస్ చతుర్వేది ఆదేశించారు. దేశంలో పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం కింద 100 జిల్లాలు ఎంపిక కాగా ఆయా జిల్లాల కలెక్టర్లతో గురువారం ఢిల్లీ నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీలో ఆయన మాట్లాడుతూ పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం లక్ష్యాలకు అనుగుణంగా ఆయా జిల్లాలలో నిర్దేశించిన సూచికల ప్రకారం అభివృద్ధి ప్రణాళికలు తయారు చేసి ఈ నెల 6 వ తేదీ వరకు పంపించాలని సూచించారు. ఈ వీసీలో నారాయణ పేట జిల్లా కలెక్టరేట్ వీసీ హాల్ నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలో పంటల మార్పిడి కింద ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ ఫాం తోటల పెంపకానికి ప్రతిపాదనలతో కూడిన ప్రణాళికను సిద్ధం చేశామని, అలాగే వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో మొక్క జొన్న పంటల సాగుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని, వీటితో పాటు మత్స్యశాఖ ఆధ్వర్యంలో రూ.50 లక్షల తో ఎక్వా పార్క్ ఏర్పాటు కు ప్రణాళిక ను తయారు చేసినట్లు వివరించారు. అలాగే పాడి పరిశ్రమ అభివృద్ధి కి కూడా తగిన ప్రణాళిక ను సిద్ధం చేసి పథకంలో పేర్కొన్న మార్గదర్శకాలను పాటిస్తూ ఆయా సూచికల ప్రకారం సమగ్ర అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేసి పంపిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, నోడల్ అధికారి సాయి బాబా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, ఎల్ డీ ఎం విజయ్ కుమార్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి, నాబార్డు ఏ జీ ఎం షణ్ముఖ చారి, నీటిపారుదల శాఖ ఈ ఈ బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రసవాల పై వైద్య సిబ్బంది కి సూచనలు చేసిన డిఎంహెచ్ఓ



వరంగల్, డిసెంబరు 04 (వుదయం జిల్లా ప్రతినిధి) : ప్రసవాల పై వైద్య సిబ్బంది కి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు సూచనలు చేశారు. గురువారం రోజున అయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నెక్కొండ, చెన్నారావు పేట లలో పర్యటించి జాతీయ ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణ పైన పరిశీలన తగిన సూచనలు చేశారు. గర్భిణీ స్త్రీల నమోదు వారికి అందిస్తున్న సేవలు ప్రభుత్వ ప్రైవేటు దవఖానాలలో జరుగుతున్న ప్రసవాల గురించి తెలుసుకొని తగిన సూచనలు చేశారు. ప్రతి గర్భిణీ స్త్రీ సాధారణ ప్రసవము జరిగేటట్టు వారికి వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించవలసిన అవసరము ఉన్నదని తెలిపారు. వ్యాధి నిరోధక టీకాలు షెడ్యూల్ ప్రకారము ఇప్పిచ్చి 100% పూర్తి చేయాలని కోరారు సంక్రమిత వ్యాధులు అసంక్రమిత వ్యాధులపై ప్రజలలో అవగాహన కల్పించి సిబ్బంది తగిన పరీక్షలు చికిత్సలు అందించి అట్టి వివరాలను ఆన్లైన్లో అప్డేట్ చేయాలని తెలిపినారు. వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు అందరు కూడా తమ విధులను సక్రమంగా నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని కోరినారు ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపైన సిసిఏ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకొని పై అధికారులకు తెలియజేస్తామని హెచ్చరించినారు.

# నగరంలో వారాహి సిల్క్ శుభారంభం



**విజయవాడ – డిసెంబర్ 04 (వుదయం ప్రతినిధి):** – దక్షిణ భారతదేశంలోనే అతి పెద్ద వస్త్ర నందనం వారాహి సిల్క్. వారాహి సిల్క్ తమ అయిదవ షోరూంను విజయవాడ ఎం జి రోడ్, చంద్రమౌళి నగర్ వద్ద సువిశాలమైన ప్రాంగణంలో ఈరోజు అత్యంత వైభవంగా ప్రారంభించారు. వారాహి సిల్క్ ను సూపర్ స్టార్ తేజ సజ్జా మరియు సినీనటి కుమారి మీనాక్షి చౌదరి జ్యోతిని వెలిగించి షోరూం ప్రారంభించారు. అనేకమంది పుర ప్రముఖులు తోపాటుగా వారాహి సిల్క్ మేనేజింగ్ డైరక్టర్లు మణిదీప్ యేచూరి మరియు డా. స్పందన మద్దుల ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారాహి సిల్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సినీనటులు విచ్చేయటం తో షోరూం పరిసరాలలో మరింత సందడి నేలకొన్నాది. సినీ నటులు తేజా మరియు మీనాకి చౌదరి ఖాతాదారులతో కలసి షోరూం లో గొప్ప సందడి చేసారు. వారాహి సిల్క్ ప్రారంభోత్సవం సందర్భంగా మేనేజింగ్ డైరక్టర్లు మణిదీప్ యేచూరి మరియు డా.స్పందన మాట్లాడుతూ " విజయవాడ వస్త్ర ప్రపంచంలోకి అడుగుపెట్టటం మాకు ఎంతో సంతోషంగా ఉంది అన్నారు. సాంప్రదాయత మరియు ఆధునిక ఫ్యాషన్ వస్త్రాలకు మా వారాహి సిల్క్ వారధిగా నిలుస్తుంది అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యున్నత వాణిజ్య కేంద్రంగా విరాజిల్లితున్న విజయవాడ నగరంలో మేము కూడ భాగస్తులు కావటం ఎంతో గర్వంగా ఉంది. వారాహి సిల్స్ షోరూం ఖాతాదారులకు అత్యంత సౌకర్యంగా మరియు షాపింగ్ చేయుటలో గొప్ప అనుభూతిని కలిగిస్తుందని, నాణ్యమైన విశిష్టత కలిగిన వస్త్రాలు అందించటంలో వారాహి సిల్క్స్ రాజీ పడదని, తమ ఖాతాదారుల అభిరుచులకు అనువైన వస్త్రాలు షోరూం లో అందుబాటులో ఉంచుతుందని వారు తెలిపారు. రాబోయే క్రిస్మస్, న్యూ ఇయర్, సంక్రాంతి మరియు వివాహాది వేడుకలకు కావలసిన అన్ని రకాల సంప్రదాయత మరియు ఆధునికత మేళవించిన విస్తృత శ్రేణి విభిన్నమైన ఆకర్షణీయ వస్త్రాలు షోరూం లో లభిస్తాయని చెప్పారు. వారాహి షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా ఖాతాదారులకు ప్రత్యేక ఆఫర్లను అందిస్తున్నామని, రూ.10,000/–కొనుగోలు పైన బంగారు నాణెం, రూ.15,000/– కొనుగోలు పైన బంగారం & వెండి ఉచితంగా అందిస్తామని, అంతేకాక రూ.1500/– విలువైన వోచర్ ఉచితంగా ఇస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రత్యేక ఆఫర్ డిసెంబర్ 4వ తేదీ నుండి డిసెంబర్ 14వ తేదీ వరకు విజయవాడ షోరూం వద్ద మాత్రమే, ఖాతాదారులు లభిస్తుందని ఖాతాదారులు ఈ సదవకాశం వినియోగించు కోవలసినదిగా సూచించారు. షోరూం ప్రారంభోత్సవం పురస్కరించుకుని లక్కీ డ్రా లను కూడ నిర్వహిస్తున్నారు. ఈ రోజు నిర్వహించిన లక్కీ డ్రా లో గెలుపొందిన విజేతకు (ఐఫోన్) బహుకరించారు. లక్కీ డ్రా విజేతలకు మొదటి బహుమతిగా ఐఫోన్స్ మరియు ద్వితీయ బహుమతిగా 500 గ్రాముల వెండి అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# ఘనంగా దత్తాత్రేయ స్వామి జయంతి మహోత్సవం



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 04, (వుదయం ప్రతినిధి)** స్థానిక వైఎంఆర్ కాలనీలోని అవధూత దత్త పీఠం వారి సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో గురువారం దత్తాత్రేయ స్వామి వారి జయంతి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మూలవిరాట్టుకు పంచామృతాభిషేకం, పూజా, సుగంధ ద్రవ్యాలతో విశేష అభిషేకాలు, అర్చనలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదం స్వీకరించారు.

### కన్నులపండువగా అనఘాదేవి దత్తాత్రేయ స్వామి కళ్యాణం

స్థానిక శివాలయం సమీపంలోని టీటీడీ కళ్యాణ మండపంలో గురువారం శ్రీపాదవల్లభ సేవా సంఘం ఆధ్వర్యంలో దత్తజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారి ఉత్సవ మూర్తికి పంచామృతాభిషేకం, పూజా, సుగంధ ద్రవ్యాలతో విశేష అభిషేకాలు, అర్చనలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. దత్తాత్రేయస్వామి, అనఘాదేవిల ఉత్సవ మూర్తులను సుందరంగా అలంకరించి కల్యాణ మండపంలోని వేదిక పై ఆశీనులను చేశారు. సుహుహూర్తంలో వేదపండితుల మంత్రోచ్చారణలు. మంగళ వాయిద్యాల మధ్య ముత్యాల తలంబ్రాలతో అత్యంత వైభవంగా కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. అర్చకులు దత్తాత్రేయస్వామి మహిమలను ఆయన పూజించడం వల్ల కలిగే శుభాలను వివరించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణోత్సవాన్ని తిలకించి స్వామి, అమ్మవారిని 'భక్తిశ్రద్ధలతో పూజించారు. డిస్కో రమణ ఆధ్వర్యంలో భక్తిగీతాలకు కోలాట ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. కళ్యాణోత్సవం అనంతరం భక్తులకు అన్నప్రసాద వినియోగం జరిగింది. ఏర్పాట్లను శ్రీపాదవల్లభసేవా సంఘం అధ్యక్షుడు చింతకుంట జయచంద్ర, సభ్యులు, భక్తులు పర్యవేక్షించారు.



# విద్యార్థుల బంగారు భవిష్యత్ ముఖ్యం

**కడప, డిసెంబర్ 04, (వుదయం ప్రతినిధి)** విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం సమున్నత లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 5వ తేదీ నిర్వహించనున్న మెగా పేరెంట్స్ – టీచర్స్ మీట్ కార్యక్రమాన్ని జిల్లా విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు.ఈనెల 5వ తేదీన జిల్లాలో నిర్వహించనున్న 3వ మెగా పేరెంట్స్ – టీచర్స్ మీట్ కార్యక్రమ నిర్వహణపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లా విద్యాశాఖ అధికారి శంషుద్దీన్ తో కలిసి బుధవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రెస్ మీట్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా "మెగా పేరెంట్స్ – టీచర్స్ మీట్" కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల్లో, కళాశాలల్లో మెగా పేరెంట్స్ – టీచర్స్ మీట్ ఈనెల 5వ తేదీన నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులతో వన్–టు–వన్ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో విద్యార్థుల యొక్క మానసిక, సామాజిక స్థితి, ప్రవర్తన, అభ్యసన సామర్థ్యం గురించి సంబంధిత క్లాస్ టీచర్ లేదా హెడ్ మాస్టర్ లతో పేరెంట్స్ చర్చించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధి బాధ్యత కేవలం పాఠశాల ఉపాధ్యాయులదే కాకుండా తల్లిదండ్రులది కూడా ప్రధాన భూమిక అన్న విషయాన్ని ఇందులో తెలియజేయడం జరుగుతుందని తెలిపారు.



# పులిగడ్డలో వాటర్ ట్యాంక్ సమస్యను పరిష్కరించండి

### - సర్పంచ్ దాసరి విజయ్ కుమార్

**అవనిగడ్డ డిసెంబర్04 (వుదయం ప్రతినిధి):** పులిగడ్డ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి వాటర్ ట్యాంక్ శిధిలా వ్యవస్థకు ఉన్న కారణంగా వాటర్ ట్యాంక్ పక్కనే అంగన్వాడి స్కూల్ ఉన్నందున చాలా ఇబ్బందికరంగా ఉందని ఆర్డబ్ల్యూఎస్ ఏఇ భోగాజి జగత్ ని కలిసి సమస్యను వివరించిన పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి బి. అనిత,ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రభు ప్రభాకర్... అంతే కాకుండా వాటర్ ట్యాంక్ సడన్ గా ఏమైనా జరిగితే అటు అంగన్వాడి స్కూల్ పిల్లలకు మరియు పులిగడ్డ గ్రామ ప్రజలు మంచినీరుకు చాలా ఇబ్బంది పడతారని ఏఈకి వివరించారు..సాధ్యమైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని కోరారు. సమస్యను వివరించిన వెంటనే డిఈ బి.హెచ్.ప్రసన్న, ఏఈ బి. జగత్ వచ్చి వాటర్ ట్యాంకును పరిశీలించారు.



# కొణిజేటి రోశయ్యకు ఘన నివాళి

*నివాళులర్పించిన టిడిపి అధికార ప్రతినిధి మహేంద్ర నాథ్*

**చీరాల డిసెంబర్ 4 ( వుదయం పత్రిక ప్రతినిధి)** మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కీర్తిశేషులు కొణిజేటి రోశయ్య నాలుగో వర్ధంతిని పురస్కరించుకొని టిడిపి ఆధ్వర్యంలోని నాయకులు కార్యకర్తలు ఘన నివాళులర్పించారు. గురువారం స్థానిక ఎంజిసి క్లాత్ మార్కెట్ సెంటర్లో ఉన్న రోశయ్య కాంస్య విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్ సారధ్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు చీరాల నియోజకవర్గానికి రోశయ్య చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఈనాటి కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ మీంచాల సాంబశివరావు, వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, పట్టణ అధ్యక్షురాలు దర్శి నాగేంద్రమణి, వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీలకు చెందిన నాయకులు క్లాత్ మార్కెట్ అసోసియేషన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ధన్వంతరి జయంతి ఉత్సవాలు

**అవనిగడ్డ డిసెంబర్04 (వుదయం ప్రతినిధి):** ధన్వంతరి జయంతి సందర్భంగా ఆరోగ్య భారతి కృష్ణాజిల్లా అద్వర్యంలో స్థానిక ఏ.వి.ఆర్ కాలేజీ ఇంటర్ బాలికలకు ఆరోగ్య జీవనశైలి గూర్చి, పర్యావరణ పరిరక్షణ గురించి, ప్లాష్టిక్ నివారణ , గుండె ఊపిరి తిత్తులు పునర్జీవన చర్య ( సి.పి.ఆర్ ) లపై అవగాహన కార్యక్రమమును డా.వంగరశేషగిరిరావు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో డా.గుడిసేవ విష్ణుప్రసాద్ ఆరోగ్య భారతి అధ్యక్షులు, కళాశాల ప్రిన్సిపాల్ గంగాధరరావు, అధ్యాపకులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.






# కావలిలో డివిజిటల్ డెవలప్మెంట్ కార్యాలయం

### ప్రారంభించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

**కావలి, డిసెంబరు 04, వుదయం న్యూస్:** కావలి మున్సిపల్ కార్యాలయం వెనుక పరిపాలన సౌలభ్యం కోసం తాత్కాలిక కావలి డివిజనల్ అభివృద్ధి కార్యాలయం ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. గురువారం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో అధికారులతో కలిసి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. కావలి డివిజన్ లోని పది మండలాల అభివృద్ధి పనుల పర్యవేక్షణ ఈ కార్యాలయం ద్వారానే జరుగుతుంది అన్నారు. కావలిలో నూతన కార్యాలయ భవన నిర్మాణానికి రూ.2.50 కోట్లు మంజూరైందని, ప్రత్యేకంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. కావలిలో పరిపాలన సౌలభ్యం కోసమే తాత్కాలిక డివిజనల్ అభివృద్ధి కార్యాలయాన్ని ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. సందర్భంగా కావలి 30వ వార్డు నాయకులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా 77 డివిజనల్ డవలప్మెంట్ అధికారి కార్యాలయాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ వర్చువల్ విధానంలో చిత్తూరు జిల్లా నుంచి ప్రారంభించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులను పర్యవేక్షించేందుకు, నిధులను వేగంగా మంజూరు చేయడానికి ఈ కొత్త డివిజనల్ అభివృద్ధి కార్యాలయాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కావలిలో నూతన భవన నిర్మాణానికి కావలసిన స్థలం కూడా కేటాయించామని అన్నారు. ఇకపై మండల గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనుల కోసం జిల్లా సీఈఓ వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని, కావలి కేంద్రంగా పది మండలాలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు ఈ కార్యాలయం ద్వారానే పర్యవేక్షించబడతాయని వివరించారు. కొత్త కార్యాలయ భవన నిర్మాణానికి రూ. 2 కోట్లు 50 లక్షలు ఇప్పటికే ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు ప్రత్యేకంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డిఓ వంశీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, డిడిఓ విజయ్ కుమార్, కావలి ఎంపీడీవో శ్రీదేవి, పలు శాఖల అధికారులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

# క్యాన్సర్ వైద్య శిబిరానికి విశేష స్పందన



**అవనిగడ్డ డిసెంబర్04 (వుదయం ప్రతినిధి):** అవనిగడ్డ ఐదవ సచివాలయం వద్ద గురువారం జరిగిన క్యాన్సర్ వైద్య శిబిరానికి అనూహ్య స్పందన వచ్చిందని వేకనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య పరిరక్షకులు కమ్మిలి తారక రామారావు తెలిపారు.. ఈ శిబిరంలో మొత్తం 97 మంది పరీక్షలు చేయించుకోగా 13 మందికి క్యాన్సర్ ఉన్నట్లు అనుమానించడం జరిగిందనీ వారిని తదుపరి పరీక్షలు చేసి నిర్ధారించడం కోసం మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి పంపడం జరుగుతుందని వేకనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బి రాహుల్ ప్రభాకర్ చెప్పారు.. క్యాన్సర్ పరీక్షల వాహనంలో గైనకాలజిస్ట్ డాక్టర్ పి అలేఖ్య మహిళలకు పరీక్షలు నిర్వహించారు.. రేడియాలజిస్ట్ డాక్టర్ డి.గీత మాధురి స్కానింగ్ తదితర పరీక్షలు నిర్వహించారు వీరికి సహాయకులుగా డి.భాగ్యశ్రీ, జి.రంజిత్ కుమార్ పని చేశారు.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వేకనూరు ఆశా కార్యకర్తలు మహిళలను తరలించారు ఈ కార్యక్రమాన్ని ఆరోగ్య పరిరక్షకులు కమ్మిలి తారక రామారావు ఆధ్వర్యంలో నిర్వహించారు.



# ఏజెన్సీ ప్రజలకు పరిపాలన సౌలభ్యం కోసం డీడీ ఓ కార్యాలయం

**చింతూరు డిసెంబర్ 04 వుదయం న్యూస్ :** ఏజెన్సీ విలీన మండలాల్లో డివిజన్ అభివృద్ధికి దోహదపడే విధంగా నూతన డి డి ఓ భవనాన్ని గురువారం ప్రజాప్రతినిధులు అధికారులు సమక్షంలో లాంచనంగా ప్రారంభించారు. డివిజన్ అభివృద్ధి పనులు జరిగేందుకుగాను సమగ్రాభివృద్ధికి ఉపయోగపడే విధంగా ఈ భవనాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు ప్రజలు అందుబాటులో ఉన్న డి డి ఓ కార్యాలయానికి వచ్చి సేవలను వినియోగించుకోవాల్సింది ఉంటుందని డివిజన్ వ్యాప్తంగా ఉన్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు మార్గదర్శకంగా ఉంటూ అభివృద్ధికి దోహదపడుతుందని తెలియజేశారు. నూతన భవనానికి ప్రారంభోత్సవం కార్యక్రమంలో నూతన డి డి ఓ విజయ్ కుమార్, ప్రజా ప్రతినిధులు సర్పంచ్ కారం కన్నారావు, జడ్పిటిసి చిచ్చడి మురళి. ఎంపీపీ సవలం అమల, వైస్ ఎంపీపీ దొంతుమంగేశ్వరరావు, టిడిపి మండల అధ్యక్షులు ఎండి జమాల్ ఖాన్, అరకు పార్లమెంటు ఎస్టీ సెల్ అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి, జనసేన అధ్యక్షులు మడివి రాజు, బిజెపి అధ్యక్షులు బట్ట లక్ష్మణ్ రాజు , సాల్మన్ రాజు, విలీన నాలుగు మండలాల ఎంపీడీవోలు అధికారులు, వివిధ సర్పంచులుఎంపీడీవోలు తదితులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక కేసులను సత్వరమే పరిష్కరించాలి

### డీఎస్పీ జి. రాజేంద్రప్రసాద్



**చాపాడు, డిసెంబర్ 04, (వుదయం ప్రతినిధి)** సమస్యాత్మక కేసులను సత్వరమే పరిష్కరించేందుకు చురుగ్గా చర్యలు చేపట్టాలని చాపాడు సబ్ ఇన్స్పెక్టర్ చిన్న పెద్దయ్యను మైదుకూరు డిఎస్పి జి. రాజేంద్రప్రసాద్ ఆదేశించారు. చాపాడు పోలీస్ స్టేషన్ ను గురువారం డిఎస్పి ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్ ను తనిఖీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. అలాగే సమస్యలపై పోలీస్‌స్టేషన్లకు వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవహరించడంతో పాటు వారికి భరోసా ఇచ్చేలా పోలీసులు వ్యవహరించాలన్నారు. పలు కేసులకు సంబంధించి చార్జిషీట్ల దాఖలుపై దృష్టి సారించాలన్నారు. సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగంతో కలిగే నష్టాలపై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపటాలని సూచించారు. నేరాల నియంత్రణలో భాగంగా ప్రధాన కూడళ్లలో, వ్యాపార సంస్థల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని, వాటిపై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివశంకరయ్య యాదవ్ మరియు చాపాడు పోలీస్ సిబ్బంది పాలొన్నారు.

# కడప జిల్లాలో 24 మంది ఎస్ఐలు బదిలీ

**కడప, డిసెంబర్ 04, (వుదయం ప్రతినిధి)** డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, కర్నూలు రేంజ్ అధికారి డాక్టర్ కోయ ప్రవీణ్ పోలీస్ జోన్ ఫోర్త్–కర్నూలు రేంజ్ వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన కొంతమంది సబ్–ఇన్‌స్పెక్టర్ల బదిలీలు మరియు పోస్టింగ్‌లు – జారీ చేశారు. పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ బోర్డు, కర్నూలు రేంజ్ చేసిన సిఫార్సుల ప్రకారం, కింది సబ్–ఇన్‌స్పెక్టర్లు పరిపాలనా ప్రాతిపదికన తక్షణమే బదిలీ చేయబడి వారి కొత్త స్థానాలకు నియమితులయ్యారు.ఆర్. శివ నాగి రెడ్డి తాళ్ళ ప్రొద్దుటూరు నుండి వల్లూరు జి. ప్రణయ్ కుమార్ రెడ్డి ఒంటిమిట్ట నుంచి ఆర్.కె. లోయ. జి. సూర్య నారాయణ రెడ్డి వి.ఎన్.పల్లి నుండి బి. కోడూరు. డి. అనిల్ కుమార్ లింగాల నుండి తాళ్ళ ప్రొద్దుటూరు. ఎం. సుబహాన్ పులివెందుల నుంచి కలసపాడు. డి.జగదీశ్వర్ రెడ్డి దువ్వూరు నుండి లింగాల. ఎం. నాగ కీర్తన రాజుపాలెం నుంచి అట్లూరు. ఎం. ప్రదీప్ కుమార్ వీఆర్, కడప నుండి కడప వన్ టౌన్. ఎన్. మహమ్మద్ రఫీ వీఆర్, కడప నుంచి కడప టూ టౌన్. యు వై జయరాములు కడప ట్రాఫిక్ నుంచి బద్వేల్. ఎస్. మహబూబ్ బాషా వీఆర్, కడప నుండి ప్రొద్దుటూరు టూ టౌన్. టి.వి.ఎన్. చిరంజీవి



# దువ్వూరు మండలంలో వైసీపీ గ్రామ కమిటీల నియామకం ప్రారంభం


*మండల వైసీపీ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి*

**మైదుకూరు, డిసెంబర్ 04, (వుదయం ప్రతినిధి)** మైదుకూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఆదేశాల మేరకు దువ్వూరు మండలంలో వైసీపీ గ్రామ పంచాయతీ కమిటీల నియామక కార్యక్రమం ప్రారంభించినట్లు దువ్వూరు మండల వైసిపి కన్వీనర్ ఇరగం రెడ్డి శంకర్ రెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని చిన్న సింగన పల్లె గ్రామంలో గ్రామ కమిటీల పై వైసిపి నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా శంకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడంలో కమిటీల నియామకం కీలకమని,పార్టీ శక్తిని గ్రామ పంచాయతీల దాకా విస్తరించేందుకు ఈ కార్యక్రమం మరింత దోహదపడుతుందని తెలిపారు. ఈనెల 18వ తేదీ లోపల మండలంలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఇరగంరెడ్డి పద్మనాభరెడ్డి, నారుపల్లె విజయభాస్కర్ రెడ్డి, బొమ్ము ఓబులరెడ్డి, అమ్మిరెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి , ఇరగరెడ్డి రమణారెడ్డి, వెంకటాపురం హుస్సేనయ్య తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్

**మైదుకూరు, డిసెంబర్ 04, (వుదయం ప్రతినిధి)** కడప రిమ్స్ హాస్పిటల్ నందు రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ బుధవారం సరస్వతి పేటకి చెందిన రైతు కూలీలు పొలం పని నిమిత్తం వెదురురు కి వెళ్లి, పనులు ముగించుకొని ఆటోలో ఇంటికి వెళ్తుండగా మైదుకూరు వద్ద కార్ ఢీకొని దాదాపు 12 మంది కూలీలు తీవ్రంగా గాయపడ్డారు.అందులో కొందరు కడప రిమ్స్ హాస్పిటల్ నందు అడ్మిట్ అవ్వగా ఇవాళ హాస్పిటల్ కి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించటం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాయపడ్డ వారికి అందిస్తున్న చికిత్సను తెలుసుకొని, వెంటనే మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత వైద్యులకు మరియు హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ కి ఆదేశించటమైనది.అలాగే గాయపడ్డ వారి కుటుంబ సభ్యులను కలిసి వారికి అన్ని విధాలుగా అండగా ఉండి మెరుగైన వైద్యం అందేలా చూస్తానని హామీ ఇవ్వటం జరిగింది.




# ప్రజా సమస్యల పరిష్కారానికే తన మొదటి ప్రాధాన్యత

### ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డి

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 04, (వుదయం ప్రతినిధి)** ప్రజలకు తాను ఎప్పుడు అందుబాటులోనే ఉంటానని, ప్రజా సమస్యల పరిష్కారానికే తన మొదటి ప్రాధాన్యత అని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో ప్రజలు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డిని కలిసి తమ సమస్యలను తెలియజేశారు. వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి ప్రజా సమస్యలపై స్పందించి పరిష్కరించాలంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి తెలిపారు.

# ఏపీలో చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కృషి

- రాజమహేంద్రవరంలోని ప్రసాదిత్య మాల్ లో సారథి సినిమాస్ ప్రారంభోత్సవం
- మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి



**రాజమహేంద్రవరం డిసెంబర్ 4 వుదయం ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ లో చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. గురువారం రాజమహేంద్రవరంలోని ప్రసాదిత్య మాల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సారథి సినిమాస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాజమహేంద్రవరం నగరం పర్యాటకం, సంస్కృతి మరియు వినోద రంగాల్లో మరింత అభివృద్ధి చెందేందుకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ఏపీలో సినిమా రంగ అభివృద్ధికి తొలిమెట్టుగా ప్రసాదిత్యమాల్ ను భావిస్తున్నామన్నారు. రాష్ట్రంలో చలనచిత్ర అభివృద్ధికి అవసరమైన స్టూడియోలు, రీరికార్డింగ్ థియేటర్లు, డబ్బింగ్ థియేటర్లు తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్న ఆలోచనలో ఉన్న క్రమంలో సారథి సినిమాస్ తో ముందుకు రావడం ఆనందంగా ఉందన్నారు. ఏపీలో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో కొత్త ఫిల్మ్ పాలసీ తీసుకొస్తున్నామని ఈ క్రమంలో సినిమా రంగ పురోగతికి అవసరమైన అనేక విభాగాలు ఏపీకి రావాలని కోరుకుంటున్నామని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. సినిమా రంగ ఉన్నతికి అన్ని విధాల అండగా ఉంటామని మంత్రి దుర్గేష్ భరోసానిచ్చారు. రాజమహేంద్రవరం నగరంలో కమర్షియల్ కాంప్లెక్స్ తో పాటు అద్భుతమైన మల్టీప్లెక్స్ ఏర్పాటు చేసిన ప్రసాదిత్యమాల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. డాల్బీ అట్మాస్ వంటి లేటెస్ట్ టెక్నాలజీతో కూడిన ఈ స్క్రీన్స్ లో సినిమా చూస్తే సినిమా లవర్స్ అద్భుతమైన అనుభూతికి లోనవ్వడం ఖాయమన్నారు. సారథి సినిమాస్ స్క్రీన్స్ లో సాధారణ సినిమా చూసినా కూడా అద్భుత అనుభూతి కలుగుతుందన్నారు.

ఎన్నో అవాంతరాలు ఎదుర్కొని మొత్తానికి ప్రారంభానికి నోచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు మరింత మెరుగైన వినోదాన్ని అందించేందుకు ఇలాంటి ప్రాజెక్టులు మరింతగా ముందుకు రావాలని ఆశిస్తున్నాను. సాంస్కృతిక వైభవం, ఘనమైన చరిత్ర కలిగి తెలుగు భాషకు తొలి నుడికారం దిద్దిన ఆదికవి నన్నయ్య పుట్టిన నేల రాజమహేంద్రవరం నగరంలో అత్యాధునిక టెక్నాలజీతో కూడిన మల్టీప్లెక్స్ ఏర్పాటు కావడం శుభ పరిణామన్నారు. గోదావరి, కోనసీమ అందాలను, ప్రకృతి సౌందర్యాలను అద్భుతంగా వెండి తెరకెక్కించిన దర్శకులు ఆదుర్తి సుబ్బారావు, విశ్వనాథ్ తదితరులు ఎందరో ఉన్నారన్నారు. ఈ సందర్భంగా ఇటీవల ముంబయిలో సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్ లో పాల్గొన్న అంశాన్ని ప్రస్తావించిన మంత్రి దుర్గేష్ ఏఐ ఆధారిత టెక్నాలజీతో సినిమా రంగం కొత్త పుంతలు తొక్కనుందని అన్నారు. ఈ సందర్భంగా సినిమా రంగానికి సంబంధించి ఆంధ్రాలో మొట్టమొదటి స్టూడియోగా దుర్గయ్య ప్రారంభించిన ధవళేశ్వరంలోని దుర్గా మూవీ టౌన్ స్టూడియో పేరుగాంచినదని గుర్తుచేశారు.

## అంతర్జాతీయ సినిమా ఉత్సవాల్లో తెలుగు సినిమా జెండా ఎగురవేద్దాం

- ఎఫ్‌డీసీ ఎండీ విశ్వనాథన్‌కి మంత్రి కందుల దుర్గేష్ సూచన
- దుర్గేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎఫ్ డీసీ ఎండీ విశ్వనాథన్





**అమరావతి డిసెంబర్ 4 వుదయం ప్రతినిధి** అంతర్జాతీయ సినిమా ఉత్సవాల్లో తెలుగు సినిమా జెండా ఎగురవేద్దామని మంత్రి కందుల దుర్గేష్ ఎఫ్ డీసీ ఎండీ కె.ఎస్. విశ్వనాథన్ కు సూచించారు. గురువారం సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ను వెలగపూడి సచివాలయంలో ఎఫ్ డీసీ ఎండీ కే.ఎస్ విశ్వనాథన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవంబర్ 20 నుండి 28 వరకు నిర్వహించిన గోవా అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ప్రదర్శించిన రాష్ట్ర శకటానికి వచ్చిన ప్రథమ బహుమతిని మంత్రి దుర్గేష్ కు చూపించారు. ఎఫ్ డీసీ నుండి మొట్టమొదటిసారిగా హార్ట్ బీట్ ఆఫ్ ఇండియన్ సినిమా ఇతివృత్తంతో ప్రత్యేక శకటం 20 మంది డూప్ లైవ్ నటీనటులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి చిత్రోత్సవాల్లో కనువిందు చేసిందని వివరించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ అనంతరం రాష్ట్ర చలన చిత్ర, టీవీ, నాటక రంగ అభివృద్ధి సంస్థ(ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలపై చర్చించారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ లో చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికపై మాట్లాడారు. నంది అవార్డులు, నందినాటకోత్సవాల నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఇకపై ప్రతి ఏటా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి దుర్గేష్ ఎఫ్ డీసీ ఎండీ కె.ఎస్. విశ్వనాథన్ కు సూచించారు. ఏప్రిల్ 16న తెలుగు నాటక రంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాటక రంగంలో అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా కళాకారులకు అందించే కందుకూరి ప్రతిష్టాత్మక, విశిష్ట అవార్డుల అంశం చర్చకు రాగా వచ్చే ఏడాది సంబంధిత ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ద్వారా నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.



## అధిక పరీక్ష ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**కడప, డిసెంబర్ 04, (వుదయం ప్రతినిధి)** పదవ తరగతి అధిక పరీక్ష ఫీజుల పై కార్పొరేట్ ప్రైవేటు పాఠశాల యాజమాన్యాల విచారణ చేయడంలో విద్యాశాఖధికారులు జాప్యం ఎందుకు....ప్రశ్నించిన విద్యార్థి యువజన ప్రజా సంఘాల పేరెంట్స్ కమిటీ అసోసియేషన్ నాయకులు కడప ,అన్నమయ్య జిల్లాలో పదవ తరగతి పరీక్షా ఫీజుల పేరుతో దోపిడికి గురి చేస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల విషయంలో విద్యాశాఖధికారులు ప్రధానంగా పాఠశాల విద్యాశాఖ ఆర్జేడి, కడప ,అన్నమయ్య జిల్లాల డీఈవోలు ఏం చేస్తున్నట్లు అన్ని విద్యార్థి యువజన ప్రజా సంఘాల పేరెంట్స్ అసోసియేషన్ నాయకులు మండిపడ్డారు. గురువారం కడప జిల్లా విద్యాశాఖ అధికారి డిఈఓ కార్యాలయం ఎదుట వారు మాట్లాడుతూ... కడప ,అన్నమయ్య జిల్లాలో పదవ తరగతి పరీక్ష ఫీజులు 125 రూపాయలు కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రుల దగ్గర వసూలు చేయవలసి ఉండగా పాఠశాల విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా 1000 రూపాయల నుండి 1500 రూపాయలు వరకు ఎటువంటి రసీదులు ఇవ్వకుండా కార్పొరేట్ ప్రవేట్ పాఠశాల యాజమాన్యాలు అక్రమాలకు పాల్పడ్డారని, ఈ విషయమై పలుమార్లు పాఠశాల విద్యాశాఖ ఆర్జేడి శామ్యూల్ కడప అన్నమయ్య, డీఈవోలు శంషుద్దీన్, సుబ్రహ్మణ్యంలు ఆధారాలతో సహా ఫిర్యాదు చేసిన ఇంతవరకు ఏ ఒక్క పాఠశాలలను తనిఖీ చేసిన దాఖలు లేవన్నారు. ఎందుకు విచారణ చేయడంలో జాప్యం చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. కేవలం కార్పొరేట్ ప్రవేట్ యాజమాన్యాల విషయంలో విద్యాశాఖధికారులు ప్రేక్షక పాత్ర వహించడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా స్పందించి విచారణ చేయలేని పక్షంలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న, ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్, ఎం.ఆర్.పి.ఎస్.ఎస్ రాష్ట్ర అధికారి ప్రతినిధి ఎదురూరు బాబు, పేరెంట్స్ కమిటీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు కొట్టం సుబ్బారావు ,ఏఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ జగన్ నాయక్, ఎన్ఎస్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రసన్న కుమార్, అంబేద్కర్ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగిపోగు ఓబయ్య, ఆర్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి సాయి తదితరులు పాల్గొన్నారు.



## రూ.కోటి విలువచేసే వెండి మండపాన్ని సుబ్రహ్మణ్యేశ్వరునికి అందజేసిన ఆర్.వి.ఆర్ చౌదరి

**మోపిదేవి డిసెంబరు04 (వుదయం ప్రతినిధి):** మోపిదేవిలో భక్తుల చేత విశేష పూజలు అందుకుంటున్న శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానానికి ఆర్.వి.ఆర్ గ్రూప్ అధినేత,ఆర్.వి.ఆర్ డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ చైర్మన్ రావి వీర రాఘవ చౌదరి , సౌభాగ్య లక్ష్మి దంపతులు గర్భాలయంలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి ఒక కోటి ఒక లక్ష యాభై మూడు వేల ఏడు వందల నలభై రెండు రూపాయల విలువ చేసే 48 కేజీల 895 గ్రాములు బరువుగల వెండి మండపాన్ని గురువారం ఉదయం రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, స్వచ్ఛ ఆంధ్ర మిషన్ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి చేతుల మీదుగా ఆలయ ఆవరణలో మండపాన్ని లాంఛనంగా ఆలయ డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామవరప్రసాదరావుకి అందజేశారు. అర్చకులు వెండి మండపాన్ని శ్రీ స్వామివారికి అలంకరించి, దాత కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలి

### దుకాణాలను తనిఖీ చేసిన తహసిల్దార్ సంజీవరెడ్డి

**దువ్వూరు, డిసెంబర్ 04, (వుదయం ప్రతినిధి)** ప్రజలకు నిత్యవసర సరుకులు రేషన్ దుకాణాలలో సక్రమంగా పంపిణీ చేయాలని మండల తహసిల్దార్ యెమిరెడ్డి సంజీవరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన దువ్వూరు లోని రెండు రేషన్ దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. దువ్వూరులోని రెండు చౌక దుకాణాల్లో రికార్డులను తనిఖీ చేసి, కార్డుదారులకు నిత్యవసర వస్తువులు సక్రమంగా అందజేయాలని సూచించారు. తూకాలలో తేడా ఉండకుండా చూడాలని ఆయన డీలర్లకు సూచించారు. కార్డుదారుల నుంచి ఫిర్యాదు వస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట ఆర్ఐ జాన్సన్, వీఆర్వో జహీరుద్దీన్ వీఆర్ఏలు పాల్గొన్నారు.

## సొంత ఇంటి కలను త్వరగా నిజం చేయాలి

### టిడిపి ఇన్‌చార్జి రితీష్ రెడ్డి



**బద్వేల్, డిసెంబర్ 04, (వుదయం ప్రతినిధి)** పేదలతన సొంత ఇంటి కలను త్వరగా నిజం చేయాలి అనే లక్ష్యంతో అధికారులునిర్మాణాలు చేపట్టి వారిని గృహప్రవేశాలు చేసే విధంగా పనిచేయాలని టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి అన్నారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన 1.0, 2.0 సమీక్ష గురువారం సమావేశం నిర్వహించిన అనంతరం . బద్వేల్ మునిసిపాలిటీ పరిధిలో వల్లెర వారి పల్లెలో నిర్మాణంలో ఉన్నటువంటి ప్రధానమంత్రి అర్బన్ హౌసింగ్ ఇళ్లను హౌసింగ్ పీడీ కలిసి బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి కే రితీష్ రెడ్డి వాటి పురోగతి మౌలిక సదుపాయాలపై ఆరా తీయడం జరిగింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన 1.0 కింద మంజూరైన 5600 ఇళ్ల నిర్మాణ పురోగతిలో ప్రస్తుతం కొన్ని ఇళ్ల పనులు బేస్మెంట్ దశలో, మరికొన్నివి గోడల వరకు, ఇంకొన్ని స్లాబ్ వరకు పూర్తి అయినట్లు పరిశీలించాను. పేదల సొంత ఇంటి కలను త్వరగా నిజం చేయాలి అనే లక్ష్యంతో, నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశాను.కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం పట్ల కట్టుబడి ఉందని గుర్తుచేస్తూ, ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్న ప్రాంతాల్లో అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి ₹23 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపాను. అలాగే ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 కింద స్వంత భూమి కలిగిన వారికి మంజూరైన 1200 ఇళ్ల నిర్మాణం త్వరగా ప్రారంభం కావడానికి, వారికి పోజిషన్ సర్టిఫికెట్లు వెంటనే అందించాలని హౌసింగ్ పీడీ గారికి సూచించాను. బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు విజయమ్మ కూడా ఈ సమీక్షలో పాల్గొని, పేదలకు ఇచ్చే ఇళ్ల పంపిణీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పనులు త్వరగా పూర్తి చేసి త్వరలోనే ఇళ్లను అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిడి రాజారాం , మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి , మండల పార్టీ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి ఎల్ ఎస్ బి డ్యాం చైర్మన్ ఈగ వెంకట రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎఫ్‌సీఎన్ స్పాన్సర్షిప్ విద్యార్థులకు దుస్తుల పంపిణీ

**కలసపాడు, డిసెంబర్ 04, (వుదయం ప్రతినిధి)** కలసపాడు మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ వ్యవస్థాపకులైన డాక్టర్ గీత, థామస్ రెడ్డి, ల సహాయ సహకారాలతో విద్యార్థినీ విద్యార్థులకు క్రిస్మస్ పండగ సందర్భంగా దుస్తులు, దుప్పట్లు, మైండ్ గేమ్, మరియు నైతిక విలువలు నేర్పు పుస్తకాలను, పాఠశాల కరస్పాండెంట్ చిత్తా, రాజశేఖర్ రెడ్డి మరియు ప్రిన్సిపల్ చిత్తా, ప్రభావతి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో మారుమూల గ్రామమైన కలసపాడు నందు కార్పొరేట్ స్థాయిలో విద్యార్థిని విద్యార్థులకు విద్య నందించాలని సంకల్పంతో, పాఠశాల ఏర్పాటు చేశామన్నారు. ఇందులో భాగంగా మారుమూల ప్రాంతంలో ఉన్న తల్లి తండ్రి లేక ఒంటరిగా ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి స్పాన్సర్షిప్ ప్రోగ్రాం ని ఏర్పాటుచేసి, వారి భవిష్యత్తుకు పునాదులు వేశారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు చేసుకొని మంచిగా చదివి ఉన్నత ఉద్యోగాలను సంపాదించుకొని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.



## నూతన రైతు సేవా కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

**అవనిగడ్డ డిసెంబర్04 (వుదయం ప్రతినిధి):** అవనిగడ్డలో నూతన రైతు సేవా కేంద్రాన్ని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రారంభించారు. స్థానిక రెవెన్యూ హాల్ ఎదురుగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.23.94 లక్షలు, గ్రామ పంచాయతీ నిధులు రూ.4లక్షలు కలిపి ఈ భవనాన్ని నిర్మించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతి, పీఏసీఎస్ చైర్మన్ యలవర్తి నాగ మునేశ్వరరావు (చిన్నా), తహసీల్దార్ కే.నాగమల్లేశ్వర రావు, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, మండల కో-ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ బాషా, పంచాయతీరాజ్ శాఖ డీఈఈ పగడాల సురేష్ బాబు, ఏఈ బ్రహ్మానందబాబు, ఏడీఏ జయప్రద, ఏఓ శుభ హారిక, మురళీకృష్ణ, ఆయా శాఖల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## చీరలు పంపిణీ

**అవనిగడ్డ డిసెంబర్04 (వుదయం ప్రతినిధి):** దక్షిణ చిరువోలులంక గ్రామ సచివాలయం లో ఉద్యోగ విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి గ్రేడ్ - 6(డి.ఎ) డి.పద్మావతి , మాదివాడ రాము దంపతుల పెద్ద కుమారుడు అయిన మాదివాడ యోజిత్ శ్రీ సాయి పుట్టినరోజు సందర్భంగా తాను చదువుతున్న విద్యానికేతన్ ఇంగ్లీషు మీడియం హై స్కూల్ లో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకి మిఠాయిలు పంచారు ఆ తర్వాత ఆ స్కూల్లో పనిచేసే ఆయమ్మ లకు చీరలు ని అశ్వారావుపాలెం గ్రామ సర్పంచ్ మరియు విద్యానికేతన్ సంస్థల అధినేత పండ్రాజు లంకమ్మ ప్రసాద్ చేతులు మీదుగా వీటిని అందజేశారు.

## ప్రాంతీయ అభివృద్ధి కేంద్రంగా తిరుపతి ఇవ్వాలి

### ప్రత్యేక రాష్ట్రం లేదా రాజధానికి డాక్టర్ కుంచం డిమాండ్




**కడప,డిసెంబర్ 04, (వుదయం ప్రతినిధి)** ప్రాంతీయ అభివృద్ధికి కేంద్రంగా తిరుపతి తీవ్రంగా వ్యతిరేకిస్తున్న రాయలసీమ రాష్ట్ర సమితి ప్రత్యేక రాష్ట్రం లేదా రాజధాని తిరుపతి ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కు రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు కుంచం వెంకట సుబ్బారెడ్డి లేఖ రాశారన్నారు. ఆలోచనల మేరకు సమీప భవిష్యత్తులో తిరుపతి ప్రాంతం రాయలసీమ, నెల్లూరు జిల్లాల ప్రాంతీయ అభివృద్ధి కేంద్రంగా రూపుదిద్దుకోనున్నది. సీనియర్ ఐఏఎస్ అధికారి ముఖ్య పాలనాధికారిగా పనిచేసే ఆ కేంద్రంలో 9 జిల్లాల కలెక్టర్లు సభ్యులుగా వ్యవహరించనున్నారు. అన్ని రకాల భూకేటాయింపులు, కొత్త పరిశ్రమలకు రాయితీలు, ఇతర దీర్ఘకాల అభివృద్ధి ప్రణాళికల విషయంలో సర్వాధికారాలతో పని చేసే ఆ పాలనావ్యవస్థకు, ప్రాంతీయ అభివృద్ధికి వచ్చే బడ్జెట్లో ప్రత్యేక నిధుల కేటాయింపులు కూడా ఉంటాయని తెలుస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన సందర్భంగా ఏర్పాటైన శ్రీకృష్ణ కమిషన్ చేసిన ముఖ్యమైన సూచనలలో అభివృద్ధి వికేంద్రీకరణ ప్రధానమైన అంశం. ఆ తర్వాత రాష్ట్ర విభజన జరిగింది. ఆంధ్రప్రదేశ్లోని రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా ఆంధ్ర ప్రాంతాలలో చేపట్టవలసిన అభివృద్ధి పనులతో విభజన హామీల రూపకల్పన కూడా జరిగింది. గత పదేళ్ల కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం, సామరస్యం ఆధారంగా చెప్పుకోదగిన స్థాయిలో ఉన్నత విద్య, వైద్య ఆధారిత సంస్థలు ఏర్పడ్డాయి. ప్రాంతాల సమగ్రాభివృద్ధి పేరుతో 2019-2024 మధ్యకాలంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం చేసిన మూడు రాజధానుల ప్రతిపాదనకు గత ఏడాది జరిగిన ఎన్నికల్లో మద్దతు లభించలేదు. గత ఏడాది రాష్ట్రాధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ భాగస్వామి కావడంతో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం కీలకంగా వ్యవహరించే అంశానికి ప్రాధాన్యత పెరిగింది. ఈ నేపథ్యంలో మూడు రోజుల క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతి, ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల అభివృద్ధికి మూడు ప్రత్యేక జోన్లను ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటన చేశారు. తొలినుంచి విభజిత ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్న అభివృద్ధి వికేంద్రీకరణ డిమాండ్కు అనుగుణంగా ఆ ప్రకటన ఉంది. దీనినిబట్టి రాయలసీమ పరిధిలోని అనంతపురం, సత్యసాయి, కర్నూలు, నంద్యాల, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలతో పాటు నెల్లూరు జిల్లా కూడా రాయలసీమ ప్రాంతీయ అభివృద్ధి మండలి పరిధిలోనికి రానున్నది.

### 9 జిల్లాల కేంద్రంగా పనిచేసే ఈ జోన్

మొత్తం 9 జిల్లాల అభివృద్ధికి తిరుపతి కేంద్ర స్థానం కానున్నది. ఆ జోన్ కు ముఖ్య కార్య నిర్వహణాధికారి (సీఈఓ) గా సీనియర్ఐఏఎస్ అధికారి వ్యవహరించనుండగా రాయలసీమ, నెల్లూరు జిల్లాల కలెక్టర్లు అధికారిక సభ్యులుగా వ్యవహరించనున్నారు. సీమ సిఈఓగా కృష్ణబాబు ఇప్పటికే 1993 బ్యాచ్కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి, ప్రస్తుతం ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ఉన్న మొవ్వ తిరుమల కృష్ణబాబు రాయలసీమ ప్రాంతీయ అభివృద్ధి కేంద్ర సి ఈ ఓ గా నియమితులయ్యారు. అధికారిక సమాచారం ప్రకారం 9 జిల్లాల కేంద్రంగా పనిచేసే ఈ జోన్ భవిష్యత్తులో కొత్తగా ఏర్పడే పరిశ్రమలకు అనుమతులు, భూకేటాయింపులు చేయ డం నుంచి రాయలసీమ సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన దీర్ఘకాలిక ప్రణాళికల రూపకల్పన, అమలు కార్యక్రమాలలో కీలక భూమిక పోషించనున్నది. స్థానికంగా అభివృద్ధి పరంగా జరిగే అన్నిరకాల పనులపై సాధికార అజమాయిషీ కలిగివుంటుంది. పూర్తి స్థాయిలో అధికారిక వ్యవస్థగా పనిచేసినా స్థానిక ప్రజా ప్రతినిధుల సమన్వయంతో పనిచేసే వెసులుబాటు కూడా ఉంటుంది. అవసరాన్ని బట్టి ప్రజాప్రతినిధుల తరపున రాయలసీమ, నెల్లూరు జిల్లాలకు చెందిన 7 గురు మంత్రులతో పాటు ఒకరిద్దరు సీనియర్ నాయకులు జోన్ సలహా, సమన్వయ బాధ్యతలను నిర్వహించే అవకాశాలుకూడా ఉన్నాయి. అన్నిటిని మించి జోన్ ద్వారా ప్రణాళికల అమలు కోసం వచ్చే ఏడాది రాష్ట్ర బడ్జెట్లో ఇతర సాధారణ కేటాయిం పులు కాకుండా ప్రత్యేక నిధుల కేటాయింపులు కూడా ఉంటాయని కూడా తెలుస్తోంది. రాయలసీమ అభివృద్ధి జోన్ వ్యవస్థ నిర్మాణ సంబంధిత కార్యక్రమాలను త్వరగా పూర్తి చేసి 2026 సంవత్సరం ఆరంభం నుంచే అమలులోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నట్టు సమాచారం.



## దేవరపల్లి కల్వర్టు నిర్మాణ శంకుస్థాపన

**చింతూరు , డిసెంబర్ 04 వుదయం న్యూస్ :** గూడూరు పంచాయతీ పరిధిలోని దేవరపల్లి గ్రామంలో చాలాకాలంగా కొనసాగుతున్న రాకపోకల సమస్యలను నివారించేందుకు కల్వర్టు నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన నిర్వహించబడింది. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ మడవి బుజ్జి, ఎంపిటిసి సున్నం గౌరమ్మ, పీసా ఉపాధ్యక్షుడు కూర సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి గొల్లు అమృతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ దేవరపల్లి గ్రామ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న రాకపోకల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని కల్వర్టు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. నిర్మాణం పూర్తయ్యిన తరువాత గ్రామ ప్రజలకు సులభమైన రాకపోకలు లభిస్తాయని పేర్కొన్నారు.

## ఇంటి స్థలాల కోసం 16న వేలాదిగా తరలిరండి

### ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి

**కడప, డిసెంబర్ 04, (వుదయం ప్రతినిధి)** పేదలందరికీ ఇంటి స్థలాలు వచ్చేంతవరకు, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ పేదల పక్షాన పోరాడి సాధిస్తుందని, అర్హులైన వారు దరఖాస్తులను నమోదు చేసుకోవాలని, ఆర్ సి పి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి తెలిపారు. బుధవారం టూ టౌన్, మృత్యుంజయ కుంట ప్రాంతాలలో, తస్లీమ్, బాల చెన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటి స్థలాల దరఖాస్తులను నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ...నగరంలో ఇంటి స్థలాల కోసం 30, 40, సంవత్సరాల నుండి ప్రభుత్వం ఇచ్చే ఇంటి స్థలాలకు నోచుకోవడం లేదని, ఒక ఇంట్లో మూడు, నాలుగు కుటుంబాలు కలసి నివసిస్తున్నారని, ఇలాంటి వారికి ప్రభుత్వం ఇంటి స్థలాలను, నివాస గృహాలను మంజూరు చేయాలని అయన కోరారు.గత ప్రభుత్వాలు వారి వారి గొప్పల కోసం, ఎన్ని లక్షల మందికి ఇల్లులు ఇచ్చాం అని చెప్పుకోవడానికి సంఖ్య ఉపయోగపడిందే కానీ! క్షేత్రస్థాయిలో అర్హులైన వారందరికీ ఇళ్లను ఇవ్వలేకపోయారన్నారు. పేదలందరికీ ఇంటి స్థలాలు వచ్చేంతవరకు వారి పక్షాన నిలబడి పోరాటాలు నిర్వహిస్తుందని, ఈనెల 16వ తేదీన చలో కార్పోరేషన్ కార్యక్రమానికి వేలాదిగా తరలి రావాలని, ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో, చాంద్ బేగం, కరిమున్, ఆయేషా, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



వుదయం శుక్రవారం, డిసెంబర్ 5, 2025

# గంజాయి, మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

## ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈ.శ్రీరాములు, కె.శ్రీనివాసులు




**కర్నూలు డిసెంబర్ 4 వుదయం న్యూస్ ప్రతినిధి :**యువతను మత్తు పదార్థాలకు బానిసలు చేస్తూ వారి భవిష్యత్తును నిర్వీర్యం చేస్తూ సమాజంలో జరిగే అనేక రుగ్మతలకు కారణమవుతున్న గంజాయి మత్తు పదార్థాలను విక్రయించే వారిపై, రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈ శ్రీరాములు, కె శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సిఆర్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీరాములు, శ్రీనివాసులు మాట్లాడుతూ 2024 ఎన్నికలకు ముందు వైసీపీ ప్రభుత్వ హాయంలో గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలు విచ్చలవిడిగా రవాణా జరుగుతా ఉన్నాయని, దీనివల్ల రాష్ట్రంలో అనేక అరాచకాలు జరుగుతున్నాయని ఆరోపించిన కూటమి నాయకులు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే 100 రోజుల్లో గంజాయి, డ్రగ్స్, కొకైన్ లాంటి మత్తు పదార్థాలను కూకటివేలతో పెకలిస్తామని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని ప్రగల్భాల్ పలికి అధికారం చేపట్టి 18 నెలలు గడుస్తా ఉన్న ఇప్పటివరకు మత్తు పదార్థాలు నిషేధానికి కట్టుదిట్టమైన చర్యలు మరింతగా గంజాయి పెరుగుతుందని మరి కూటమి నాయకులు ఏం చేస్తున్నారని వారు ప్రశ్నించారు నెల్లూరు జిల్లాలో గంజాయి మాఫియా ఆగడాలను వ్యతిరేకిస్తున్నారని పెంచలయ్య అనే కళాకారుని చంపేయడం చూస్తా గంజాయి బ్యాచి ప్రభుత్వాన్ని కూడా లెక్కచేయడం లేదని విషయం అర్థం అవుతుందని వారు పేర్కొన్నారు గంజాయి విక్రయించేవారు ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉంటే వారి పక్షాన చేరి విచ్చలవిడిగా గంజాయి విక్రయిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయని అవునా రాష్ట్ర ముఖ్యమంత్రి హోం శాఖ మంత్రి స్పందించాలని వారు డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వం అడవులకు రక్షణగా ఉండి అడవి సంపదను కాపాడుతున్న మావోయిస్టులను డెడ్లైన్ పెట్టి డ్రోన్ల ద్వారా ప్రహార కాచి వారిని చంపుతా ఉంటే వారికి వత్తాసు పలికే రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రంలో, దేశంలో ఎక్కడ గంజాయి పండుతావుంది ఎక్కడ సరఫరా అయితా ఉందని ఎందుకు నిఘా పెట్టలేకపోతున్నారని వారు మండిపడ్డారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా నిర్లక్ష్యంగా వారి నిర్లక్ష్యాన్ని యువత ప్రశ్నించకుండా ఉండేందుకు యువతను మత్తులో మత్తు పదార్థాల రవాలను చూసి చూడనట్టు వదిలేసిందనే ఆరోపణలు వస్తున్నాయని వారి విమర్శించారు.

రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏ చిన్న మీటింగ్ జరిగిన క్షణాల్లో ఇంటెలిజెన్స్ రిపోర్ట్ ద్వారా తెలుసుకొని వారిని ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు చేయకుండా నివారించే పోలీసు వ్యవస్థ ఉన్న రాష్ట్రంలో గంజాయి సప్లై చేసే వారిని ఎందుకు అరికట్టలేకపోతున్నారని వారు విమర్శించారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడి గంజాయి డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలు సప్లై చేసే వారి పైన కఠిన చర్యలు లేనిపక్షంలో ఏఐవైఎఫ్ గా విద్యార్థులను యువకులను చైతన్యం చేసి రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. సమావేశంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు బిసన్న, నగర నాయకులు చంటి, శివ, అఖిల్ దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.




## సుపరిపాలనే ధ్యేయంగా సంక్షేమ పథకాలు అమలు

### టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్

**విజయవాడ డిసెంబర్ 4 (వుదయం ప్రతినిధి):-** ముఖ్యమంత్రి చంద్రబాబు నెతృత్వంలో కూటమి ప్రభుత్వం సూపరిపాలనే ద్యేయంగా సంక్షేమ పథకాలను నిరంతరంగా అమలుచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నదని టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ పేర్కొన్నారు. గురువారం ఉదయం 20వ డివిజన్ నెహ్రు నగర్ లో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో గద్దె క్రాంతి కుమార్ పాల్గొని ప్రజల సమస్యలను ఆలకించి వారినుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు పేద కుటుంబాల భవిష్యత్తును మార్చే శక్తిగా నిలుస్తున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ సూచించనలు మేరకు తూర్పు నియోజకవర్గంలో సూపర్ సిక్స్ పథకాల అమలుకు ఎక్కడా ఆటంకం లేకుండా ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు కృషి చేస్తున్నారన్నారు. పేద ప్రజలకు భరోసా ఇవ్వడం ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగా ప్రతి పథకం పారదర్శకంగా అమలు అవుతుందన్నారు. ప్రజా సమస్యలు ప్రభుత్వానికి చేరవేసే కీలక వేదికగా ప్రజా దర్బార్ నిలుస్తుందని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇల్లు నిర్మాణం, విద్య, వైద్య సేవలు వంటి ప్రతి రంగంలో కూటమి ప్రభుత్వం ప్రజల పక్షాన నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి పేదవాడి జీవన ప్రమాణాలు మెరుగుపడే వరకు సంక్షేమం ఆగదని స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన సేవలు సమయానికి అందించడానికి పార్టీ శ్రేణులు ఎల్లప్పుడూ ముందుంటారని చెప్పారు. ప్రతి ఒక్కరి సమస్యను వ్యక్తిగత సమస్యగా తీసుకుని పరిష్కరించడమే తమ ధ్యేయమని గద్దె క్రాంతి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ వందలాదిగా పాల్గొని తమకున్న ఇంటి, పెన్షన్, డ్రైనేజ్, వాటర్ సమస్యలు పరిష్కరించుకోవడం కోసం అర్జీలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో గల్లా శ్రీను, గుద్దటి జయ కుమార్, వాసా పల్లపురాజు, కొడాలి సాయిబాబు, రాజమహంతి రమాదేవి, బండారు కుమారి, గల్లా సుబ్బారావు, లక్ష్మి, సాతకాలి, వన్నెంరెడ్డి రాధా, గజ్జె రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## చెక్ డ్యాం కట్టడంతో దారి జలదిగ్బంధం

### రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న గిరిజనులు

**ఆత్మకూరు రూరల్ అనంతసాగరం డిసెంబర్ 4 వుదయం ప్రతినిధి** అనంతసాగరం మండల కేంద్రంలో ఉన్న గిరిజన కాలని నందు వంక మధ్యలో చెక్ డ్యామ్ కట్టడం వలన వంక లో వర్షపు వెళ్ళకపోవడంతో వంక అవలత వారు ఇవతలికి రాలేక ఇబ్బందులు పడుతున్నారు.చెక్ డ్యామ్ తొలగించాలని గిరిజనులు అనేక మార్లు మండల అధికార్లకు, ఇరిగేషన్ శాఖ ఏఈ గారి కి విన్నవించడం జరిగింది.అధికారులు స్పందించలేదు.వంకలో నీళ్లు నిలబడి ఉండటం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది.చెక్ డ్యామ్ తొలిగించకపోతే పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన, పోరాటాలు నిర్వహించడానికి సిపిఎం పార్టీ కార్యక్రమం తీసుకుంటుందని అధికారులకు తెలియజేయడం జరుగుతున్నది. త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని సిపిఎం పార్టీ అనంతసాగరం మండల కమిటి డిమాండ్ చేస్తున్నది.

## విద్యాశాఖ మంత్రి లోకేష్ ఇప్పటికైనా కళ్లు తెరవాలి

### వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పలపాటి యోబు



**జమ్మలమడుగు, డిసెంబర్ 04, (వుదయం ప్రతినిధి)** కూటమి ప్రభుత్వంలో రోజురోజుకు గవర్నమెంట్ స్కూళ్లు, మూతపడే స్థాయికి రోజురోజుకు సూచనలు మెండుగా కనిపిస్తున్నాయి. దానికి కారణం మీరు విద్యా వ్యవస్థలో అవలంబించే ద్వంద వైఖరి ప్రైవేటు స్కూళ్లకు మీ మంత్రివర్గంలో పని చేసేటటువంటి కొందరు కార్పొరేట్ స్కూల్ లకు విద్యాసంస్థలకు మేలు చేసేలా నిర్ణయాలు తీసుకుంటూ పోతున్నారు. గవర్నమెంట్ స్కూలుకు అన్యాయం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసినటువంటి నాడు నేడు సంబంధించి విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైనటువంటి మార్పులు రావడం జరిగింది.ఆ మార్పులను మీరు ఓర్చుకోలేక కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పిల్లలకు సంబంధించినటువంటి మధ్యాహ్న భోజన విషయంలో మెనూ అయితేనేమి వారికి సంబంధించినటువంటి సాంఘిక సంక్షేమ హాస్టల్లో వసతులు అయితే నేమి రాను రాను పడిపోతూ వస్తున్నాయి అని అన్నారు. వీటికి అన్నిటికీ కారణం విద్యా వ్యవస్థపై సరియైనటువంటి ప్రణాళిక లేకపోవడమే మరి ముఖ్యంగా ఈ మధ్య వ్యక్తిగత పబ్లిసిటీకి ఉన్నటువంటి మోజు విద్యా వ్యవస్థల తనిఖీలపై చూపడం లేదు అని ధ్వజమెత్తారు. గత రోజులలో పిఠాపురం నియోజకవర్గంలో గవర్నమెంట్ స్కూల్ లలో దళితుల విద్యార్థులు పట్ల వివక్షత చూపడమే సిగ్గుచేటు అన్నారు.ఇటువంటి టీచర్లపై ఇంకా మీరు స్పందించకపోవడం మరీ విడ్డూరంగా ఉంది లోకేష్ ఇప్పటికైనా కళ్లు తెరిచి భావి తరాలకు బంగారు బాటలు వేయవలసినటువంటి విద్యా వ్యవస్థ పై ద్వంద నీతిని మానుకొని స్వచ్ఛందంగా సేవ చేయండి అన్నారు. ఆ విద్యార్థులను మాట్లాడినటువంటి టీచర్లపై కూడా మీరు వెంటనే చర్య తీసుకుని ఇటువంటివి పునరావృతం కాకుండా విద్యాశాఖ మంత్రిగా చూసుకోవలసినటువంటి బాధ్యత మీదే అని హెచ్చరించారు. లేనిపక్షంలో ఇలాగే కొనసాగుతూ పోతే మీ కూటమి ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవు అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి ఉప్పలపాటి యోబు హెచ్చరించారు.

## హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం

**కర్నూలు డిసెంబర్ 4 వుదయం న్యూస్ ప్రతినిధి :**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూలు పోలీసు అధికారులు, సిబ్బంది ఆయా పోలీసు స్టేషన్ల పరిధులలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయడం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విస్తృతంగా హెల్మెట్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో తలకు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచిస్తున్నారు. హెల్మెట్ కొని తెచ్చుకుని ధరించి వాహనం నడిపే విధంగా అవగాహన చేస్తున్నారు. తప్పనిసరి పరిస్థితులలో జరిమానా విధిస్తున్నారు. రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధారణ చేయకపోవడం వలననే ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయని, తమ విలువైన ప్రాణాలు కాపాడు కోవడానికి హెల్మెట్ చాలా అవసరమని, ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని తెలియ జేస్తూ పోలీసులు అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. హెల్మెట్ ధరించి ప్రయాణం చేస్తే సురక్షితమని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని తెలియజేస్తున్నారు.





## సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### రాష్ట్ర దేవాదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి

**ఆత్మకూరు డిసెంబర్ 4 వుదయం ప్రతినిధి** ఆత్మకూరు పట్టణంలో తాత్కాలిక డి.డి.ఓ కార్యాలయాన్ని రాష్ట్ర దేవాదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి ప్రారంభించారు. రాష్ట్రంలోని 77 డివిజనల్ నూతన డి.డి.ఓ కార్యాలయాను చిత్తూరు జిల్లా నుండి వర్చువల్ గా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రారంభించి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు మంత్రి ఆనం హాజరయ్యారు. అనంతరం నూతన గృహ నిర్మాణాలు కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి గృహ నిర్మాణ పట్టాలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా దరఖాస్తు చేసుకున్న 251 మంది అర్హులకు 6.27 కోట్లరూపాయల నిధులు విడుదల చేసి పట్టాలు మంజూరు చేశామని వివరించారు. నిరుపేదల సొంతింటి కల కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. గడిచిన సంవత్సరం కాలం లో రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతమైందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి చేపట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలు విజయవంతం అయ్యాయని తెలియజేశారు. గత ప్రభుత్వంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పెండింగ్లో ఉన్న కోట్ల రూపాయలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బకాయిలను విడుదల చేసి ఘనతను చాటుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డి.ఈ, ఏ .ఈ లు ఆత్మకూరు మండల అధ్యక్షుడు కేత వేణుగోపాల్ రెడ్డి, టిడిపి నియోజకవర్గ నాయకులు పట్టణ నాయకులు చంద్రారెడ్డి, పిడికిలి వెంకటేశ్వర్లు, ఇంటి పట్టాలు పొందిన లబ్ధిదారులు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆసుపత్రిని సొసైటీ కమిటీలతో అభివృద్ధి చేసుకోవాలి

**ఆత్మకూర్ డిసెంబర్ 4 వుదయం ప్రతినిధి** మన ప్రియతమ నాయకులు ఆనం రామనారాయణ రెడ్డి ఈ ప్రాంత ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ఒకవేళ అనారోగ్యం వస్తె ఇక్కడి పేద ప్రజలుకు కూడా కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించాలనే ఆలోచనతో ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి స్థాపించారని ఆత్మకూరు జిల్లా ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ చైర్మన్ రిటైర్డ్ హెడ్ మాస్టర్ శ్రీరాములు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి పార్టీ నియోజకవర్గ నాయకులు మండల కన్వీనర్లు. ఆసుపత్రి సేవలు గురించి తెలుసుకొని , సలహాలు సూచనలు ఇవ్వాలని ప్రతి మండలానికి , మున్సిపాలిటీకి ఒక హెల్త్ గ్రూపు పెట్టీ అందరినీ అందులో చేరమని కోరుతున్నాను. ప్రస్తుతం 150 పడకల స్థాయి నుంచి 250 పడకల ఆసుపత్రి వరకు పెంపొందించుకుని మరిన్ని సేవలు పొందాలని ,రావాలని మరింత మంది డాక్టర్స్ రావాలని స్థానికులకు కూడా ఉద్యోగ అవకాశాలు రావాలనే తలంపుతో. గ్రూపులు పెట్టీ ఆయా మండలాల బాధ్యులు ప్రజలను చేర్చి ఆసుపత్రి సేవలు అందేలా చూడాలని కోరుతున్నాను అని ముఖ్యంగా మండల కన్వీనర్లు ఆ వైపు దృష్టి సారించాలని విన్నవించుకుంటున్నానని ఆయన తెలియజేశారు.




## అపర చాణక్యుడు కొనిజేటి రోశయ్య

**కర్నూలు డిసెంబర్ 4 వుదయం న్యూస్ ప్రతినిధి:** అపర చాణక్యుడు కొనిజేటి రోశయ్య గారని సిటి కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష అభిప్రాయపడ్డారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మాజీ ముఖ్యమంత్రి వర్యులు, మాజీ గవర్నర్ స్వర్గీయ కొణిజేటి రోశయ్య నాలుగవ వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిలానీ భాష మాట్లాడుతూ రోశయ్య 1933 జూలై 4న జన్మించారని అంచెలంచెలుగా ఎదిగి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా, రాష్ట్ర మంత్రిగా, కాంగ్రెస్ ప్రభుత్వాలలో కీలకమైన ఆర్థిక శాఖ మంత్రిగా 15 సార్లు బడ్జెట్ ను ప్రవేశ పెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందని రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను సునాయాసంగా గట్టెక్కించిన మేధావి రోశయ్య గారని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ మెంబర్ ఎం సుధాకర్ బాబు మాట్లాడుతూ ప్రతిపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలకు రోశయ్య చమత్కారంతో సమాధానాలు చెప్పేవారని, 2009లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రమాదంలో మరణించినప్పుడు ఆపధర్మ ముఖ్యమంత్రిగా పని చేశారని, 2019 సంవత్సరం తమిళనాడు గవర్నర్ గా పనిచేశారని అనంతరం 2021 డిసెంబర్ 4న రోశయ్య మరణించారని ఆయన సేవలను కొనియాడారు. ముందుగా పార్టీ కార్యాలయంలో రోశయ్య చిత్రపటమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి బాషా, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్ సి బజారన్న, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, రాష్ట్ర కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐఎన్టీయూసీ సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, మైనార్టీ సెల్ సెక్రెటరీ వసిభాష, కాంగ్రెస్ నాయకులు, బి సుబ్రహ్మణ్యం, డబ్ల్యు సత్యరాజు, మాలిక్ భాష, కేశవ రెడ్డి, అతిఫ్ ఆలీఖాన్, సలీం పాల్గొన్నారు.



## గిరిజన గ్రామాల్లో క్రిస్మస్ ఆనందాన్ని పంచిన ఎడ్వర్డ్

**ఆత్మకూరు డిసెంబరు 4 వుదయం ప్రతినిధి** ఆత్మకూరు క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ చైర్మన్ ఎడ్వర్డ్ దగదర్తి మండలం చెన్నూరు కట్టుబడి కాలనీ మరియు బాడుగులపాడు పరిసర ప్రాంతాల్లోని గిరిజన కాలనీలలో నివసిస్తున్న పేద, నిరుపేద చిన్నారులకు క్రిస్మస్ గిఫ్ట్ బాక్స్‌లను చేసారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా పి. ఎడ్వర్డ్ హాజరై స్వయంగా చిన్నారులకు గిఫ్ట్ బాక్సులు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ ఎడ్వర్డ్ మాట్లాడుతూ.. ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ సమాజ సేవలో నిస్వార్థంగా పని చేస్తూ, గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల్లో పేద ప్రజల సంక్షేమానికి అంకితభావంతో సేవలు అందిస్తోంది. ప్రతి సంవత్సరం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని చిన్నారుల ముఖాల్లో ఆనందం నింపేందుకు ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఫౌండేషన్ ప్రత్యేకతని సంస్థ సేవలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలకు బిస్కెట్లు, చాక్లెట్లు, బొమ్మలు, ఆట వస్తువులు అవసరమైన ఉపయోగిత సామగ్రితో కూడిన క్రిస్మస్ గిఫ్ట్ బాక్స్లు అందజేశారు. బహుమతులు అందుకున్న చిన్నారులు హర్షోత్సాహాలతో ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాస్టర్ జాషువా డానియల్, పాస్టర్ మార్కు, పాస్టర్ ఇస్సాకు, పాస్టర్ ఇమ్మానియేల్, బ్రదర్ డ్యానీ బాబు, బ్రదర్ రవి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

## నల్లవాగు పై పెరిగిన నీటి ప్రవాహం

### 200 ఎకరాల్లో నీట మునిగిన నారుమళ్లు

### ప్రభుత్వమేనష్ట పరిహారం ఇవ్వాలి రైతులు



**ఆత్మకూరు రూరల్ చేజర్ల డిసెంబర్ 4వ తేదీ వుదయం ప్రతినిధి** దిత్వా తుఫాను ప్రభావంతో చేజర్ల మండలం లో గత ఆరు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని యనమదల గ్రామ సమీపంలోని నల్లవాగు పై నీటి ప్రవాహం పెరిగింది.దీంతో వాగు సమీపంలోని యనమదల, ఎర్రబల్లి, టి .కే.పాడు గ్రామ రైతులకు చెందిన సుమారు 200 ఎకరాల్లో నారుమళ్లు నీట మునిగాయి. నాట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్న సమయంలో నారుమళ్లు మునిగిపోవడంతో రైతులు వాపోతున్నారు.వాగుకు రెండు వైపులా ఉన్న పొలాల్లోకి నీరు ప్రవేశించాయి. దీంతో నారుమళ్లు దెబ్బతింటాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. నీట మునిగిన నారుమళ్ళకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని ఆ గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. కాగా ఈ వాగు పొంగి ప్రవహిస్తున్న కారణంగా తూర్పు కంభంపాడు, యనమదల, కోటి తీర్థం, బిల్లుపాడు, కాకివాయి గ్రామాల కు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.




## వరద బాధితులను పరామర్శించిన మర్రిపాడు తహసిల్దార్

**ఆత్మకుర్ రూరల్ మర్రిపాడు డిసెంబర్ 4 వుదయం ప్రతినిధి** మర్రిపాడు మండలం లోని పొంగూరు గ్రామంలో వరద బాదితుల ను పరామర్శించిన తహశీల్దార్ అనిల్ కుమార్ యాదవ్ వరధ వలన ఏలాంటి ఇబ్బందులు పడకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. గిరిజనులు కు ఏ సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకు రావలెను అన్నారు. మీకు ఆధార్ కార్థులు ,రేషన్ కార్థులు, తదితర సమస్యలపై విచారణ చేపట్టారు.మరియు వీఆర్వో , గ్రామ వైస్ ప్రెసిడెంట్ ఏలూరు శివప్రసాద్, ఎంపీటీసీ సబ్యులు పార్లపల్లి చిన కోండరెడ్డి , టిడిపి పార్టీ నాయకులు ఏలూరు రమణయ్య, ఏలూరు రామ చంద్రయ్య, వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు,పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం




**కర్నూలు డిసెంబర్ 4 వుదయం న్యూస్ ప్రతినిధి:** రాష్ట్రస్థాయి కార్యక్రమం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్యఅతిథిగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్యమంత్రివర్యులు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు ఏడు వరాల జల్లులు కురిపించడం జరిగింది అనేక సంవత్సరాలుగా విభిన్న ప్రతిభవంతుల ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విభిన్న ప్రతిభావంతులు పోటీ చేయదలుచుకున్న వారు ఎక్కడ ఉంటే అక్కడ విభిన్న ప్రతిభవంతులు పాల్గొనేతట్టుగా అవకాశం కల్పించడం అదే విధంగా ఓడిపోతే కో ఆప్షన్ మెంబర్గా అవకాశం కల్పించడం అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా విభిన్న ప్రతిభవంతులకు ఉచిత బస్సు సౌకర్యం ఇండ్ల నిర్మాణాల్లో విభిన్న ప్రతిభవంతులకు గ్రౌండ్ ఫ్లోర్లో విభిన్న ప్రతిభావంతులకు కల్పించడం ఆర్థికంగా ఉపాధి కోసం ఎస్సీ ఎస్టీ బీసీలు మైనార్టీల మాదిరిగా విభిన్న ప్రతిభవంతులకు సబ్సిడీతో కూడిన రుణాలు ఇప్పించడం రాజధానిలో విభిన్న ప్రతిభవంతుల భవనం నిర్మాణం అదే రాజధానిలో వినికిడి కలిగిన విభిన్న ప్రతిభవంతులకు కోసం ఇంటర్మీడియట్ డిగ్రీ కళాశాల ప్రత్యేక వసతులతో నిర్మించడం మొదలగు వరాలు విభిన్న ప్రతిభవంతుల ప్రకటించినందుకు ఈరోజు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభవంతుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లప్ప అధ్యక్షతన విభిన్న ప్రతిభావంతులు కూటమి నాయకులకు ముఖ్యంగా గౌరవం ముఖ్యమంత్రి విభిన్న ప్రతిభవంతుల పక్షపాతి నారా చంద్రబాబు నాయుడు పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎల్లప్ప మాట్లాడుతూ లేనివిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విభిన్న ప్రతిభావంతులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం వల్ల రాష్ట్రంలోని విభిన్న ప్రతిభావంతులు అన్ని రంగాల్లో రాణించమంత పాటు కుటుంబంలోన సమాజంలోన విభిన్న ప్రతిభవంతులు గర్వంగా జీవించడానికి ఎంతో దోహదపడతాయని అందుకు ముఖ్యమంత్రి కూటమి నాయకులకు ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమనందు తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభవంతుల విభాగం జిల్లా అధ్యక్షులు మద్దిలేటి ప్రధాన కార్యదర్శి మక్బూల్ బాషా జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సురేష్ నాయుడు నగర కమిటీ అధ్యక్షులు భగవంతుడు కోడుమూరు మండల అధ్యక్షులు రాజశేఖర్ జిల్లా ఉపాధ్యక్షులు పద్మావతి సహాయ కార్యదర్శి పుల్లన్న తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభవంతుల విభాగం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రస్వామి జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం ఎగ్జిక్యూటివ్ నెంబర్ పెద్దరాజు కార్యనిర్వహ కార్యదర్శి పోల్కల్ సురేష్ ఎగ్జిక్యూటివ్ నెంబరు మద్దమ్మ వెంకటేశ్వర్లు నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభవంతుల విభాగం జిల్లా ఉపాధ్యక్షులు అమలాపురం శ్రీనివాసులు జిల్లా వికలాంగుల ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి కే కృష్ణుడు మొదలగు వారు పాల్గొని ఈ కార్యక్రమంలో విజయవంతం చేయడం జరిగింది అని ఎల్లప్ప ఈ సందర్భంగా తెలియజేశారు.

# మైక్రోవేవ్ ఓవెన్‌లో ఫుడ్ వేడి చేస్తున్నారా?



మైక్రోవేవ్ ఓవెన్ ఇప్పుడు ప్రతి ఇంటా ఉండే అనివార్య గాడ్జెట్ అయిపోయింది. 2–3 నిమిషాల్లో ఆహారం వేడెక్కించేయడం, రీహీట్ చేయడం చాలా సులువు. కానీ అన్నీ ఆహార పదార్థాలూ మైక్రోవేవ్ ఫ్రెండ్లీ కావు. మైక్రోవేవ్ ఓవెన్ ఇప్పుడు ప్రతి ఇంటా ఉండే అనివార్య గాడ్జెట్ అయిపోయింది. 2–3 నిమిషాల్లో ఆహారం వేడెక్కించేయడం, రీహీట్ చేయడం చాలా సులువు. కానీ అన్నీ ఆహార పదార్థాలూ మైక్రోవేవ్ ఫ్రెండ్లీ కావు. కొన్ని ఆహారాలు వేడి చేస్తే పోషకాలు నాశనం అవుతాయి, కొన్ని విషపూరితం అవుతాయి, మరి కొన్ని పేలి మైక్రోవేవ్‌నే డ్యామేజ్ చేస్తాయి. మైక్రోవేవ్ ఓవెన్ టైమ్ సేవ్ చేస్తుంది కానీ, కొన్ని రకాల ఆహారాన్ని విషపూరితం చేసి ఆరోగ్యాన్ని పాడుచేస్తుంది. ఎట్టిపరిస్థితుల్లో మైక్రోవేవ్? పచ్చి గుడ్లు (షెల్‌తో) ఓవెన్?లో పెట్టకూడదు. వేడికి వీటిలో ఒత్తిడి పేరుకుపోయి పేలిపోతాయి, డోర్ తెరిచినప్పుడు ముఖానికి తగులుతుంది. పెంకు తీసిన ఉడకబెట్టిన గుడ్లు కూడా కొన్నిసార్లు పేలుతాయి, ముందు చిన్నగా కోసి వేడి చేయండి. తల్లి పాలను మైక్రోవేవ్‌లో పెట్టకూడదు. వీటిలోని విలువైన యాంటీబాడీలు, విటమిన్స్ నాశనం అవుతాయి. గోరువెచ్చని నీళ్లలో బాటిల్ పెట్టి వేడి చేయాలి. అల్యూమినియం ఫాయిల్, ఏదైనా మెటల్ పాత్రలను మైక్రోవేవ్‌లో పెడితే స్పార్క్స్ వచ్చి అగ్ని ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. బిపిఎ ఉన్న ప్లాస్టిక్ కంటైనర్లు వేడితో హానికర కెమికల్స్ ఆహారంలోకి కలుస్తాయి. బంగారు,వెండి డిజైన్ ఉన్న చైనా ప్లేట్లలో మెటల్ పూత వల్ల స్పార్క్స్ వస్తాయి, అగ్ని ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది. ఎర్ర మిర్చి, మిరియాల పొడి (ఎక్కువ మొత్తంలో) పెడితే ఆవిరై కళ్లు, ముక్కు మండుతాయి. ద్రాక్ష, బ్లూబెర్రీస్ లాంటి చిన్న పండ్లు పెట్టడం వల్ల ప్లాస్మా ఏర్పడి ఫైర్ బాల్స్ వచ్చే ఛాన్స్ ఉంది. బ్రొకోలి వేడి చేయడం వల్ల యాంటీఆక్సిడెంట్స్ నాశనం అవుతాయి. ఉడికించి తినడం మంచిది.కరివేపాకు, జీలకర్ర పోపు ఉన్న కూరలు పెడితే నూనె చిటపటలాడి ఓవెన్ గోడలు మురికిగా అవుతాయి. పెద్ద ముక్కలుగా కోసిన ఫ్రోజెన్ మాంసం పెట్టడం వల్ల బయట వేడిగా, లోపల గడ్డకట్టి బ్యాక్టీరియా పెరుగుతుంది. స్టైరోఫోమ్ కప్పులు, ప్లేట్లు పెడితే లోపలి రసాయన పొర కరిగి క్యాన్సర్ కారక కెమికల్స్ ఆహారంలో కలుస్తాయి.

# సర్వరోగ నివారిణి డ్రాగన్ ఫ్రూట్!



డ్రాగన్ ఫ్రూట్.. ఇది విభిన్నమైన పండు. ఆరోగ్య ప్రయోజనాలు మాత్రం పుష్కలంగా ఉన్నాయి. పోతే, డ్రాగన్ ఫ్రూట్ డయాబెటిస్ రోగులకు కూడా మంచిదని నిపుణులు చెబుతున్నారు. డ్రాగన్ ఫ్రూట్‌కు గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల, రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. డ్రాగన్ ఫ్రూట్.. ఇది విభిన్నమైన పండు. ఆరోగ్య ప్రయోజనాలు మాత్రం పుష్కలంగా ఉన్నాయి. శరీరానికి అవసరమైన పోషకాలు, ఖనిజాలు సమృద్ధిగా నిండి ఉంటాయి. రోజుకో పండు తినటం వల్ల రోజంతా శక్తివంతంగా, ఉత్సాహంగా ఉంటారు. యాక్టివ్‌గా పనిచేస్తారు.

డ్రాగన్ ఫ్రూట్ లో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నీరు – డైటరీ ఫైబర్ అధికంగా వున్న డ్రాగన్ ఫ్రూట్ మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఐరన్ పుష్కలంగా ఉండి రక్తహీనతను తగ్గిస్తుంది. విటమిన్ సీ, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. డ్రాగన్ ఫ్రూట్ తినడం ఆరోగ్యానికి మంచిది. ఇందులో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు ఉండటం వల్ల రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యానికి మంచిది. డ్రాగన్ ఫ్రూట్‌లోని భాస్వరం, మెగ్నీషియం దృఢమైన ఎముకలు, దంతాల నిర్మాణానికి సహాయపడుతుంది. డ్రాగన్ ఫ్రూట్‌లో ఫైబర్ ఎక్కువగా వుంటుంది. కనుక ఇది బరువు తగ్గడానికి కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. డ్రాగన్ ఫ్రూట్ తినడం వల ఉచిత ఆర్గానిక్ ఫైబర్ లభిస్తుంది. ఇది బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. ఇకపోతే, డ్రాగన్ ఫ్రూట్ డయాబెటిస్ రోగులకు కూడా మంచిదని నిపుణులు చెబుతున్నారు. డ్రాగన్ ఫ్రూట్‌కు గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల, రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. డ్రాగన్ ఫ్రూట్‌లో ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల దయాబెటిస్ రోగులకు మంచి ఎంపిక. డ్రాగ న్ ఫ్రూట్‌లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్క లంగా ఉంటాయి.డ్రాగన్ ఫ్రూట్‌లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. దీంతో వయస్సు మీద పడే వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. అలాగే డ్రాగన్ ఫ్రూట్‌లో ఉండేయాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని సంరక్షిస్తాయి. పర్యావరణ కాలుష్యం వల్ల చర్మానికి జరిగే నష్టాన్ని నివారిస్తాయి.

# గంటకి ఓసారి 5 నిమిషాలు నడిస్తే.. అనారోగ్యం ఇక ఖతం

ఉదయం లేచి 45 నిమిషాల నుండి గంట పాటు వేగంగా నడవడం ఉత్తమ మార్గం. కానీ నేటి బిజీ జీవనశైలిలో, ఎవరూ దీని కోసం ఒక గంట సమయం కేటాయించలేరు. కాబట్టి మనం నడవడం మానేస్తాము. అప్పుడు మనం రోజంతా ఒకే చోట కూర్చుని ఆఫీసులో పని చేస్తాము. ఈ విషయాలు శారీరక ఆరోగ్యాన్ని చాలా చాలా చెడుగా ప్రభావితం చేస్తాయి. ప్రతి గంటకు 5 నిమిషాలు ఎందుకు నడవాలి? మనం రోజంతా ఒకే చోట కూర్చుని పని చేస్తాము. అలా జరిగినప్పుడు, కాళ్ళ కండరాలు బిగుతుగా మారుతాయి. వాటికి వశ్యత ఉండదు. ఇది ఇన్సులిన్ నిరోధకత ఉన్నవారికి పరిస్థితిని మరింత దిగజారుస్తుంది. ఈ ఐదు నిమిషాల నడక మీకు సరళంగా, ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడుతుంది. ఉద్యోగాల మధ్య గంటకు ఒకసారి ఐదు నిమిషాల నడకకు సమయం లేదని చెప్పే వారు ఎవరూ లేరు. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది: మీరు గంటల తరబడి లేదా రోజంతా ఒకే చోట కూర్చున్నప్పుడు, మీ నడుము దిగువ భాగంలో, ముఖ్యంగా మీ మోకాళ్ల క్రింద రక్తం పేరుకుపోతుంది, దీని వలన మీ రక్త ప్రవాహం నెమ్మదిస్తుంది. ప్రతి గంటకు 5 నిమిషాలు లేచి నడవడం వల్ల మీ నడుము దిగువ భాగంలో రక్త ప్రవాహం పెరుగుతుంది , ఇది మీ గుండెకు తీసుకెళ్లే ఆక్సిజన్ మొత్తాన్ని పెంచుతుంది. శరీరానికి శక్తి అందుతుంది: ఒకే చోట ఎక్కువసేపు కూర్చునే వ్యక్తులు కొంచెం బద్ధకంగా ఉంటారు. వారు శారీరకంగా అలసిపోతారు. ఏదో ఒక సమయంలో, వారు తమ పనిపై దృష్టి పెట్టలేరు. పరధ్యానంలో మరియు నీరసంగా ఉంటారు. దీనికి ప్రధాన కారణం శరీర శక్తి తగ్గుతుంది. కానీ మధ్యలో ఐదు నిమిషాలు లేచి నడవడం ద్వారా, మీ మనస్సు కూడా ఉల్లాసంగా ఉంటుంది. శారీరక కదలిక, శక్తి స్థాయిలు ఉత్తేజితమవుతాయి. మీరు తక్షణ శక్తిని పొందుతారు. నడక



ఇన్సులిన్ నిరోధకతను సరిచేస్తుంది: మధుమేహ వ్యాధిగ్రస్తులకు, కాళ్ళ కండరాల కదలిక ఇన్సులిన్ స్రావాన్ని, దాని వ్యయాన్ని నియంత్రిస్తుంది. మీరు రోజంతా ఒకే చోట కూర్చున్నప్పుడు, మీ రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. మీ బరువు కూడా పెరుగుతుంది. ఇటీవల, వైద్యులు అటువంటి సమస్యలను కొంతవరకు నియంత్రించడానికి తిన్న తర్వాత పది నిమిషాలు నడవాలని మీకు సలహా ఇస్తున్నారు. ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడానికి సహాయపడుతుంది. ఇది ఇన్సులిన్ సున్నితత్వాన్ని పెంచుతుంది. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు మాత్రమే కాకుండా ప్రీ–డయాబెటిక్స్‌కు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. మీ బొడ్డు కుంగిపోకుండా ఉండటానికి ఐదు నిమిషాల నడక: ముఖ్యంగా పొత్తి కడుపులో ఊబకాయం, మద్యం సేవించేవారిలో, కొలెస్ట్రాల్ సమస్యలు ఉన్నవారిలో, రోజంతా ఒకే చోట పనిచేసేవారిలో ఎక్కువగా కనిపిస్తుంది. దీనికి ప్రధాన కారణం జీవక్రియ చాలా నెమ్మదిగా ఉంటుంది మీరు జీవక్రియను ప్రేరేపించాలనుకుంటే, కేలరీలను బర్న్ చేయాలనుకుంటే, శారీరక శ్రమ చాలా ముఖ్యం.మీరు ఉదయం, సాయంత్రం ఎంత నడిచినా, ప్రతి గంట తర్వాత లేదా భోజనం తర్వాత ఒక చిన్న నడక తీసుకోవడం వల్ల మీ శరీరంలో పెద్ద తేడా ఉంటుంది. మీరు తిన్న తర్వాత మీ సీటులో కూర్చుంటే, అది బొడ్డు నొప్పికి కారణమవుతుంది. మీరు దానిని నివారించాలనుకుంటే, మీరు అప్పుడప్పుడు లేచి ఐదు నిమిషాలు చిన్న నడకకు వెళ్ళవచ్చు.

# నల్లగా ఉన్న ఈ ఆహారాలు.. ఆరోగ్యానికి దివ్యఔషధాలు..

చాలా మంది ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండటానికి పండ్లు, కూరగాయలను తీసుకుంటారు. అయితే.. తీసుకునే ఆహారం సరైన క్రమంలో తీసుకోవడం చాలా మంచిది. ఆరోగ్యంగా ఉండటానికి బ్లాక్ ఫుడ్స్ కూడా ఎంతగానో సహాయపడతాయి. అయితే ఆరోగ్యాన్ని కాపాడే కొన్ని బ్లాక్ ఫుడ్స్ ఏంటో ఇప్పుడు తెలిసుకుందాం. మీరు ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండాలంటే ఇవి కూడా ట్రై చెయ్యండి. నల్ల అత్తిపండ్లు: అంజీర్ తీపిగా ఉంటుంది. కానీ అందులో చక్కెర పరిమాణం చాలా తక్కువగా ఉంటుంది. ప్రోటీన్, ఫైబర్ వంటి పోషకాలు అధికంగా ఉండే నల్ల అత్తి పండ్లను తినాలని వైద్యులు కూడా సూచిస్తారు. మీరు ప్రతిరోజూ రెండు నల్ల అత్తి పండ్లను రాత్రి నానబెట్టి, ఉదయం పరగడుపున తింటే చాలా మంచిది. నల్ల వెల్లుల్లి: బ్లాక్ వెల్లుల్లి రుచిని పెంచడమే కాకుండా ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. దీంతోపాటు ఈ వెల్లుల్లి గుండెకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది యాంటీ బాక్టీరియల్, క్రిమినాశక లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది అనేక ఇతర వ్యాధుల నుండి మనల్ని సురక్షితంగా ఉంచుతుంది. మినుములు: ప్రోటీన్ లోపాన్ని అధిగమించడానికి మినుములు తీసుకోవడం మంచిది. వీటిలో కార్బోహైడ్రేట్లు, విటమిన్ దీ6, పొటాషియం, కాల్షియం ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. మినుములు తినడం వల్ల గుండెతో పాటు నాడీ వ్యవస్థకు కూడా మేలు కలుగుతుంది. నల్ల ఎండుద్రాక్ష: ఎండుద్రాక్షల్లో ప్రోటీన్, పిండి పదార్థాలు, ఫైబర్, చక్కెర, కాల్షియం, సోడియం, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్ మరియు విటమిన్ సి వంటి అనేక పోషకాలు ఇందులో పుష్కలంగా లభిస్తాయి. ద్రాక్షలు గుండె, బిపి, ఎముకలు, ఉదరం, జుట్టు, చర్మానికి, రక్తహీనతకు కూడా ఇది మేలు చేస్తుంది. బ్లాక్ రైస్: చాలా మంది వైట్ రైస్ తింటారు. కానీ మీరు ఎప్పుడైనా బ్లాక్ రైస్ గురించి విన్నారా.. వీటిలో పీచు, ప్రొటీన్‌తో పాటు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. బ్లాక్ రైస్ ఒత్తిడిని తగ్గిస్తుంది. బ్లాక్ రైస్‌ను ఆహారంలో భాగం చేసుకోవడం చాలా మంచిది.



# శీతాకాలంలో ఆరోగ్యంగా ఉండాలా?

శీతాకాలంలో మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే శీతాకాలంలో అనారోగ్యానికి గురయ్యే అవకాశం చాలా ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా ఈ కాలంలో ఆహారంపై అధిక శ్రద్ధ తీసుకోవడం చాలా అవసరం. శీతాకాలంలో మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే శీతాకాలంలో అనారోగ్యానికి గురయ్యే అవకాశం చాలా ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా ఈ కాలంలో ఆహారంపై అధిక శ్రద్ధ తీసుకోవడం చాలా అవసరం. శీతాకాలంలో ఆరోగ్యంగా ఉండటానికి ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో దానిమ్మ రసం తాగాలని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. దానిమ్మ రసం తాగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు నయం అవుతాయట. ఖాళీ కడుపుతో దానిమ్మ రసం తాగితే మీ రోగనిరోధక శక్తి బలపడుతుంది. మీకు ఏవైనా జీర్ణ సమస్యలు ఉంటే, అవి కూడా పరిష్కరించబడతాయి. బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్నట్లయితే దానిమ్మ జ్యూస్ తాగడం మంచిది. ఎందుకంటే దానిమ్మ రసం బరువు తగ్గడానికి ప్రయోజనకరంగా ఉంటుంది. దానిమ్మ జ్యూస్ ఆరోగ్యానికి మంచిది. అయితే కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఈ జ్యూస్ తాగకుండా ఉండాలి. బీపీ, డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు దానిమ్మ జ్యూస్ తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది.



# పాలు తాగినప్పుడు ఇలాంటి ఆహారాలు తినకూడదు

పాలు పోషకమైనవి, కానీ కొన్ని ఆహారాలతో కలిపి తీసుకోవడం జీర్ణక్రియను దెబ్బతీసి ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. పుల్లని పండ్లు, చేపలు, ఉప్పు, ఊరగాయలు, ఉల్లిపాయలు వంటివి పాలతో కలిపి తీసుకోకూడదు. ఈ కలయికలు కడుపు ఉబ్బరం, అజీర్ణం, చర్మ సమస్యలు వంటి ప్రతికూల ప్రభావాలను కలిగిస్తాయి. సరైన ఆహార కలయికలతో ఆరోగ్యాన్ని కాపాడుకుందాం. పాలు మన రోజువారీ ఆహారంలో అత్యంత పోషకమైన భాగాలలో ఒకటిగా చెబుతారు. పాలు శరీరానికి కావాల్సిన బలాన్ని అందిస్తాయి. శరీర పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుతుంది. పాలు కాల్షియం, ప్రోటీన్, విటమిన్ డి పుష్కలంగా కలిగి ఉంటాయి. ఇవి ఎముకలను బలోపేతం చేయడానికి, రోగనిరోధక శక్తిని మెరుగుపరచడానికి సహాయపడతాయి. కానీ పాలను కొన్ని రకాల ఆహారాలతో కలిపి అస్సలు తీసుకోకూడదు. చాలా మందికి పాలు అన్ని రకాల ఆహారాలతో తీసుకోకూడదని తెలియదు. అలాంటప్పుడు పాలను కొన్ని రకాల ఆహారాలతో కలిపి తీసుకోవటం వల్ల లాభాలకంటే నష్టాలే ఎక్కువగా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. దీంతో జీర్ణక్రియకు ఆటంకం కలిగిస్తుంది. పాలతో కలిపి ఎప్పుడూ తినకూడని ఆహారాలు కొన్ని ఉన్నాయి. ఈ కాంబినేషన్ శరీరంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. పాలు నారింజ, నిమ్మ, జామ, ఇతర పుల్లని పండ్లు పాలతో కలిపి ఎప్పుడూ తీసుకోకూడదు. ఈ కాంబినేషన్ తీసుకుంటే అవి కడుపులో పాలు గడ్డకట్టేలా చేస్తాయి. దీని వలన అజీర్ణం, కడుపు ఉబ్బరం, అసౌకర్యం వంటి సమస్యలను కలిగిస్తుంది. ఆయుర్వేదం ప్రకారం పాలు, చేపలను కలిపి తీసుకోవడం వల్ల జీర్ణక్రియకు ఆటంకం కలుగుతుంది. చర్మంపై మచ్చలు, అలర్జీలు లేదా దద్దుర్లు వచ్చే అవకాశం ఉంది. పాలు, ఉప్పు కలిగిన ఆహారాల కలయిక జీర్ణక్రియకు ఆటంకం కలిగిస్తుంది. శరీర జీవక్రియ పక్రియను బలహీనపరుస్తుంది. ఇది భారంగా, అసౌకర్యంగా ఉంటుంది. పాలతో ఊరగాయ తినడం వల్ల ఎసిడిటీ, గ్యాస్ సమస్యలు వస్తాయి. ఎందుకంటే పులియబెట్టడం, మసాలా దినుసులు పాలు చల్లదనాన్ని దెబ్బతీస్తాయి. పాలతో ఉల్లిపాయలను తీసుకోవడం హానికరం అని చెబుతారు. ఎందుకంటే ఇది శరీరంలో వేడిని, విషాలను పెంచుతుంది. ఇది జీర్ణవ్యవస్థలో అసమతుల్యతకు దారితీస్తుంది. పాలు, ముల్లంగిని కలిపి తీసుకోవడం వల్ల చర్మ అలర్జీలు, దురద లేదా పుండ్లు వచ్చే అవకాశం ఉంది. ఎందుకంటే వాటి వ్యతిరేక లక్షణాలు శరీర సమతుల్యతను దెబ్బతీస్తాయి.



# హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బంగారం-వెండి ధరలు సడన్ డ్రాప్..

హైదరాబాద్‌లోని బులియన్ మార్కెట్ ఈరోజు ఒక్కసారిగా మార్పు చెందింది. అంతర్జాతీయ మార్కెట్ ట్రెండ్స్ మరియు స్థానిక డిమాండ్ కారణంగా బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి. ఈ మార్పు రత్నాల షాపుల్లో కొనుగోలుదారుల్లో ఉత్సాహాన్ని రేకెత్తిస్తోంది. ముఖ్యంగా, పండుగలు, వివాహాల సీజన్‌లో ఇలాంటి డ్రాప్ ఎంతో ప్రయోజనకరంగా మారుతుంది. మార్కెట్ విశ్లేషకులు ఈ తగ్గుదల తాత్కాలికమేనని, త్వరలో మళ్లీ పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. 24 క్యారెట్ బంగారం ధరలు ఈరోజు గణనీయంగా పడిపోయాయి. 10 గ్రాములకు రూ.220 తగ్గి, ఇప్పుడు రూ.1,30,360కు చేరాయి. ఈ మార్పు పెద్ద మొత్తంలో కొనుగోలు చేసే వారికి పెద్ద లాభంగా మారింది. గత కొన్ని రోజుల్లో ధరలు ఎక్కువగా ఉండటంతో, ఇప్పుడు ఇది సరైన సమయంగా మారింది. రత్నాల డిజైనర్లు కూడా ఈ రేట్లతో కొత్త మోడల్స్‌ను తయారు చేయడంలో ఆసక్తి చూపుతున్నారు. 22 క్యారెట్ పసిడి ధరలు కూడా ఇదే రీతిలో తగ్గాయి. 10 గ్రాములకు రూ.200 పతనమై, ఇప్పుడు రూ.1,19,500 పలుకుతోంది. ఈ రేట్ గ్రామ జ్యువెలరీలకు మరింత అందుబాటులా మారింది. సాధారణ కొనుగోలుదారులు ఈ అవకాశాన్ని పొందుతున్నారు. మార్కెట్ ట్రేడర్లు ఈ తగ్గుదలకు గ్లోబల్ ఎకనామిక్ ఫ్యాక్టర్లను కారణం గా చెబుతున్నారు. వెండి ధరలు కూడా గణనీయంగా తగ్గాయి, కేజీకి రూ.1,000 పడిపోయి రూ.2,00,000 గా ఉన్నాయి. ఇది ఇండస్ట్రియల్ యూస్‌లో వెండిని ఉపయోగించే వ్యాపారులకు మంచి వాతావరణాన్ని సృష్టించింది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ ధరలు దాదాపు సమానంగానే ఉన్నాయి. ఈ మార్పు మొత్తం దక్షిణ భారత మార్కెట్‌కు ప్రభావం చూపుతోంది.



# బీమా కవచ్, ప్రొటెక్షన్ ప్లస్..
# ఎల్ఐసీ నుంచి రెండు కొత్త స్కీమ్స్

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కీలక ప్ర మరో రెండు కొత్త పథకాల్ని ఆఫర్ చేస్తోంది. వీటిల్లో ఎల్ఐసీ బీమా కవచ్– నాన్ పార్టిసిపేటింగ్, నాన్ లింక్డ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్ ఒకటి.ఇది ప్యూర్ రిస్క్ కవరేజీ అందిస్తుంది. మరొకటి ఎల్ఐసీ ప్రొటెక్షన్ ప్లస్ స్కీమ్.. ఇది నాన్ పార్టిసిపేటింగ్, లింక్డ్ లైఫ్ ఇన్సూరెన్స్ సేవింగ్స్ ప్లాన్. ఈ రెండు




ప్రొడక్ట్స్.. భారతదేశంలోని పౌరులు మాత్రమే కొనుగోలు చేసేందుకు వీలుంటుంది. ఇది ఎల్ఐసీ ఉత్పత్తుల శ్రేణిని మరింత మెరుగుపరుస్తుందని.. ఇంకా మార్కెట్ ఉనికిని మరింత విస్తరించి బలోపేతం చేస్తుందని ఎల్ఐసీ నమ్ముతోంది. ఎల్ఐసీ బీమా కవచ్ ప్లాన్ విషయానికి వస్తే ఇది ఇండివిడ్యువల్, నాన్ లింక్డ్, నాన్ పార్టిసిపేటింగ్ ప్యూర్ రిస్క్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్. ప్రధానంగా ఈ ప్లాన్ జీవిత బీమా రక్షణపైనే దృష్టి సారిస్తుంది. ఇక్కడ పాలసీదారు.. పాలసీ వ్యవధిలోనే మరణించినట్లయితే వారి కుటుంబానికి ఆర్థిక భద్రత అందిస్తుందని చెప్పొచ్చు. నాన్ పార్టిసిపేటింగ్ అంటే ఇక్కడ బోనస్ వంటివి ఉండవు. అంటే మెచ్యూరిటీపై బోనస్ లభించదని చెప్పొచ్చు. ఇది మార్కెట్ లింక్డ్ కాదు కాబట్టి.. పెట్టుబడి నష్టభయాలు ఏం ఉండవని తెలుసుకోవాలి. ఈ ప్లాన్ గురించి పూర్తి సమాచారం.. డిసెంబర్ 3న స్కీమ్ లాంచ్ అయిన తర్వాత తెలుస్తుందని చెప్పొచ్చు. ఎల్ఐసీ ప్రొటెక్షన్ ప్లస్ అనేది ఒక సేవింగ్స్ ప్లాన్. ఇది నాన్ పార్టిసిపేటింగ్ స్కీమ్. అయితే బీమా కవచ్‌కు భిన్నంగా ఇది మార్కెట్ లింక్డ్ ఇండివిడ్యువల్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్. అంటే పెట్టుబడిపై నష్టభయం ఉంటుంది. అయితే ఇక్కడ జీవిత బీమా రక్షణ అందిస్తూ.. పొదుపు ప్రయోజనాల్ని కూడా కల్పిస్తోంది. రెండు రకాల ప్రయోజనాలు ఉంటాయన్నమాట. వ్యక్తిగతంగా, అలాగే కుటుంబ పరంగా భద్రత, పెట్టుబడి సదుపాయాల్ని అందిస్తోంది.అంతకుముందు కూడా ఎల్ఐసీ.. అక్టోబర్ నెలలో రెండు కొత్త ప్రొడక్ట్స్ తీసుకొచ్చింది. అవి మహిళల కోసం ఉద్దేశించిన ఎల్ఐసీ బీమా లక్ష్మి ఒకటి కాగా.. మరొకటి ఎల్ఐసీ జన్ సురక్షా ప్లాన్. ఇవి ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయి. ఇప్పుడు రెండు కొత్త పథకాల గురించి పూర్తి సమాచారం కోసం ఇంకొక్క రోజు ఎదురుచూడాలి. ఎల్ఐసీ ఇటీవల జులై–సెప్టెంబర్ త్రైమాసికంలో రూ. 10,098 కోట్ల నికర లాభం ప్రకటించింది. ఇది అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఇదే సమయంతో పోలిస్తే 31 శాతం ఎక్కువ. నికర ప్రీమియం ఆదాయం రూ. 1,26,930 కోట్లుగా నమోదైంది. ఎల్ఐసీ షేర్ ధర సెషన్‌లో స్వల్పంగా పెరిగి రూ. 883 వద్ద ముగిసింది. మార్కెట్ విలువ రూ. 5.59 లక్షల కోట్లుగా ఉంది.

# మరో 28 పైసలు పడిపోయిన రూపాయి విలువ..

గత కొంత కాలంగా రూపాయి విలువ రోజు రోజుకు పడిపోతూనే ఉంది. తాజాగా మరో 28 పైసలు పడిపోయి.. కార్డు కనిష్ట స్థాయికి పతనం అయింది. దీంతో భారత రూపాయి విలువ నేటి ప్రారంభ ట్రేడింగ్‌లో అమెరికన్ డాలర్‌తో పోలిస్తే భారీగా క్షీణించింది. ఈ రోజు ఒక డాలర్‌తో పోలిస్తే ?90.43 వద్ద చారిత్రక కనిష్ట స్థాయిని నమోదు చేసింది. డాలర్ బలపడటం, దేశీయంగా పెరిగిన డిమాండ్ కారణంగానే ఈ పతనం సంభవించింది. విదేశీ పోర్ట్‌ఫోల ియో ఇన్వెస్టర్లు భారత మార్కెట్ల నుంచి నిధులను ఉపసంహరించుకోవడం, అలాగే ముడి చమురు వంటి వస్తువుల దిగుమతి దారులు డాలర్ల కోసం నిరంతరం డిమాండ్ చేయడంతో రూపాయిపై ఒత్తిడి పెరిగినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. ముఖ్యంగా, భారత్–అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం ఆలస్యం కావడం, అనిశ్చితి కొనసాగడం కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్కెట్లలో జోక్యం చేసుకుంటున్నప్పటికీ, డాలర్‌కు పెరుగుతున్న డిమాండ్‌ను అదుపు చేయలేకపోతోంది. రూపాయి ఈ విధంగా బలహీనపడటం దేశ ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా దిగుమతులపై ఆధారపడిన పరిశ్రమలు, సామాన్యులపై తీవ్రమైన భారాన్ని పెంచే అవకాశం ఉన్నట్లు పారిశ్రామిక వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



# ఇండిగో విమానాల రద్దుపై డీజీసీఏ దర్యాప్తు


ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో విమానాల రద్దు, ఆలస్యంపై నియంత్రణ సంస్థ డీజీసీఏ బుధవారం దర్యాప్తును ప్రారంభించింది. ప్రస్తుత పరిస్థితికి కారణాలు, విమానాల రద్దు, ఆలస్యాన్ని తగ్గించేందుకు తీసుకున్న ప్రణాళికలు, చర్యలపై వివరణ ఇవ్వాలని కోరింది. డీజీసీఏ ఎప్పటికప్పుడు పరిస్థితులు, పరిణామాలను పరిశీలిస్తోందని, ప్రయాణీకులకు కలిగే అసౌకర్యాన్ని తగ్గించేందుకు విమానాల రద్దు, ఆలస్యాన్ని తగ్గించేందుకు ఇండిగోతో ఎప్పటికప్పుడు సంప్రదిస్తున్నట్టు అధికారులు తెలిపారు. ఇటీవల ఇండిగో ఇచ్చిన పనితీరుపై సమాచారం ప్రస్తావించిన డీజీసీఏ, నవంబర్‌లో మొత్తం 1,232 విమానాలను రద్దు చేసింది. వీటిలో సిబ్బంది, కొత్త ఎఫ్‌డీటీఎల్ నిబంధనల పరిమితుల కారణంగా 755 విమానాలు ఉన్నాయని తెలిపింది. అలాగే, విమానాశ్రయాల పరిమితుల కారణంగా 258, ఎయిర్ ట్రాఫి కంట్రోల్ వ్యవస్థ వైఫల్యం కారణంగా 92 విమానాలు, ఇతర కారణాలతో మరో 127 విమానాలు రద్దు అయ్యాయని ఇండిగో వివరించినట్టు డీజీసీఏ వెల్లడించింది. కాగా, దేశంలోనే అతిపెద్ద విమానయాన సంస్థగా ఉన్న ఇండిగో బుధవారం ఒక్కరోజే వివిధ ఎయిర్‌పోర్టులలో 100కి పైగా విమానాలను, రెండు రోజుల వ్యవధిలో 300కి పైగా విమానాలను రద్దు చేసింది. సిబ్బంది కొరత




కారణంగా కొన్ని విమానాలను ఆలస్యంగా నడుపుతున్నట్టు, అనేక సేవల్లో అంతరాయం ఏర్పడిందని, కార్యకలాపాలను మరో 48 గంటల్లో సరిదిద్దనున్నట్టు ప్రకటించింది.

# అమెరికాకు మూడు రెట్లు పెరిగిన స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు

అంతర్జాతీయ వాణిజ్యంలో సవాళ్లు ఉన్నప్పటికీ, ఈ ఏడాది అక్టోబర్‌లో మనదేశం నుంచి అమెరికాకు స్మార్ట్‌ఫోన్ల ఎగుమతులు మూడు రెట్లు పెరిగి 1.47 బిలియన్ డాలర్ల(రూ. 13.26 వేల కోట్ల)కు చేరుకున్నాయి. గతేడాది అక్టోబర్‌లో ఎగుమతుల విలువ 0.46 బిలియన్ డాలర్లు(రూ. 4,150 కోట్లు)గా ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్–అక్టోబర్ మధ్య కాలంలో అమెరికాకు స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 10.78 బిలియన్ డాలర్ల(రూ. 97 వేల కోట్లకు పైగా) పెరిగాయి. గత సంవత్సరం ఇదే కాలంలో 3.60 బిలియన్ డాలర్లు(రూ. 32.5 వేల కోట్లు)గా ఉందని డేటా పేర్కొంది. అమెరికా ప్రభుత్వం విధించిన అధిక టారిఫ్ సంబంధిత అనిశ్చితులు డిమాండ్, ధరలపై ప్రభావం చూపే ప్రమాదం ఉన్నప్పటికీ స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు స్థిరంగా ఉన్నాయని ఓ అధికారి తెలిపారు. ప్రధాన కంపెనీలు ముఖ్యంగా యాపిల్ చైనా నుంచి భారత్‌కు ఉత్పత్తిని మార్చడం వల్ల మన దేశం నుంచి ఎక్కువ ఎగుమతులు నమోదవుతున్నాయి. ఇదే సమయంలో భారత ప్రభుత్వం స్థానిక తయారీకి విధానాలు, ప్రోత్సాహకాలతో మద్దతివ్వడంతో హై-ఎండ్ స్మార్ట్‌ఫోన్‌లు ఇప్పుడు మనదేశంలోనే తయారవుతున్నాయి. పెరుగుతున్న తయారీ, సరఫరా కారణంగా భారత్‌లో ఉత్పత్తి పెరిగి ఎగుమతుల సామర్థ్యం ఊపందుకుంది. మరోవైపు ప్రపంచ వాణిజ్యంలో నెలకొన్న ఉద్రిక్తతలు అమెరికా కొనుగోలుదారులకు భారత్ నుంచి ఎక్కువ కొనేందుకు కారణమయ్యాయి. ఈ పరిణామాలు యాపిల్‌తో పాటు శాంసంగ్, మోటొరోలా వంటి ఇతర స్మార్ట్‌ఫోన్ బ్రాండ్లు కూడా భారత్ నుంచి ఎగుమతులు పెంచేందుకు దోహదపడ్డాయి.



# అన్ని పాన్ మసాలా ప్యాకేజీలపైనా రిటైల్ ధర తప్పనిసరి

దేశం లోని పాన్ మసాలా వ్యాపారులకు వినియోగదారుల వ్యవహారాల శాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. తయారు చేసే అన్ని పాన్ మసాలా ప్యాకేజీలు పరిమాణం లేదా బరువుతో సంబంధం లేకుండా లీగల్ మెట్రాలజీ(ప్యాకేజ్‌డ్ కమోడిటీస్) రూల్స్–2011 ప్రకారం, రిటైల్ సేల్ ధర(ఆర్ఎస్‌పీ), ఇతర తప్పనిసరి డిక్లరేషన్లను ప్యాకేజీపై కనబడేలా చూసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ నిబంధన 2026, ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. నిదేశించిన తేదీ నుంచి పాన్ మసాలా తయారీదారులు, ప్యాకర్లు, దిగుమతిదారులందరూ దీన్ని అమలు చేసేలా చూసుకోవాలని అధికారిక ప్రకటనలో ఆ శాఖ పేర్కొంది. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో గతంలో 10 గ్రాములు లేదా అంతకంటే తక్కువ బరువున్న చిన్న ప్యాక్‌లు కొన్ని డిక్లరేషన్‌ల నుంచి పొందిన మినహాయింపును కూడా కోల్పోతాయి. ఇప్పుడు, ఈ చిన్న ప్యాక్‌లు కూడా వాటి లేబుల్‌లపై రిటైల్ సేల్ ధరను



ముద్రించాలి, 2011 నిబంధనల ప్రకారం అవసరమైన అన్ని డిక్లరేషన్‌లను ప్రదర్శించాలి. ఈ నిర్ణయం వల్ల అన్ని ప్యాక్ పరిమాణాలలో పారదర్శక ధరల సమాచారం గురించి వినియోగదారులకు తెలుస్తుందని వినియోగదారుల వ్యవహారాల విభాగం తెలిపింది. చిన్న ప్యాక్‌లపై తప్పుదారి పట్టించే లేదా మోసపూరిత ధరలను నివారించడానికి, వినియోగదారులు సరైన సమాచారంతో ఉన్న ఉత్పత్తులను కొనుగోలు చేయడంలో నిర్ణయం తీసుకునేందుకు సహాయపడుతుందని విభాగం పేర్కొంది.

# చిత్తుగా ఓడిన ఇండియా... ట్రెండింగ్ లో షమీ !



రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండో వన్డేలో భారత్ దారుణంగా ఓడింది. 359 పరుగుల భారీ టార్గెట్ ను దక్షిణాఫ్రికా ముందు ఉంచినప్పటికీ, భారత్ ఓటమి పాలైంది. మొదటి వన్డేలో కూడా ఓటమి అంచు దాకా వెళ్లి, బతికి బయటపడింది. లేకపోతే మొదటి వన్డేలో కూడా మనోళ్లు ఓడిపోయేవాళ్లే. అయితే, రెండో వన్డేలో భారత్ ఓడిపోవడంతో, ఒక్కసారిగా మహమ్మద్ షమీ పేరు ట్రెండింగ్ లోకి వచ్చింది. ఇప్పటికైనా భారత జట్టులోకి మహమ్మద్ షమీని తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు ఫ్యాన్స్. రెండో వన్డేలో హర్షిత్ రాణా, ప్రసిద్ కృష్ణ లాంటి అనుభవం లేని బౌలర్లకు ఛాన్స్ ఇచ్చి తప్పుచేశారని బీసీసీఐపై ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మ్యాచ్ లో హర్షిత్ రాణా 70 పరుగులు ఇవ్వగా, ప్రసిద్ కృష్ణ 85 పరుగులు సమర్పించుకున్నాడు. ఈ ఇద్దరు బౌలర్లు పరుగులు కట్టడి చేసి, వికెట్లు తీసి ఉంటే ఇండియా విజయం సాధించేది. కానీ హర్షిత్ రాణా, ప్రసిద్ కృష్ణ చెత్త ప్రదర్శన కనబరిచి, భారత్‌ను ఓడించారని మండిపడుతున్నారు. వన్డే వరల్డ్ కప్ 2023 సమయంలో 7 మ్యాచ్ లు ఆడి 24 వికెట్లు పడగొట్టాడు షమీ. ఛాంపియన్స్ ట్రోఫీలో 5 మ్యాచ్ లు ఆడి 9 వికెట్లు పడగొట్టాడు. ఈ ప్రదర్శన చూసైనా, షమీని తుది జట్టులోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. సిరాజ్ కు కూడా అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఇలాగే షమీ లాంటి ప్లేయర్లకు అవకాశం ఇవ్వకుండా బీసీసీఐ వ్యవహరిస్తే, భారత జట్టును కాపాడటం కష్టమే అంటున్నారు.

# భారీ మంచు వల్లే బౌలింగ్ కష్టమైందన్న కెప్టెన్ రాహుల్



దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో వన్డేలో భారీ స్కోరు సాధించినప్పటికీ టీమిండియాకు ఓటమి తప్పలేదు. బుధవారం రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది.మ్యాచ్ అనంతరం ఓటమిపై స్పందించిన భారత కెప్టెన్ కేఎల్ రాహుల్.. రెండో ఇన్నింగ్స్‌లో విపరీతంగా కురిసిన మంచు బౌలింగ్‌ను కష్టతరం చేసిందని, టాస్ ఓడిపోవడం తమ ఓటమికి ప్రధాన కారణమని పేర్కొన్నాడు.ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ రుతురాజ్ గైక్వాడ్, విరాట్ కోహ్లీ సెంచరీలతో పాటు కెప్టెన్ కేఎల్ రాహుల్ (66 నాటౌట్) రాణించడంతో 5 వికెట్ల నష్టానికి 358 పరుగుల భారీ స్కోర్ నమోదు చేసింది. అయితే, ఛేదనలో దక్షిణాఫ్రికా ఆటగాడు మార్‌క్రమ్ (110) శతకంతో చెలరేగగా, మాథ్యూ బ్రీట్జ్‌కే (68), డెవాల్డ్ బ్రెవిస్ (54) రాణించడంతో మరో నాలుగు బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించింది.''ఈ ఓటమిని జీర్ణించుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. రెండో ఇన్నింగ్స్‌లో మంచు ప్రభావం ఎంతగా ఉందంటే బౌలింగ్ చేయడం చాలా ఇబ్బందిగా మారింది. అంపైర్లు బంతిని కూడా మార్చారు. టాస్ కీలక పాత్ర పోషించింది. టాస్ ఓడిపోయినందుకు నన్ను నేనే నిందించుకుంటున్నా'' అని రాహుల్ నవ్వుతూ అన్నాడు.అయితే, బౌలర్లు, ఫీల్డర్లు మరింత మెరుగ్గా ఆడాల్సిందని రాహుల్ అభిప్రాయపడ్డాడు. ''350 పరుగులు మంచి స్కోరే అయినా, బౌలర్లకు మరిన్ని అదనపు పరుగులు అందించేందుకు ఇంకో 20-25 పరుగులు చేసి ఉంటే బాగుండేదని డ్రెస్సింగ్ రూమ్‌లో చర్చించుకున్నాం'' అని తెలిపాడు. రుతురాజ్, కోహ్లీ భాగస్వామ్యం అద్భుతంగా ఉందని, ముఖ్యంగా రుతురాజ్ యాభై పరుగులు దాటాక వేగం పెంచిన తీరు ప్రశంసనీయమని అన్నాడు. తాను ఆరో స్థానంలో కాకుండా ఐదో స్థానంలో బ్యాటింగ్‌కు రావడంపై స్పందిస్తూ.. భాగస్వామ్యం కుదిరిన సమయంలో అదే వేగాన్ని కొనసాగించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించాడు.


# 4వ స్థానానికి ఎగబాకిన కోహ్లి



అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసీసీ) తాజా ర్యాంకింగ్స్‌లో టీమిండియా రన్ మెషీన్ విరాట్ కోహ్లి సత్తా చాటాడు. ఐసీసీ బుధవారం ప్రకటించిన వన్డే బ్యాటర్ల జాబితాలో కోహ్లి 5వ స్థానం నుంచి 4వ స్థానానికి ఎగబాకాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి వన్డేలో కేవలం 120 బంతుల్లో 135 పరుగులతో రాణించడంతో అతని ర్యాంక్ మెరుగైంది. తాజా ర్యాంకింగ్స్‌లో కోహ్లి 751రేటింగ్ పాయింట్లతో 4వ స్థానంలో నిలిచాడు. దీంతో 15నెలల తర్వాత విరాట్ కోహ్లి తొలిసారి కెరీర్ బెస్ట్ ర్యాంక్‌లో నిలిచాడు. 2024లో కోహ్లి తొలిసారి 4వ స్థానంలో నిలువగా.. మళ్లీ ఇన్నాళ్లకు ఐసిసి ర్యాంకింగ్స్‌లో మళ్లీ అదే ర్యాంక్‌కు చేరుకున్నాడు. ఈ క్రమంలో టీమిండియా యువ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 4వ స్థానం నుంచి 5వ స్థానానికి పడిపోయాడు. దక్షిణాఫ్రికాపై అర్ధశతకంతో మెరిసిన రోహిత్ శర్మ ఖాతాలోనూ 32పాయింట్లు జమ అయ్యాయి. ఐసీసీ తాజా వన్డే ర్యాంకింగ్‌లో పాకిస్తాన్ బ్యాటర్ బాబర్ అజామ్ టాప్ ర్యాంక్‌లోనే ఉన్నాడు. డారీ మిచెల్( న్యూజిలాండ్) , ఇబ్రహీం జద్రాన్(ఆఫ్ఘనిస్తాన్) 764రేటింగ్ పాయింట్లతో 2, 3 స్థానాల్లో నిలువగా.. గాయం కారణంగా దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌కు దూరమైన గిల్.. 5వ స్థానానికే పరిమితమయ్యాడు. బౌలర్ల జాబితాలో కుల్దీప్ యాదవ్ ఒక్కడే టాప్-10లో చోటు దక్కించుకున్నాడు. కుల్దీప్ ఐసిసి ప్రకటించిన తాజా బౌలర్ల ర్యాంకింగ్స్‌లో 6వ స్థానంలో నిలిచాడు. ఇక టెస్ట్ బౌలర్ల జాబితాలో దక్షిణాఫ్రికా పేసర్ యాన్సెన్ తొలిసారి కెరీర్ బెస్ట్ 5వ ర్యాంక్‌కు చేరుకున్నాడు. భారత్‌పై అతడు రెండు టెస్టుల్లో ఏకంగా 12 వికెట్లు పడగొట్టి దక్షిణాఫ్రికా జట్టు 2-0తో సిరీస్‌ను కైవసం చేసుకోవడంలో కీలకపాత్ర పోషించిన సంగతి తెలిసిందే.

# విరాట్ కోహ్లీపై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ ప్రశంసలు

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ ప్రశంసల వర్షం కురిపించారు. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న వన్డే సిరీస్‌లో కోహ్లీ అద్భుత ఫామ్ ప్రదర్శిస్తున్న నేపథ్యంలో విరాట్ కోహ్లీ ఉండగా మనకు సూపర్‌మ్యాన్‌తో పనేముంది అంటూ గవాస్కర్ ఆకాశానికెత్తేశారు.రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ స్టేడియంలో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో వన్డేలో కోహ్లీ తన కెరీర్‌లో 53వ వన్డే సెంచరీని నమోదు చేశాడు.ఈ సిరీస్‌లో అతనికి ఇది వరుసగా రెండో శతకం కావడం విశేషం. రాంచీలో జరిగిన తొలి వన్డేలో కూడా కోహ్లీ 135 పరుగులతో రాణించాడు. రెండో వన్డేలో 90 బంతుల్లోనే సెంచరీ మార్క్ అందుకున్న కోహ్లీ, మొత్తం 93 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సర్లతో 102 పరుగులు చేశాడు.ఈ ఇన్నింగ్స్‌తో కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లో తన సెంచరీల సంఖ్యను 84కి పెంచుకున్నాడు. దీంతో, 100 శతకాలతో అగ్రస్థానంలో ఉన్న సచిన్ టెండూల్కర్ రికార్డుకు మరింత చేరువయ్యాడు. రుతురాజ్ గైక్వాడ్‌తో కలిసి నాలుగో వికెట్‌కు 195 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పాడు.కోహ్లీ ఆటతీరుపై గవాస్కర్ మాట్లాడుతూ ఏ ఫార్మాట్‌లోనైనా సింగిల్స్ బ్యాటింగ్‌కు జీవనాడి లాంటివి. కోహ్లీ కేవలం తన పరుగులే కాకుండా, భాగస్వామికి కూడా అదనపు పరుగులు అందించడానికి చూస్తాడు. అతని 53వ సెంచరీ అద్భుతం అని కొనియాడారు.



# భారత్‌కు షాక్.. రెండో వన్డేలో సౌతాఫ్రికా విక్టరీ



భారత జట్టుకు ఊహించని షాక్ తగిలింది. ఫస్ట్ మ్యాచ్ లో గెలిచిన భారత్ ను రెండో వన్డేలో చిత్తు చేసి సఫారీలు గ్రాండ్ విక్టరీ అందుకున్నారు. రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండో వన్డేలో భారత్ పై 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది సౌతాఫ్రికా. బ్యాటర్లందరూ సమిష్టిగా రాణించిన తరుణంలో 359 పరుగుల లక్ష్యాన్ని అవలీలగా ఛేధించింది దక్షిణాఫ్రికా. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన భారత్, నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్లు నష్టపోయి, 358 పరుగులు సాధించింది. విరాట్ కోహ్లీ, రుతరాజ్ సెంచరీ చేయడంతో భారీ స్కోర్ సాధించింది భారత్. అయితే, ఈ లక్ష్యాన్ని 49.2 ఓవర్లలో కేవలం 6 వికెట్లు నష్టపోయి సఫారీ జట్టు ఛేధించింది. ఇక ఈ విజయంతో 3 వన్డేల సిరీస్ ను 1-1 తేడాతో సమం చేసింది సౌతాఫ్రికా. కాగా, ఈ రెండు జట్ల మధ్య డిసెంబర్ 6వ తేదీన మూడో వన్డే ఉండనుంది. ఇందులో గెలిచిన జట్టు సిరీస్ గెలుచుకోనుంది. ఇది ఇలా ఉండగా దక్షిణాఫ్రికా బ్యాటర్లలో ఐడెన్ మార్క్రామ్ సెంచరీ నమోదు చేశాడు. 98 బంతుల్లో 110 పరుగులు సాధించాడు. బవుమా 46 పరుగులు, మాథ్యూ బ్రీట్జ్కే 68, బ్రేవీస్ 54 పరుగులు సాధించారు. చివరలో కార్బిన్ బాష్ 29 పరుగులు చేసి జట్టును గెలిపించాడు.

# దక్షిణాఫ్రికాతో టీ20లు..

భారత జట్టును ప్రకటించిన బీసీసీఐ భారత్, దక్షిణాఫ్రికా మధ్య ఈ నెల 9వ తేదీ నుంచి టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. 3 వన్డేల సిరీస్ పూర్తికాగానే, 5 టీ20ల సిరీస్ షురూ కానుంది.అయితే ఈ టోర్నమెంట్ నేపథ్యంలో తాజాగా భారత జట్టును ప్రకటించింది బీసీసీఐ. సూర్య కుమార్ యాదవ్ కెప్టెన్సీలో ఈ టోర్నమెంట్ ఆడనుంది భారత జట్టు. మెడలో నొప్పి గాయం కారణంగా భారత జట్టుకు దూరమైన గిల్, తుది జట్టులో స్థానం దక్కించుకున్నాడు. అతని ఫిట్నెస్ క్లియర్ అయితేనే ఈ సిరీస్ ఆడతాడు. లేకపోతే, జట్టుకు దూరం కావాల్సిందే. అందుకే అతని పేరు నామమాత్రంగా లిస్టులో చేర్చారు. రెండు రోజుల్లో గిల్ హెల్త్ అప్డేట్ రానుంది. ఇక అటు వికెట్ కీపర్లు జితేష్ శర్మ, సంజు శాంసన్ టీ20 సిరీస్ కు సిద్ధమయ్యారు. బుమ్రా మళ్లీ టి20 సిరీస్ లోకి రీ-ఎంట్రీ ఇచ్చాడు. ఆసియా కప్ లో గాయం కారణంగా జట్టుకు దూరమైన హార్దిక్ పాండ్యా కూడా దక్షిణాఫ్రికాతో జరిగే టీ20లు ఆడుతున్నాడు. ఈ మేరకు అతని పేరు కూడా స్క్వాడ్ లో చేర్చింది బీసీసీఐ. ఎంపిక చేసిన భారత జట్టు ఇదే: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (డౌట్) , అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ (కీపర్), సంజు శాంసన్ (కీపర్), బుమ్రా, వరుణ్ చక్రవర్తి, అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, సుందర్ ఉన్నారు.





# తమిళంలో డెబ్యూ హీరో సంచలనం



మేఘనతో ఓ సినిమా.. అలాగే 'నింజా' పేరుతో మరో చిత్రం.. ప్రాథన అనే మరో అమ్మాయికి జోడీగా మరో సినిమా ఓకే చేశాడు. తొలి సినిమా విడుదల కాకముందే అతడికి ఎంత క్రేజ్ వచ్చిందంటే.. ఇటీవల కీర్తి సురేష్ తన కొత్త చిత్రం 'రివాల్వర్ రీటా' రిలీజ్ సందర్భంగా అతడితో ఒక ప్రమోషనల్ వీడియో కూడా చేసింది. కేవలం యూట్యూబ్ ఛానెల్‌తో ఇంత పేరు సంపాదించి.. వరుసగా సినిమా ఛాన్సులు అందుకోవడం, ఒక్క సినిమా కూడా రిలీజ్ కాకముందే చిన్న స్థాయి స్టార్ అయిపోవడం అరుదైన విషయం.

ఒక పెద్ద సినీ కుటుంబానికి చెందిన కొత్త కుర్రాడు ఇండస్ట్రీలోకి అడుగు పెడుతుంటే.. డెబ్యూ మూవీ చేస్తుండగానే వేరే చిత్రాలు ఒకట్రెండు ఓకే అయితే ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. కొందరు హీరోయిన్లకు కూడా తొలి సినిమా రిలీజ్ కాకముందే.. ఆ సినిమా ప్రోమోలతో వచ్చిన గుర్తింపు వల్ల అవకాశాలు రావడం కొందరి విషయంలో జరిగింది.కానీ ఎలాంటి ఫిలిం బ్యాగ్రౌండ్ లేని కుర్రాడు నటిస్తున్న తొలి చిత్రం విడుదల కాకముందే మూణ్నాలుగు సినిమాల్లో ఛాన్సులు రావడం.. వాటికి సంబంధించి అగ్రిమెంట్లు జరిగిపోవడం అంటే సంచలనంగానే భావించాలి. తమిళంలో భారత్ అనే కుర్రాడు ఇప్పుడు ఇలాగే హాట్ టాపిక్‌గా మారాడు. అతను అప్పుడే ఐదు సినిమాల దాకా కమిటైపోయాడట. ఇదిప్పుడు కోలీవుడ్లో హాట్ టాపిక్‌గా మారింది. యూట్యూబ్‌లో 'ఫైనల్లీ' అనే ఛానెల్ ద్వారా మంచి పాపులారిటీ సంపాదించాడు భారత్. ఈ పాపులారిటీతోనే అతను 'మిస్టర్ భారత్' అనే సినిమాలో అవకాశం అందుకున్నాడు. తన పేరుతోనే ఈ సినిమా టైటిల్ పెట్టేయడం విశేషం. ఈ సినిమా చిత్రీకరణ పూర్తి కావస్తోంది. ఇంతలోనే అతడికి ఇంకో మూణ్నాలుగు సినిమాల్లో అవకాశం దక్కింది. 'కుటుంబస్థాన్' మూవీతో తమిళంలో హిట్టు కొట్టిన తెలుగమ్మాయి శాన్వి

# కొత్త సినిమాతో రానున్న రిషబ్ శెట్టి



కన్నడ స్టార్ హీరో రిషబ్ శెట్టి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కాంతార , కాంతార చాప్టర్ 1 సినిమాలతో ఇండస్ట్రీలను షేక్ చేశాడు. మొన్న దసరా కానుకగా కాంతార చాప్టర్ 1 సినిమాతో వచ్చిన రిషబ్ శెట్టి, దాదాపు రూ. 800 కోట్ల వసూళ్లు రాబట్టాడు. కాంతార సినిమాకు ప్రీక్వెల్ గా ఈ చాప్టర్ 1 వచ్చింది. దీంతో జనాలందరూ ఎగబడి చూశారు. అయితే ఇప్పుడు రిషబ్ శెట్టి తన తర్వాతి ప్రాజెక్టుపై ఫోకస్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఇలాంటి నేపథ్యంలోనే టాలీవుడ్ సర్కిల్ లో ఓ న్యూస్ వైరల్ గా మారింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ లో రిషబ్ శెట్టి హీరోగా ఓ సినిమా రూపొందించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇది ఓ యోధుడి కథ అని సమాచారం. చరిత్రలో మరుగున పడిపోయిన ఓ పోరాట గాథ అని టాక్ వినిపిస్తోంది. బంకించంద్ర ఛటర్జీ రచించిన ఆనంద్ మఠ్ అనే పుస్తకం నుంచి స్ఫూర్తిగా తీసుకొని ఈ కథను దర్శకుడు అశ్విన్ గంగరాజు రూపొందించినట్లు తెలుస్తోంది. 2026 వేసవిలో ఈ సినిమా షూటింగ్ ప్రారంభిస్తారని ఇండస్ట్రీలో చర్చ నడుస్తోంది. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన కూడా రానుందట.

# భాగ్యశ్రీని అలా అనడం కరెక్టేనా?

ఉంటాయి. కానీ ఒక హీరోయిన్ నటించిన సినిమాలు వరుసగా ఫ్లాప్ అయితే.. తన మీద ఐరెన్ లెగ్ ముద్ర వేసేయడం సోషల్ మీడియాలో కామన్ ప్రాక్టీస్ అయిపోయింది. గతంలో శ్రుతి హాసన్ కెరీర్ ఆరంభంలో నటించిన చిత్రాలు కొన్ని ఫెయిలయ్యాయని ఆమెను ఐరెన్ లెగ్ అనేశారు. కానీ తర్వాత ఆమె వరుస సక్సెస్‌లతో ఎలా దూసుకెళ్లిందో, ఎంత పెద్ద హీరోయిన్ అయిందో తెలిసిందే. వర్తమానంలో భాగ్యశ్రీ బోర్సే



సాధారణంగా సినిమాల ఫలితాల విషయంలో హీరోయిన్ల వాటా తక్కువ అన్నది వాస్తవం. మన సినిమాల్లో హీరోయిన్ల పాత్రలకు ప్రాధాన్యం తక్కువగానే ఉంటుంది. ఎక్కువగా వాళ్లు గ్లామర్ డాల్స్‌గానే కనిపిస్తుంటారు. తమ పాత్రలకు ప్రాధాన్యం ఉన్నపుడు వాటికి తమ నటనతో న్యాయం చేయడం.. అలాగే పాటల్లో అందచందాలతో సినిమాకు ఆకర్షణ తీసుకురావడం.. ప్రమోషన్ పరంగా వీలైనంత సాయం చేయడం.. ఇలా ఉంటుంది హీరోయిన్ల వ్యవహారం. సినిమాలు సక్సెస్ కావడంలో హీరోయిన్లకు వారి పరిధిని అనుసరించి క్రెడిట్ ఇవ్వాలి కానీ.. ఫెయిల్యూర్ క్రెడిట్ వారి ఖాతాలో వేయడం మాత్రం అన్యాయమనే చెప్పాలి. హీరోయిన్ల వల్ల సినిమాలు చెడిపోయే సందర్భాలు అరుదుగా

మీద కొందరు నెగెటివ్ ముద్ర వేయాలని చూస్తున్నారు. వరుసగా నాలుగు ఫ్లాపులిచ్చింది అంటూ ఆమెను ట్రోల్ చేస్తున్నారు. గత ఏడాది తెలుగులో తన తొలి చిత్రం 'మిస్టర్ బచ్చన్' పెద్ద డిజాస్టర్ అయింది. కానీ విడుదలకు ముందే ప్రోమోల్లో అందచందాలతో కుర్రాళ్ల దృష్టిని బాగా ఆకర్షించింది భాగ్యశ్రీ. ఆమె పేరు ఇండస్ట్రీలో మార్మోగడంతో అవకాశాలు వరుస కట్టాయి. కింగ్డమ్, కాంత, ఆంధ్ర కింగ్ తాలూకా, లెనిన్.. ఇలా వరుసగా బోలెడు ఛాన్సులు వచ్చాయి. కానీ వీటిలో ఇంకో మూడు సినిమాలు రిలీజయ్యాయి. అవేవీ ఆశాజనకమైన ఫలితాలు అందుకోలేదు.

# అలా చేస్తున్నపుడు నా రోమాలు నిక్కబొడుచుకున్నాయ్

కొన్ని విష

సమంతల వైవాహిక జీవితం బాగుండాలని కొందరు కోరుకుంటుండగా..మరికొందరు మాత్రం ఈ పెళ్లి మాత్రం ఎంతకాలం నిలుస్తుందిలే అని నిట్టూరుస్తున్నారు. కాగా.. వీరిద్దరి వివాహం ఈశా ఫౌండేషన్లో ఉన్న లింగభైరవి ఆలయంలో జరిగిన సంగతి తెలిసిందే. పెళ్లి ఫొటోల్లో సమంత పక్కనే ఆమెను హత్తుకుని, ముద్దు చేసిన స్నేహితురాలు, ఫ్యాషన్ డిజైనర శిల్పారెడ్డి పెళ్లికి సంబంధించిన



యాలను తాజాగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో పంచుకున్నారు. సమంత – రాజ్ విజాతి ధృవాల్లాంటి వారని, సమంత యాక్టివ్ గా ఉంటే.. రాజ్ ది చాలా సైలెంట్ గా ఉండే మనస్తత్వమని పేర్కొన్నారు. ఇలాంటి పెళ్లిని తాను ఇంతవరకూ జీవితంలో చూడలేదన్నారు. ఇరుకుటుంబాల నుంచి .. వారి గురించిన పూర్తిగా తెలిసిన 10 మంది కుటుంబ సభ్యులు వచ్చారని, సినీ ఇండస్ట్రీ నుంచి నందినిరెడ్డి వచ్చారని చెప్పారు. ఎంతో నిరాడంబరంగా జరిగిన పెళ్లిలో.. అగ్నిదేవుడి ముందు వధువు వేలికి, వరుడి వేలికి సూత్రాన్ని ధరించే విధానాన్ని చూసి తన రోమాలు నిక్కబొడుచుకున్నాయని, వారిమధ్య ఏదో శక్తి వచ్చినట్లుగా అనిపించిందన్నారు శిల్పారెడ్డి. ఇక ఫేమస్ సింగర్ శోభరాజు రాజ్ కు బంధువు అన్న విషయం తనకు రీసంట్ గా తెలిసిందన్నారు. సమంత ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చిందని, ఆమెతో తనకున్న అనుబంధం గురించి మాటల్లో చెప్పలేనిదన్నారు. ఇద్దరం ఒకరిపై ఒకరం సెటైర్స్ వేసుకుంటాం అని, సరదాగా ఏడిపించుకున్న సందర్భాలు కూడా ఉన్నాయని గుర్తు చేసుకున్నారు.

# ఓ..! సుకుమారి

తిరువీర్, ఐశ్వర్యా రాజేష్ జంటగా నటించబోతున్న సినిమా 'ఓ..! సుకుమారి'. గంగా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై మహేశ్వర రెడ్డి మూలి నిర్మిస్తున్న ఈ చిత్రం ద్వారా భరత్ దర్శన్ డైరెక్టర్‌గా పరిచయం కాబోతున్నాడు. కాగా తాజాగా ఆకట్టుకునే పోస్టర్‌ను మేకర్స్ ఆవిష్కరించారు. నీలిరంగు హృదయ చిహ్నాన్ని ఒక అద్భుతమైన నారింజ రంగు మెరుపుతో డివైడ్ చేశారు. గ్రామ ప్రజలు పరిగెడుతూ కనిపంచడం కథలోని ఊహించని మలుపులను సూచిస్తుంది.



ఇక ఈ సినిమాను తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. 'రజాకార', 'పొలిమేర' చిత్రాలకు సినిమాటోగ్రఫీ చేసిన సిహెచ్ కుషేందర్ ఈ చిత్రానికి కెమెరామెన కాగా ఎంఎం కీరవాణి శిష్యుడు భరత్ మంచిరాజు సంగీతం సమకూరుస్తున్నారు. పాపులర్ లిరిక్ రైటర్ పూర్ణచారి ఈ చిత్రంలోని అన్ని పాటలకు సాహిత్యం అందించబోతున్నారు.

# బాలయ్యకు కోపం ఎక్కువే...? సంయుక్త మీనన్ షాకింగ్ కామెంట్స్

నందమూరి బాలయ్య హీరోగా చేసిన లేటెస్ట్ మూవీ అఖండ 2. ఈ సినిమా డిసెంబర్ 5వ తేదీన విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర బృందం ప్రమోషన్స్ లో పాల్గొంటోంది.అయితే ఈ నేపథ్యంలో ఓ హిందీ ఇంటర్వ్యూలో సంయుక్త మీనన్ చేసిన వ్యాఖ్యలు వైరల్ గా మారాయి. నందమూరి బాలయ్య క్యారెక్టర్ పై ఆమె ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చాలామంది నందమూరి బాలయ్యకు కోపం ఎక్కువ అంటూ ప్రచారం చేస్తారు. సోషల్ మీడియాలో కూడా వాటికి సంబంధించిన వీడియోలు వైరల్ అవుతూ ఉంటాయి.. కానీ అందులో ఏ మాత్రం నిజం లేదని సంయుక్త మీనన్ తేల్చి చెప్పారు. బాలకృష్ణకు అసలు కోపమే రాదని క్లారిటీ ఇచ్చారు సంయుక్త మీనన్. ఆయన చాలా మంచి వ్యక్తి అంటూ కొనియాడారు. అఖండ 2 కథలో కీలక మలుపు తిప్పే పాత్ర తనకు వచ్చినట్లు సంయుక్త మీనన్ స్పష్టం చేశారు. ఈ సినిమా అంచనాలకు మించి ఉండబోతుందని, థియేటర్ లో బాక్సులు బద్దలు కావడం గ్యారెంటీ అన్నారు. సినిమా చూసిన ప్రతి



ఒక్కరికి గూస్ బంప్స్ రావడం పక్కా అంటూ వ్యాఖ్యానించారు. దర్శకుడు బోయపాటి శ్రీను గ్రేట్ విజన్ తో ఈ సినిమా చేసినట్లు తెలిపారు. కాగా అఖండ 2 సినిమాలో నందమూరి బాలయ్య హీరోగా చేయగా సంయుక్త మీనన్ హీరోయిన్ గా మెరిశారు. ఈ సినిమాకు బోయపాటి శ్రీను దర్శకత్వం వహించారు. డిసెంబర్ 4వ తేదీనే ఈ సినిమా ప్రీమియర్స్ కూడా పడనున్నాయి.

# కల నిజమైన వేళ..

చిరంజీవి నటిస్తున్న నూతన చిత్రం 'మన శంకర వర ప్రసాద్ గారు'. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో చిరుతో వెంకటేష్ స్క్రీన్ షేర్ చేసుకోవడం ఇరువురి ఫ్యాన్స్‌కి బిగ్గెస్ట్ ట్రీట్ కానుంది. తాజాగా వెంకటేష్ తన పాత్రకు సంబంధించిన షూటింగ్ పూర్తయిందని తెలియజేస్తూ.. సోషల్ మీడియాలో స్పెషల్ పోస్టు పెట్టారు. 'మన శంకర వర ప్రసాద్ గారు సినిమా కోసం నా భాగం ఈరోజుతో పూర్తయ్యింది. ఇది ఎంతో అద్భుతమైన అనుభవం! నాకు ఎంతో ఇష్టమైన మెగాస్టార్ చిరంజీవితో కలిసి పనిచేయడం ఎంతో ఆనందంగా అనిపించింది. ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవాలని ఎంతోకాలంగా ఎదురుచూశాను. ఆ అవకాశాన్ని ఈ ప్రత్యేకమైన సినిమాతో ఇచ్చినందుకు డైరెక్టర్ అనిల్ రావిపూడికి హృదయపూర్వక ధన్యవాదాలు. మనం అందరం కలిసి 2026 సంక్రాంతిని థియేటర్స్‌లో ఘనంగా సెలబ్రేట్ చేద్దాం' అని పేర్కొన్నారు. వెంకటేష్ పోస్ట్‌కి చిరంజీవి రిప్లై ఇస్తూ ఒక ప్రత్యేకమైన పోస్ట్ పెట్టారు. 'మై డియర్ వెంకీ, మై బ్రదర్ .. మనిద్దరం కలిసి పనిచేసిన ఈ పది రోజులు నాకు మెమరబుల్. నీతో గడిపిన ప్రతి క్షణం ఆనందంతో, ఎనర్జీతో నిండిపోయింది. ఈ చిత్రానికి నువ్వు ఇచ్చిన ప్రత్యేకమైన ప్రజెన్స్ అబ్బురపరిచింది. నీతో గడిపిన ప్రతి క్షణం ఎంతో ఆనందం కలిగించింది' అని తెలిపారు. ఈ నేపథ్యంలో డైరెక్టర్ అనిల్ రావిపూడి కూడా తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, 'కొన్ని కలలు మన మనసులో సంవత్సరాల పాటు దాగి ఉంటాయి. అకస్మాత్తుగా సినిమా అలాంటి కలలను నిజం చేస్తుంది. మెగాస్టార్, వెంకటేష్‌తో పక్కపక్కన నిలబడి, కలిసి నవ్వుతూ, డ్యాన్స్ చేస్తూ, వారి ప్రత్యేకమైన చార్మ్‌తో మెరిసిన ఆ క్షణం నిజంగా



మాటల్లో చెప్పలేనంత ఆనందం ఇచ్చింది. నా ప్రయాణంలో ఇది ఒక గొప్ప గౌరవంగా భావిస్తున్నాను' అని స్పందించారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA**, Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. **Editor : SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.